www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 223 గురువారం, ఏప్రిల్ 24, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## ప్రశాంతంగా ఎంఎల్‌సి పోలింగ్

**హైదరాబాద్ :** హైదరాబాద్ స్థానిక సం స్థల ఎమ్మెల్సీ స్థానానికి బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల రిటర్నింగ్ అ ధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఉదయం 8 గం .ల నుండి సా. 4 గం.ల వరకు పోలింగ్ నిర్వహించగా, మధ్యాహ్నం 2 గంటల వరకే 78.57 శాతం ఓట్లు పో ల్ అయ్యాయని తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రధాన కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం ఓటర్లు 112 మందిలో 88మంది ఓట రర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వివరాలు 2లో

# ఆ కేసు కొట్టేయండి..



## హైకోర్టులో సిఎం రేవంత్ పిటిషన్

**హైదరాబాద్ :**సిఎం రేవంత్ రెడ్డి తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని ఆయన ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. గత ఏడాది జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బిజెపి నేత కాసం వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు. బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఆ సభలో అన్నారని వెంకటేశ్వర్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు, కేసు విచారణ ప్రక్రియను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కొందరు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసింది. రేవంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన ఆడియో, వీడియో క్లిప్పింగులను కూడా కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు వివరాలు 2లో



## ఠారెత్తిస్తున్న ఎండలు

నిజామాబాద్ లో రికార్డు స్థాయిలో 45 డిగ్రీల ఉష్ణోగ్రత
హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం అత్యవసరమైతే తప్ప పగటి సమయంలో ప్రజలు బయట తిరగవద్దు మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ

**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా బుధవారంఎండలు దంచికొట్టాయి. ఎండ తీవ్రతకు ప్రజలు అల్లాడిపోయారు. వడగాల్పులు, ఉక్కపోతతో సతమతమయ్యారు. వివరాలు 2లో

## మాల్ గ్రామ పంచాయతీకి జాతీయ అవార్డు

पंचायती राज मंत्रालय
Ministry of Panchayati Ra
सत्यमेव जयते

**యాచారం:** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్ గ్రామ పంచాయతీ ఆత్మనిర్భర్ పంచాయతీ విభాగంలో జాతీయ అవార్డును కైవసం చేసుకోవడం పట్ల పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను సమీకరించుకుని, సాధికారతకు, స్వయం సమృద్ధి కి నిర్వచనంగా మారిందని వెల్లడించారు. మాల్ పంచాయతీ ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేసిన అధికారులను మంత్రి సీతక్క అభినందించారు. మాల్ ఆదర్శంగా ప్రతి గ్రామపంచాయతీ ఎదగాలని ఆకాంక్షించారు. బీహార్‌లోని మధుబనీలో గురువారం జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా అవార్డును జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డిలతో కూడిన అధికారుల బృందం స్వీకరించనుందని మంత్రి బుధవారం హైదరాబాద్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డు కింద రూ.కోటి ప్రోత్సాహక బహుమతి లభించనుంది. ఆర్థిక స్వావలంబన సాధించిన పంచాయతీలకు ఈ అవార్డు ఇస్తారు. ప్రభుత్వ నిధుల మీద ఆధారపడకుండా సొంత ఆదాయ వనరులను మాల్ గ్రామపంచాయతీ సమకూర్చుకుంది. రంగారెడ్డి, నల్గొండ జిల్లాల కూడలిలో ఉన్న మాల్ గ్రామం ఏడాదికి రూ.90 లక్షల వరకు ఆదాయాన్ని ఆర్జిస్తోందని మంత్రి ఆ ప్రకటనలో వివరించారు.



## పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

- పిసిసి అబర్వర్ల సమావేశంలో మీనాక్షి వెల్లడి
- సమావేశానికి రానివారి పేర్లు తొలగింపు

**హైదరాబాద్,ఏప్రిల్ 23:** కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారంగాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు- పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో వివరాలు 2లో

## జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

- బాధితులకు అండగా గులాబీ జెండా
- రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కెటిఆర్
- కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి



**వరంగల్,ఏప్రిల్ 23:** తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు.పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరి ంచు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు వివరాలు 2లో




## టెన్త్ ఫలితాల్లో రికార్డు.. 600కు 600 మార్కులు

2లో

## పేదోడికి సన్నబియ్యం బువ్వ ఆందించాలన్న ఆలోచన

- ప్రతి ఒక్కరూ ఇందుకు అర్హులు కావాలన్న లక్ష్యం
- లబ్దిదారుడి ఇంట భోజనం చేసిన మంత్రి పొన్నం



**హుస్నాబాద్,ఏప్రిల్ 23:** పేదోళ్లు కూడా సన్నం బువ్వ తినాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడలో సన్న బియ్యం లబ్ధిదారు తలారి చంద్రయ్య ఇంట్లో మంత్రి పొన్నం, లెక్టర్ మనుచౌదరి, ఇతర అధికారులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివరాలు 2లో



## బాధిత కుటుంబాలకు ఓదార్పు

- అండగా ఉంటామన్న అమిత్ షా

**శ్రీనగర్,ఏప్రిల్ 23:** పహల్గామ్ బాధిత కుటుంబాలతో శ్రీనగర్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్ షా నివాళులర్పించారు. అమిత్ షా.. పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు. పహల్గామ్ వివరాలు 2లో

## ప్రశాంతంగా ఎంఎల్‌సి పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)


మొత్తం 112 ఓటర్లలో ఎక్స్ అఫిషియో మెంబర్‌లు 31 కాగా, అందులో 22 మంది ఓటు హక్కును వినియోగించుకు న్నారు. 81 మంది కార్పొరేటర్ల లో 66 మంది ఓటు హ క్కు వినియోగించుకున్నారు.'ఉదయం 8 గంటల నుం డి 10 గంటల వరకు 37.51 శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 12 గంటల వరకు 77.68 శాతం, మధ్యాహ్నం 2 గంటల వరకు 78.57 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. సా. 4 గం.ల వరకు 78.57 శా తం పోలింగ్ జరిగిందని తెలిపారు. ఎన్నికల పరి శీలకులు సురేంద్ర మోహన్ రిటర్నింగ్ అధికారితో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను రిసెప్షన్ సెంటర్ కు బందోబస్తు మధ్య తీసుకువచ్చారు. వాటిని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. స్ట్రాంగ్ రూం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నెల 25న ఉద్యం 8 గం.లకు ఓట్ల లెక్కింపు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.

## ఆ కేసు కొట్టేయండి..

(మొదటి పేజీ తరువాయి)

సమర్పించారు. ఈ నేపథ్యంలో, ప్రజాప్రతినిధుల కోర్టులో కొనసాగుతున్న విచారణను నిలిపివేయాలని, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ సిఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసు విచారణపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే తనకు కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కూడా ఆయన తన పిటిషన్‌లో అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

## టెన్త్ ఫలితాల్లో రికార్డు.. 600కు 600 మార్కులు




**అమరావతి,ఏప్రిల్ 23:** ఎపిలో పదో పరగతి పరీక్షల ఫలితాల్లో కాకినాడ విద్యార్థిని చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకూ ఎవరికీ సాధ్యం కాని అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకుంది. బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో కాకినాడకు చెందిన విద్యార్థిని యల్ల నేహాంజని 600కు 600 మార్కులు సాధించింది. వందకు వందశాతం మార్కులు తెచ్చుకున్న తొలి విద్యార్థినిగా నేహాంజని నిలిచింది. దీంతో ఆమెపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు.కాగా.. ఎపి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం టెన్త్ ఫలితాలను విడుదల చేశారు.లోకేష్ మాట్లాడారు. ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 4,98,585 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా 93.90% ఉత్తీర్ణతతో తొలి స్థానంలో ఉందని, 1,680 పాఠశాలలు 100% ఫలితాలు సాధించాయని ఆయన ప్రశంసించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ మంత్రి లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విజయం సాధించని విద్యార్థులు నిరుత్సాహపడవద్దని, జీవితంలో రెండో అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయని, విజయం సాధించడానికి మరొక అవకాశాన్ని అందిస్తున్నామని లోకేష్ వివరించారు.

## బాధిత కుటుంబాలకు ఓదార్పు

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాద దాడిలో దాదాపు 8-10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5-7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు- సమాచారం. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీ-ఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. ఇక ముస్లిమా? కాదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. ఇక సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. ఉగ్ర దాడి వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటినా భారత్‌కు బయల్దేరి వచ్చేశారు. బుధవారం అత్యవసర కేబినెట్ సమావేశానికి పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

## ఠారెత్తిస్తున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం నిజామాబాద్ లో ఏకంగా రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిజామాబాద్ లో 45.3 డిగ్రీలు, అదిలాబాద్ 45.2, నిర్మల్ 45.1, మంచిర్యాల 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవడం ఇదే మొదటిసారి. ఇక రాష్ట్ర రాజధానిలో కూడా ఎండ ప్రతాపం చూపించింది. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో నగర వాసులు ఎండవేడికి ఉక్కిరిబిక్కిరి అయ్యారు. రానున్న మరో 3 రోజుల పాటు ఎండల తీవ్రత మరింత పెరగనున్నట్టు వాతావరణకేంద్రం అధికారులు పేర్కొన్నారు. అత్యవసరం అయితే తప్ప పగలు బయటికి రావద్దని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.**మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ :** రానున్న 3 రోజులపాటు తీవ్రమైన వడగాల్పులు, ఉక్కపోత ఉంటుందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం ఎక్కువ ఉండనుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో తీవ్రమైన ఉక్కపోత, ఎండలు, వడగాల్పులు ఉండనున్న నేపథ్యంలో ఆయా జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. పగటి సమయంలో ప్రజలు బయట తిరగవద్దని సూచించారు. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాలకు తప్ప మిగిలిన అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. రాత్రిపూట కూడా వాతావరణం వేడిగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో అనేక చోట్ల పగటి ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అయితే శుక్రవారం మాత్రం రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

## పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు.

## జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

(మొదటి పేజీ తరువాయి)

పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు- చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు-, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ-ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు. 11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

## పేదోడికి సన్నబియ్యం బువ్వ ఆందించాలన్న ఆలోచన

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ... సన్న బియ్యం కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయమని, దేశంలో మన రాష్ట్రంలో మాత్రమే ఈ కార్యక్రమం జరుగుతుంద న్నారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని మిగతా రాష్ట్రాల్లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేసేలా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే తాను సంతోషిస్తామని అన్నారు. అయితే సన్న బియ్యం పంపిణీ ని రాద్దాంతం చేసే ప్రయత్నం చేయొద్దు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలనీ చాలా కార్యక్రమాలు కొనసాగిస్తుంది. ఎవరు హక్కుదారులు ఎవరు వాటదారులు అనే సందర్భం ఇది కాదు. సన్న బియ్యం తింటున్న ప్రజలకు ఇంకా ఏవిధంగా మేలు చేయాలనే ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఒకవైపు సన్న బియ్యం మరోవైపు ఇందిరమ్మ ఇల్లు ,కొత్త రేషన్ కార్డులు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించడానికి మెస్ చార్జీలు ,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం , ఉద్యోగ నియామకాలు చేశాం, సన్న వడ్లకి 500 బోనస్, కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు సన్న బియ్యం పథకం ఎలా ఉంది..? అని మంత్రి మల్లవ్వను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాము రేకుల గుడిసెలో నివాసం ఉంటున్నట్లు- చెప్పింది. మంత్రిని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు మల్లవ్వ మంచి భోజనం పెట్టిందన్న మంత్రి పొన్నం ప్రభాకర్ వారి కుంటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను ఉగాది పండుగ సందర్భంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సిద్ధిపేట జిల్లా, కోహెడ మండల కేంద్రంలో సన్న బియ్యం పథకం లబ్ధిదారులతో భోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పథకానికి సంబంధించి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. సన్న బియ్యం పథకం ప్రజల మంచి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన చారిత్రాత్మక పథకంగా మారిందని, ఈ పథకం కింద, ప్రతీ పౌరుడికి కనీసం ఒకసారి సన్న బియ్యం తినేందుకు అవకాశం ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణలో మాత్రమే జరుగుతున్నందున, అది దేశంలో ఇతర రాష్ట్రాల ప్రేరణగా మారాలని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి పౌరుడికీ సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించిందని, ఉగాది పండుగ నుండి ఈ కార్యక్రమం ప్రారంభించా మన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి ఒక గొప్ప పథకమని మంత్రి పొన్నం అన్నారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింతగా ప్రజలకి చేరుకోవాలని, సన్న బియ్యం పథకంలోకి ప్రతీ పౌరుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు.జమ్మూ కాశ్మీర్ ఘటనపై కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకరం. ఇది రాజకీయాలకతీతంగా మనం ఖండించాలని అన్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా, కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని మంత్రి కోరారు.

## మీనాక్షి నటరాజన్‌తో రాజగోపాల్ భేటీ

**● జానారెడ్డిపై వ్యాఖ్యలకు వివరణ ఇచ్చినట్లు సమాచారం**

**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** గాంధీ భవన్‌లో ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌తో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. వారం క్రితం జానారెడ్డిపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తనకు మంత్రి పదవి రాకుండా మాజీ మంత్రి జానారెడ్డి ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నాడంటూ తీవ్ర వ్యాఖ్యలే చేశారు అయితే, జానారెడ్డి ఎపిసోడ్‌పై రాజగోపాల్‌రెడ్డి.. బుధవారం స్పందించారు. 'జానారెడ్డి అంటే నాకు గౌరవం. ఆయన మా పార్టీ సీనియర్ నేత. జానారెడ్డి రాసిన లెటర్‌పై ఒక సభలో మాట్లాడాను. మంత్రి పదవి పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయం అంటూ రాజగోపాల్‌రెడ్డి చెప్పుకొచ్చారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి గట్టి హెచ్చరికలే చేశారు. పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. సీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవులు ఎవరికి ఇవ్వాలనేది అధిష్టానం చూసుకుంటుంది. మంత్రి పదవి కోరే వాళ్లు మాట్లాడితే వారికే నష్టం. ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు. అలా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కుంటారు' అంటూ రేవంత్ తేల్చి చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిస్థానం నిర్ణయమే ఫైనల్. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదన్నారు. ఈ క్రమంలో రాజగోపాల్ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.



## 'పహల్గాం' దాడిపై సుప్రీంకోర్టు ఆవేదన



**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీరులోని పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద దాడిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది. మృతులకు న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది, తదితరులు నివాళు లర్పించారు. సంతాప సూచికగా 2నిమిషాల పాటు మౌనం పాటించారు.ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఈదాడిని ఖండిస్తూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించినట్లు సుప్రీంకోర్టు తెలిపింది. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్, సుప్రీంకోర్టు అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ కూడా దాడిని తీవ్రంగా ఖండించి, బాధితులకు సంఘీభావం తెలిపాయి.

## బట్టతలకు మందంటూ ప్రచారం

**● భారీగా తరలివచ్చిన బట్టతల బాధితులు**

**● ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**హైదరాబాద్,ఏప్రిల్ 23:** హైదరాబాద్ ఉప్పల్‌లో బట్టతల మందు కోసం బాధితులు క్యూ కట్టారు. ఉప్పల్ బాగాయత్‌లో ఏర్పాటు చేసిన శిబిరం.. వేలాది మంది బట్టతల బాధితులతో నిండిపోయింది. వెయ్యి రూపాయలు పెట్టి బట్టతలకు బాధితులు మందు తీసుకున్నారు. 300 ఎంట్రీ- ఫీజు.. 700 ఆయిల్ కాస్ట్ అంటూ హరీశ్ అనే వ్యక్తి భారీగా డబ్బులు వసూళ్లు చేసాడు. ఢిల్లీ నుంచి ఫ్రాంచైజ్ తీసుకొని బట్టతలకు ఆయిల్ ఇస్తామంటూ మోసానికి పాల్పడుతున్న హరీష్, వినోద్, రాజశేఖర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో కూడా బట్టతలపై వెంట్రు-కలు మొలిపిస్తానని ఓ యువకుడు పాతబస్తీలో హల్‌చల్ చేసిన సంగతి తెలిసిందే. ఢిల్లీకి చెందిన వకీల్ గత కొంత కాలంగా పాతబస్తీ రామనాస్పుర రోడ్డులో కింగ్ పేరుతో కటింగ్ షాపును నిర్వహిస్తున్నాడు. నెల రోజుల నుంచి బట్టతలపై జుట్టు- మొలిపిస్తానంటూ ప్రచారం చేయడంతో పెద్ద ఎత్తున యువకులు క్యూలో నిలబడి

## రామాలయ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క




**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లా కేంద్రములోని రామాలయ ప్రాంగణ ములో 10 లక్షల రూపాయల తో ఆలయ అభివృద్ధి కి భూమి పూజ చేసిన మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రి శాలువా తో సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని రాబోయే రోజుల్లో ఇంకా కొన్ని పనులు చేపట్టే విధంగా కృషి చేస్తానని ములుగు నియోజక వర్గంలోని అన్ని గుడులకు నిధులు కేటాయించి అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ములుగు జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్):** తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ములుగు జిల్లా సభ్యులు జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్, ఐఏఎస్ కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ మరియు పుష్ప గుచ్ఛంతో సన్మానించడం జరిగింది.రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేసిన తీర్మానాలను భవిష్యత్ కార్యాచరణలో భాగంగా దశలవారీగా చేపట్టబోయే కార్యక్రమాల ను వివరించడం జరిగింది. తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉద్యోగుల పట్ల ఉంటాయని తెలిపారు.ఈ సమావేశంలో జెఏసి చైర్మన్ పోలురాజు, కో కన్వీనర్ వేం యాకూబ్ రెడ్డి, కో చైర్మన్లు జి. ఆదిరెడ్డి, మహమ్మద్ సర్వర్ అహ్మద్, వైస్ చైర్మన్ మక్బూల్ పాషా, డిప్యూటీ కన్వీనర్ మేడి చైతన్య, సెక్రెటరీ ఏ సునీత, చంద్రశేఖర్, టీ ప్రదీప్, ఎస్ అనిల్ కుమార్, శ్రీవానీ, జి.రమాదేవి, దిలీప్ కుమార్, వి ఉదయ్ కుమార్ రెడ్డి జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## వెలుగు మండల సమాఖ్య నూతన పాలకవర్గం ఎన్నిక



**మొగుళ్ళ పల్లి ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల వెలుగు సమాఖ్య పాలకవర్గ సభ్యుల ఎన్నిక కార్యదర్శి కొండ్ర శోభ సమక్షంలో నిర్వహించారు. బాగా నూతన అధ్యక్షురాలుగా రంగాపురం గ్రామానికి చెందిన మహిళా సంఘం నాయకురాలు కొలిపాక రమాదేవి, కార్యదర్శిగా పర్లపల్లి గ్రామానికి చెందిన మహిళా సంఘం నాయకురాలు రేళ్ల సునీత, కోశాధికారిగా మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన నాయకురాలు బత్తిని శిరీష లను నియమించినట్లు ఏపిఎం రవివర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ సంఘాల నుండి వచ్చిన ప్రతినిధులు, సీసీలు గాజుల బాబురావు, బత్తిని ప్రవీణ్, మహిళా సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు విద్యా వాలంటరీ నియామకం



**ఆదోని, ఏప్రిల్ 23, (పీపుల్స్ న్యూస్ )** :ఆదోని మండలం బైచిగేరి గ్రామంలో బుధవారం అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థపాక అధ్యక్షులు ఎన్ఎస్ఆర్ . రాజు ఆదేశాల మేరకు. గ్రామంలోని ప్రభుత్వ బడిలో బడికిరాని పిల్లల సమాచారం కోసం ఒక విద్యా వాలంటరీని నియమించారు. ఆమె ప్రతిరోజు బడికి రాని పిల్లలకు వాళ్ల తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఒక 30 మంది పిల్లలను బడికి వచ్చేటట్టు చేసింది. దీంతో మొదటి నెల పూర్తి కావడంతో సొసైటీ సభ్యుడు నవీన్ ఆమెను అభినందించి మొదటి సాలరీ 3000 ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కాశీం, విజయ్, ప్రభు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద చర్యకు నిరసనగా ఆందోళన





**సరూర్ నగర్ , ఏప్రిల్ 23, (పీపుల్స్ న్యూస్ ):** దేశం కోసం ధర్మం కోసం నిన్న పాల్గామ్ లో జరిగిన ఉగ్రవాద చర్యకు నిరసనగా సరూర్ నగర్ వాసులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదం, ద్వేషం , భయానికి వ్యతిరేకంగా నిలబడతామన్నారు. వారి హింస , ద్వేషం కంటే మన ఐక్యత బిగ్గరగా ఉండనివ్వండి. మనం కోల్పోయిన వారి జ్ఞాపకార్థం , జీవించే వారి కోసం ఆశతో ఈ ఉగ్రవాదాన్ని నిర్మూలించాలంటే మన ఐక్య మత్యమే సమాధానం కావాలన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం

**భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం**

**అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**






**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 23(పీపుల్స్ న్యూస్) :** రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని, దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు.బుధవారం వాజేడు మండలం కేంద్రం లోని రైతు వైదిక లో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓ ఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు.ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబం ధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతం అవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్,తహసిల్దార్ ఇతర శాఖల అధికారులు, రైతులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ దేశాల సుందరీమణులు పాల్గొనే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలి

**రామప్ప లో ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలన.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్) :** వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు మే 14వ తేదీన ములుగు జిల్లా పర్యటన కు వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమం విజయవంతంగా సాగేవిధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.బుధవారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప ఆలయం,హరిత హోటల్, ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లలో జరుతున్న పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజధాని హైదరాబాద్ నగరం లో నిర్వహించే ప్రపంచ సుందరీ పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ నుండి ములుగు పర్యటనలో భాగంగా రామప్ప దేవాలయంను సందర్శించనున్న నేపథ్యంలో రామప్ప పరిసర ప్రాంతాన్ని స్వాగత ఆర్చ్, ఆలయంను లైటింగ్ తొ సుందరికరించి, గ్రీనరీ పెంచాలని, స్వాగత ఏర్పాట్లు, కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని,రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మనలను పర్యాటక ప్రాంతాలకు తీసుకు రావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు.ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులు సమన్వ యంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రపంచానికి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం చరిత్రక విశేషాలను తెలియజేసేందుకు లభించిన ఈ అవకాశాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ వెంకటేష్,పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, పురావస్తు శాఖ అధికారులు,జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల అధికారులు,షోబోట్ ఈవెంట్ ప్రతినిధి, పాల్గొన్నారు.

# ఉన్నత చదువులు చదివి జిల్లాకు మంచి పేరు తేవాలి

**చదువు తో పాటు సేవాభావం కలిగి ఉండాలి.**
**పుట్టిన వాడు గిట్టక తప్పదు.**
**సేవ భావం చేసినప్పుడే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది.**
**ప్రతి ఒక్కరూ మంచితనాన్ని నేర్చుకోవాలి.**
**ఇంటర్ విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమం లో....**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**




**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్):**ఉన్నత చదువులు చదవడం గొప్పకాదని, ఉన్నత చదువులు చదివిన వారు సేవాభావం కలిగి ఉండి సేవ చేసినప్పటికీ వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ప్రకటించిన సందర్భంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు మొదటి స్థానంలో నిలవడం ఆశించదగ్గ విషయమని, ఎంత నేర్చుకున్నాం అనేది ముఖ్యం కాదని నేర్చుకునే విషయాలు అనేకంగా ఉంటాయని అన్నారు. ఎవరైనా సముద్రాన్ని దాటగలరు కానీ జ్ఞానం ఎంత నేర్చుకున్న సరిపోదని అన్నారు. పోటీ పరీక్షల్లో నెగ్గడానికి జ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత చదువులు చదివిన వారు సేవ భావం లేనప్పుడు వారి చదువుకు గుర్తింపు ఉండదని అభిప్రాయపడ్డారు.ఉన్నత చదువులు చదివిన వారు మారుమూల గ్రామాలలోని ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాలని, తాను సైతం భీకరమైన కరోనా సమయంలో ఏజెన్సీ గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడంతోనే తనకు గుర్తింపు లభించిందని వివరించారు. పిల్లలను పెద్దలను గౌరవించడం నేర్చుకోవడంతో పాటు సమాజ సేవ బాధ్యతలను నేర్చుకోవాలని, హాయ్ అనే పలకరింపు పదం మన సంస్కారం కాదని, నమస్కారం అని తెలిపారు. ములుగు జిల్లా విద్యార్థులలో పాటు తాను బాధ్యతలు వహిస్తున్న అసిఫాబాద్ జిల్లా విద్యార్థులు రెండవ స్థానంలో ఉండడం తనకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, ములుగు జిల్లా విద్యార్థిని విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలపడానికి కలెక్టర్, విద్యాశాఖ అధికారులు చొరవ చూపడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతో పాటు సన్మాన కార్యక్రమాన్ని, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అవార్డులు ఇప్పిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో ఎదుగుతూ సమాజ స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి చంద్రకళ, లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభకు ఉప్పెనల కార్యకర్తలు తరలిరావాలి

**ప్రతి పల్లె. కదిలి రావాలి కదం తొక్కుతూ.**
**చరిత్రలో నిలిచిపోయే వరంగల్ సభను విజయవంతం చేయండి..**
**వరంగల్ సభ తో కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా ప్రతి కార్యకర్త సభకు హాజరు కావాలి**
**కెసిఆర్ హేయంలో తెలంగాణ పురోగమన పాలన జరిగితే కాంగ్రెస్ పాలనలో తిరోగమన పాలన నడుస్తుంది**
**ప్రతి కార్యకర్త 27 న జరుగు వరంగల్ సభలో పాల్గొని కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలి :**
**బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన ఒక స్వర్ణ యుగం,ప్రజల మనిషి మన కేసీఆర్**
**వెంకటాపూర్ మండలం నుండి భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు చలో వరంగల్ సభకు తరలిరావాలి**
**లింగాల రమణారెడ్డి భారత రాష్ట్ర సమితి వెంకటాపూర్ మండల అధ్యక్షులు.**

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 23( పీపుల్స్ న్యూస్):**27న జరుగు చలో వరంగల్ సభ సందర్భంగా మండల కేంద్రంలో మాట్లాడుతూ వరంగల్ ను గమ్యంగా చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా గులాబీ కార్యకర్తలు ప్రజలు ఉత్సాహంతో కదిలి వస్తున్నారని అన్నారు. 25 సంవత్సరాల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న భారత రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ . మరోసారి ప్రజల మద్దతుతో ముందుకు సాగేందుకు రెట్టింపు ఉత్సాహంతో సిద్ధమవుతుందని ఈ సభ ఒక రాజకీయ కార్యక్రమం కాదని ఇది ఒక విశాలమైన సంకల్పానికి సంకేతమని ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ భవిష్యత్త దిశగా ప్రజలను నడిపిస్తూ ప్రభుత్వం ఉద్యమ కాలం నుండి సాధన వరకు మార్గ నిర్దేశకుడిగా నిలిచిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇప్పుడు భవిష్యత్తు తలుపులు తట్టేటందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు గ్రామాలన్నీ ఒక్కటై ఒకే నినాదంతో ముందుకు సాగుతున్నాయని ప్రతి వాడలోను ప్రతి గూడెంలోనూ ఉద్యమాత్మక జోష్ చల్లారని ఉత్సవాన్ని నింపుతుందని పిలుపునిచ్చారు. వెనుకంజ లేదు వెనక్కి తిరిగేది అవసరం లేదు. అన్నదమ్ములారా అక్కాచెల్లెల్లారా పార్టీ కుటుంబ సభ్యులారా బండి ఎక్కండి కెసిఆర్ సభకు రండి వరంగల్ రజోత్సవ సభను మన విజయం చేద్దాం అని పిలుపునిచ్చారు..



# అనంతపురం తమ్ముళ్లు వర్సెస్ తమ్ముళ్లు



**అనంతపురం:** సాధారణంగా.. ఎక్కడైనా అధికార పక్షానికి.. ప్రత్యర్థి పక్షానికి మధ్య వివాదాలు జరుగుతాయి. ఇరు పక్షాలు దెబ్బలా డుకుం టాయి. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకు ంటారు. అడ్డగించుకుంటారు. పెద్ద రచ్చ కూడా చేసుకుంటారు. కానీ, ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ అవకాశం.. టీడీపీ నాయకులు ఎవరికీ ఇవ్వడం లేదు. తమలో తాము తన్నుకుంటున్నారు. పైకి కొందరు కనిపిస్తున్నారు. కొందరు మౌనంగా అంతర్గత కుస్తీలు పడుతున్నారు.దీంతో అనంత పురం రాజకీయాల గురించి చెప్పాలంటే.. తమ్ముళ్లు వర్సెస్ తమ్ముళ్లు.. అన్నట్టుగా ఉంది పరిస్థితి. ఒకప్పుడు అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరితో ఢీ అంటే ఢీ అన్న జేసీ బ్రదర్స్.. ఇప్పుడు కూడా.. ఇక్కడ నుంచి విజయందక్కించుకున్న దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్‌తో ఢీ అంటున్నారు. అంతేకాదు.. ప్రత్యేకంగా.. నియోజకవర్గంలో గ్రూపులు కూడా ఏర్పాటు చేసుకున్నారు. అయితే.. దగ్గుబాటి కూడా అంతే దూకుడుగా ముందుకు సాగుతున్నారు.ఇక, గుంతకల్లు నియోజకవర్గం గురించి ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిది అన్నట్టుగా ఉంది పరిస్థితి. దీనికి కారణం.. వైసీపీ నుంచి వచ్చి టీడీపీ తరఫున గెలిచిన.. మాజీ మంత్రి.. గుమ్మనూరు జయరాం.. తన పార్టీనాయకులపైనే ధిక్కార స్వరం వినిపిస్తున్నారన్నది రోజూ వినిపిస్తున్న మాట. పైగా.. ఎవరైనా ప్రశ్నించినా కూడా.. ఆయన స్వరం వేరేగా ఉంటోంది. సో.. మొత్తానికి ఈయన సొంత పార్టీ నాయకులపై కూడా.. కారాలు మిరియాలునూరుతూ.. స్వపక్షంలో విపక్షంగా వ్యవహరిస్తున్నారు.ఇక, కల్యాణదుర్గంలో అమిలినేని సురేంద్రబాబు.. తమ్ముళ్లకు తప్ప.. అందరికీ అందుబాటులోనే ఉంటు న్నారు. తమ్ముళ్లు ఏమైనా అడిగినా.. కూడా.. ఆయన లేదు కాదు.. అంటున్నారట. కానీ, ఇదే సమయంలో తనకు పరిచయం ఉన్న వైసీపీ నాయకులకు అందుబాటులో ఉంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఎలా చూసుకున్నా.. ఈ నియోజకవర్గంలో అమిలినేని తీరుపై తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక, శింగనమలలోనూ.. తమ్ముళ్లకు దూరంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ వ్యవహరిస్తున్నారు. అదేమంటే.. తాను నిక్కచ్చి.. అని చెబుతున్నారట. ఇదీ.. మొత్తంగా ఉమ్మడి అనంత జిల్లాలో తమ్ముళ్ల తీరు.

# చిన్నమ్మకు మంత్రి యోగం లేనట్టే



**రాజమండ్రి:** ఏపీ బీజేపీ సారథి, రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి.. ఉరఫ్ చిన్నమ్మకు కేంద్ర మంత్రి యోగం లేనట్టేనా? ఆమె పెట్టుకున్న ఆశలు ఇక తీరనట్టేనా? అంటే.. ఔననే అంటున్నారు బీజేపీ నాయకులు. గతంలో 2009-14 పురందేశ్వరి కేంద్రంలోని కాంగ్రెస్ సారథ్యంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం లో పురం దేశ్వరి మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత వరుస పరాజయాలను చవి చూశారు. 2014లో విశాఖ పట్నం నుంచి పోటీ చేసి ఓడిపో యారు. తర్వాత.. 2019 ఎన్నికల్లో అనూహ్యంగా రాజంపేట నుంచి పోటీ చేశారు. అప్పు డుకూడా పురందేశ్వరికి పరాజయం తప్పలేదు. 2024 ఎన్నికల్లో మాత్రం దశాబ్ద కాలం తర్వాత.. విజయం దక్కించుకున్నారు. ఈ నేపథ్యానికి తోడు కారణాలు ఏవైనా రాష్ట్రంలో బీజేపీ-టీడీపీ, జనసేనలతో కలిసేందుకు, చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు.. నారా లోకేష్ను తీసుకుని కేంద్ర పెద్దలతో మంతనాలు జరిపినప్పుడు కూడా.. పురందేశ్వరి కీలక పాత్ర పోషించారన్న చర్చ ఉంది. దీంతో ఆమె కేంద్రంలో బలమైన ప్రాధాన్యం కోరుకుంటున్నారు.ఈ క్రమంలోనే మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నారు. గత మూడు నెలల కాలంలో నాలుగు సార్లు ఢిల్లీ పర్యటనలకు వెళ్లిన ఆమె.. కేంద్ర మంత్రివర్గంలో సీటు కోసం.. శత విధాల ప్రయత్నించారన్న వాదన ఉంది. అయితే.. ఎప్పటికప్పుడు.. ఈ విషయంపై దాట వేత ధోరణి కనిపించింది. ఇక, తాజాగా.. పురందేశ్వరికి ప్రమోషన్ ఇస్తూ.. కేంద్రంలోని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. పార్లమెంటు మహిళా సభ్యులతో కూడిన పార్లమెంటు మహిళా సాధికార కమిటీ చైర్ పర్సన్‌గా పురందేశ్వరిని నియమించారు.వాస్తవానికి ఈ కమిటీ నియామకం పార్లమెంటు పరిధిలోనే జరిగినా.. కేంద్ర ప్రభుత్వ సిఫారసులు పనిచేశాయి. ఈ కమిటీ చైర్ పర్సన్‌కు కేబినెట్ కు తక్కువగా సహాయ మంత్రి స్థాయి ప్రొటోకాల్ అమలవుతుంది.


ఇక, ఈ కమిటీలో హేమమాలిని, తెలంగాణకుచెందిన డీకే అరుణ, కడియంకావ్య కూడా ఉన్నారు. మొత్తానికి ఈ పదవిని ఇవ్వడం ద్వారా.. పురందేశ్వరికి కేంద్ర మంత్రి వర్గంలో గేట్లు మూసుకుపోయినట్టేనని అంటున్నారు బీజేపీ నాయకులు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**సైబరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 24 (పీపుల్స్ న్యూస్)** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈనెల 22వ తారీఖున డయల్ 100 కి ఫోన్ రావడంతో మైత్రి నగర్ లోని శ్రీకర ఆసుపత్రి సమీపంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి (70) కదలలేని స్థితిలో ఉన్నాడు. వెంటనే 108కు ఫోన్ చేసి చికిత్స నిమిత్తము గాంధీ ఆసుపత్రికి తరలించాము. గుర్తుతెలియని వ్యక్తిచికిత్స పొందుతూ నెల 23న మృతి చెందినట్లు ఆసుపత్రి నుండి సమాచారం అందింది. ఆయన ఆచూకీ కోసం పలువురుని పరామర్శించగా భిక్షాటన చేస్తూ జీవిస్తాడని తెలిసింది. ఎవరైనా ఆయనను గుర్తుపడితే మియాపూర్ పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరుతున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఏసీబీ వలలో ఏఈ సీనియర్ అసిస్టెంట్



**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 23 (పీపుల్స్ న్యూస్)** ఫిర్యాదుదారుడు దగ్గర నుండి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా దొరికిన సంఘటన కరీంనగర్ పెద్దపల్లి జిల్లాలో జరిగింది. అవినీతి నిరోధక శాఖ అధికారులు తెలిపిన వివరాల మేరకు ఓ ఫిర్యాదు దారుడు గత కొన్ని రోజులుగా పెండింగ్లో ఉన్న పనులను చేయాలని సుల్తానాబాద్ లోని ఇరిగేషన్ శాఖలో ఏఈ గా పనిచేస్తున్న శ్రీధర్ బాబును ఆశ్రయించారు. మహదేవపుర సురేష్ సీనియర్ అసిస్టెంట్ గా ద్వారా లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిందిత అధికారులను అరెస్టు చేసి ప్రత్యేక కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు అవినీతి నిరోధక శాఖ అధికారులు పేర్కొన్నారు. ఎవరైనా లంచాలు అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలిపారు. ఇరువురు నిందితులపై కేసు దర్యాప్తు చేసి శిక్షపడేలా చూస్తామన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన పెంచడంతో నేరాలను నియంత్రించవచ్చు

## తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్

**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 23, (పీపుల్స్ న్యూస్ )**



సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన పెంచడం ద్వారా సైబర్ నేరాలను నియంత్రించవచ్చని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ల , వారికి ప్రాతినిధ్యం వహించిన పోలీసు అధికారుల ప్రాంతీయ త్రైమాసిక సమన్వయ సమావేశాన్ని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో బుధవారం నిర్వహించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, అండమాన్ %d% నికోబార్ దీవులు , పుదుచ్చేరి రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్, డైరెక్టర్ టి జి సి ఎస్ బి శిఖా గోయల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు , సైబర్ భద్రత రంగంలో దక్షిణాది రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, సైబర్ నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగిందన్నారు.సైబర్ నేరాలు నానాటికి పెరుగుతున్నందున అంతర్-రాష్ట్ర



సమన్వయం, అంతర్జాతీయ సహకారం, బ్యాంకింగ్ , టెలికాం రంగాలతో సమన్వయం, సైబర్ శిక్షణ అవసరమని సమావేశం అభిప్రాయపడింది. సైబర్ బాధితులకు సకాలంలో న్యాయం , మద్దతు అందించడానికి చట్టపరమైన సమస్యలు , విధానపరమైన జాప్యాలపై అధికారులు చర్చించారు. పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు జాతీయ స్థాయిలో బ్యాంకింగ్, టెలి కమ్యూనికేషన్ తదితర శాఖలతో సమన్వయం చేయాలని ఆకాంక్షించారు. సైబర్ నేరాలను సులభతరం చేయడానికి క్రిప్టోకరెన్సీని దుర్వినియోగం చేయడం గురించి పెరుగుతున్న ఆందోళన గురించి కూడా ప్రస్తావనకు వచ్చిందన్నారు. ఈ రకమైన నేరాలలో పాల్గొన్న దుండగులను పట్టుకోవడానికి కొత్త దర్యాప్తు పద్ధతులను పాటించాల్సి ఉందన్నారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ అధ్యక్షత వహించారు. సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి దక్షిణాది రాష్ట్రాల సమన్వయంతో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. సైబర్ భద్రత ను బలోపేతం చేయాలన్న అభిప్రాయపడ్డారు. సైబర్ నేరాల నుండి బాధితులను రక్షించడానికి సమిష్టిగా నైపుణ్యాన్ని ఉపయోగించుకోవాలన్నారు. మన ఉమ్మడి ప్రయత్నాల ద్వారా మన ప్రాంతానికి సురక్షితమైన వ్యవస్థను ఏర్పరచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సమావేశంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ మాట్లాడుతూ సైబర్ నేరాలను అరికట్టేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక పరిజ్ఞానాలను వినియోగించుకోవలసి ఉందని అభిప్రాయపడ్డారు. దక్షిణాది రాష్ట్రాల పోలీస్ అధికారులు ఈ దిశగా కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకోవాల్సి ఉందన్నారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను హోం మంత్రిత్వ శాఖ సూచించాలని కోరారు. ఐ ఫోర్ సి, సీఈవో రాజేష్ కుమార్ మాట్లాడుతూ... సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ ఓ పి) ని రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రాలకు అవసరమైన అత్యాధునిక పరికరాలను మరియు నైపుణ్యాన్ని అందించడానికి ఐ ఫోర్ సి కట్టుబడి ఉంది అని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలలోని సైబర్ విభాగాల మధ్య సహకారాన్ని మెరుగుపరచడానికి, వేగవంతమైన దర్యాప్తును అందించడానికి, నిఘా సమాచారాన్ని పంచుకోవడానికి, నిందితులను పట్టుకోవడానికి, జాప్యాలను తగ్గించడానికి మరియు సైబర్ బాధితులకు త్వరిత న్యాయం అందించడానికి ఒక ప్రాంతీయ సమన్వయ విభాగాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు.ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాల నుండి సీనియర్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.తమిళనాడు సైబర్ క్రైమ్ అడిషనల్ డీజీపీ శ్రీ సందీప్ మిట్టల్ , కేరళ రాష్ట్ర సైబర్ క్రైమ్ అడిషనల్ డీజీపీ. హెచ్. వెంకటేష్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఈగల్ ఐ జి పి ఏ. రవి కృష్ణ , అండమాన్ నికోబార్ దీవుల సైబర్ క్రైమ్ ఎస్పీ మనోజ్ కె మీనా , కర్ణాటక రాష్ట్ర సిఐడి ఎస్పి అనూప్ శెట్టి , పుదుచ్చేరి రాష్ట్ర సైబర్ క్రైమ్ ఎస్పీ ఎన్ .చైతన్య , తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పి హర్షవర్ధన్, దేవేందర్ లు సమావేశంలో పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డి కేసిరెడ్డి ఎత్తుకుపైఎత్తుతో ఇరుక్కున్నారా




**అమరావతి:** ఏపీ లిక్కర్ స్కాంలో ఓ కీలక పరిణామం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. ప్రధానంగా వైసీపీ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి స్కాంలో ఇరుక్కోవడంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ కేసులో ఏ5గా సాయిరెడ్డిపై సిట్ అభియోగాలు నమోదు చేసింది. ఇదే సమయంలో విజయసాయిరెడ్డి ఆరోపించినట్లే వైసీపీ నేత, ఐటీశాఖ మాజీ సలహాదారు రాజ్ కేసిరెడ్డిని ఏ1గా పేర్కొంటూ అరెస్టు చేయడమూ సంచలనం రేపుతోంది. లిక్కర్ కేసులో పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్న ఈ ఇద్దరూ స్కాంలో ఇరుక్కోవడమే హైలెట్ గా నిలిచిందని టాక్ వినిపిస్తోంది. వాస్తవానికి స్కాంలో అప్రూవర్ విజయసాయి మారతారని అనుకున్నారు. ఆయనను నిందితుడిగా చూపించే అవకాశం లేదని భావించారు. కానీ, నిందితుల జాబితాలో విజయసాయిరెడ్డి ఐదో స్థానంలో చూపడమే హాట్ టాపిక్ అవుతోంది.లిక్కర్ స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కేసిరెడ్డి అంటూ గత నెల 12న విజయసాయిరెడ్డి వెల్లడించారు. మీడియా సమావేశంలోనే విజయసాయిరెడ్డి ఈ ఆరోపణలు చేయడం సంచలనం సృష్టించింది. అదే సమయంలో సాయిరెడ్డిని సాక్షిగా పరిగణిస్తారని టాక్ వినిపించింది. లిక్కర్ స్కాంపై తనకు అంతా తెలుసని, పోలీసులు అడిగితే మరింత సమాచారం ఇస్తానని విజయసాయిరెడ్డి అప్పట్లో చెప్పారు. ఇక 18వ తేదీన సాయిరెడ్డిని విచారించిన పోలీసులు పలు కీలక విషయాలపై వాంగ్మూలం నమోదుచేశారు. ఈ క్రమంలోనే రాజ్ కేసిరెడ్డిని ప్రధాన ముద్దాయిగా చూపారు. లిక్కర్ కేసులో సాయిరెడ్డి ప్రకటన తర్వాత రాజ్ కేసిరెడ్డిపై పూర్తిగా స్పష్టత వచ్చినట్లైందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నారు. అంటే విజయసాయి వల్లే రాజ్ కసిరెడ్డి ఇరుక్కున్నారని టాక్ నడుస్తోంది.మరోవైపు తనను స్కాంలో ప్రధాన ముద్దాయిగా నిలిపిన విజయసాయిరెడ్డికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని చెప్పిన రాజ్ కేసిరెడ్డి.. మంగళవారం నాటి విచారణలో పూసగుచ్చినట్లు వివరించాడని అంటున్నారు. లిక్కర్ స్కాంలో సాయిరెడ్డికి పాత్ర ఉందని ఆయన చెప్పడంతో నిందితుల జాబితాలో సాయిరెడ్డి ఏ5 అయ్యారని అంటున్నారు. లిక్కర్ స్కాంలో తనకు అంతా తెలుసునని, దొరికిన దొంగలు దొరకని దొంగలకు ప్రస్తుతం సగం మాత్రమే బట్టలు విప్పారని, తాను మొత్తం బట్టలు విప్పిస్తానని సాయిరెడ్డి హెచ్చరించడం వైసీపీకి టెన్షన్ పుట్టిస్తోంది. దీంతో విజయసాయిరెడ్డిని అలా వదిలేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని అప్రమత్తమైన అధిష్టానం స్కాంలో విజయసాయిరెడ్డి పాత్రపై ఆధారాలు సమర్పించాల్సిందిగా కేసిరెడ్డికి సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఎరక్కపోయి ఇరుక్కున్నట్లు ఇద్దరూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ అంటున్నారు.

# 90లలో కాశ్మీర్‌ను వణికించిన దాని చరిత్ర ఇదే




**జమ్మూకశ్మీర్ :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ లోని బైసరన్‌లో మంగళవారం జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా సంచలనంగా సృష్టించింది. అమాయకుల మీద ఉగ్రవాదులు జరిపిన దాడిని ప్రపంచం అంతా ఖండిస్తోంది. టెర్రరిస్టులు పర్యాటకుల గుంపును లక్ష్యంగా చేసుకుని 26 మందిని అత్యంత కిరాతకంగా చంపేశారు. గాయపడిన వారు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దాడికి అంటే లష్కరే తోయిబా విభాగమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ బాధ్యత వహించింది. అయితే, కాశ్మీర్‌లో కేవలం మాత్రమే కాదు, 90ల కాలంలో ఒక భయంకరమైన టెర్రరిస్ట్ సంస్థ కూడా ఉండేది. అది కాశ్మీర్‌లో తీవ్రమైన భీభత్సం సృష్టించింది.90వ దశకంలో అనేక టెర్రరిస్ట్ సంస్థలు చురుకుగా ఉండేవి. వాటిలో ముఖ్యమైనవి జమ్మూ కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ అంటే హర్కత్-ఉల్-ముజాహిదీన్, దానితో పాటు లష్కరే తోయిబా. అయితే, 90లలో జమ్మూ కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ అత్యధిక భీభత్సం సృష్టించింది. ఈ సంస్థ 1980లో స్థాపించబడింది. దీనికి యాసిన్ మాలిక్ నాయకత్వం వహించారు.జమ్మూ కాశ్మీర్ నేషనల్ ఫ్రంట్ మే 1977లో బ్రిటన్‌లో స్థాపించారు. దీనిని అమానుల్లా ఖాన్ ప్రారంభించాడు. అమానుల్లా ఖాన్ చాలా మంది సహచరులు చనిపోవడం... సైనికుల చేతికి చిక్కిన తర్వాత తను కోపంతో ఈ సంస్థను ప్రారంభించాడు. ఈ సంస్థకు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని మీర్‌పూర్ కమ్యూనిటీ నుంచి సపోర్ట్ లభించింది. సెప్టెంబర్ 1995లో యాసిన్ మాలిక్ నేతృత్వంలో ఒక వర్గం నుంచి విడిపోయింది.కాశ్మీరీ పండిట్‌లను తరిమికొట్టడంలో కీలక పాత్రయాసిన్ మాలిక్ నేతృత్వంలోని ఈ సంస్థ రాష్ట్రంలో స్వాతంత్ర్యం కోసం నినాదాలు చేసింది. అలా చేసిన మొదటి సంస్థ ఇదే. ఇది మొదటిసారిగా 1989 సెప్టెంబర్ 14న బీజేపీ నాయకుడు, కాశ్మీరీ పండిట్ అయిన పండిట్ టీకాలాల్ తప్లూను లక్ష్యంగా చేసుకుంది. ఈ సంస్థ మూడు ప్రభుత్వ భవనాల్లో కూడా పేలుళ్లకు పాల్పడింది. కాశ్మీరీ పండిట్‌లను కాశ్మీర్ నుంచి తరమేలా చేయడంలో కీలక పాత్ర పోషించింది. ఇది లోయలో భయం, హింసాత్మక వాతావరణాన్ని సృష్టించింది. లోయలో పెరుగుతున్న ఉగ్రవాద కార్యకలాపాల కారణంగా కాశ్మీరీ పండిట్‌లు ప్రాణాలు పారిపోయారు.

# ఉగ్రవాదిని కాపాడిన తుపాకీ లేదంటే హార్స్ రైడర్ చేతిలో



**జమ్మూకశ్మీర్ :** మంగళవారం జమ్ముకశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో భయంకరమైన ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఇప్పటివరకూ సుమారు 26 మంది మృతి చెందారు. మరోవైపు ఉగ్రవాదులు బుల్లెట్ల వర్షం కురిపిస్తున్న సమయంలో తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పర్యాటకులు నలువైపులా పరుగులు తీశారు.ఈ క్రమంలో పలువురు గాయపడ్డారు. వీరి సంఖ్య పదుల సంఖ్యలో ఉండొచ్చని చెబుతున్నారు. వీరంతా ఇప్పుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ భయానక దాడి సమయంలో ఉగ్రవాదులపై స్థానిక హార్స్ రైడర్ సయ్యద్ అదిల్ హుస్సేన్ షా వీరోచిత పోరాటం చేశాడు. ఆ సమయంలో ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో అతడు ప్రాణాలు కోల్పో యాడు. అవును... పహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు బుల్లెట్ల వర్షం కురిపిస్తోన్న నేపథ్యంలో.. ఆ భయానక పరిస్థితిలో స్థానిక హార్స్ రైడర్ సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా వీరోచిత పోరాటం చేశాడు.

# ఉగ్రదాడికి సూత్రధారి ఖలీద్ అతనిపై పాక్ సైన్యం పూల వర్షం



**జమ్ముకశ్మీర్:**జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి యావత్ దేశాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. ఈ దాడికి బాధ్యత పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థ లష్కరే తోయినాకు చెందిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీ.ఆర్.ఎఫ్.) తీసుకుంది. ఈ సమయంలో ఈ దాడులకు సంబంధించిన ప్రధాన సూత్రధారి వ్యవహారం, అతడికి పాక్ సైన్యం మద్దతు పలు విషయాలు తెరపైకి వచ్చాయి!అవును... పహల్గాం ఉగ్రదాడి యావత్ దేశాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో ఇప్పటి వరకూ 26 మంది మరణించగా పదుల సంఖ్యలో గాయపడి చికిత్స పొందుతున్నట్లు చెబుతున్నారు. ఈ సమయంలో టీ.ఆర్.ఎఫ్. ఉగ్రవాద కార్యకలాపాల వెనుక ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ ప్రధాన సూత్రధారి అని చెబుతుండగా.. పలు విషయాలు తెరపైకి వచ్చాయి.లష్కరే తోయిబా డిప్యూటీ చీఫ్ సైఫుల్లా ఖలీద్ ను సైఫుల్లా కసూరి అని కూడా పిలుస్తారు. అతడు భారత్ అతిపెద్ద శత్రువు హఫీజ్ సయీద్ కు సమీప వ్యక్తి అని చెబుతున్నారు. దేశంలో జరిగిన అనేక ఉగ్రదాడుల్లో ఇతడి పేరు చర్చకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఖలీద్ నిత్యం లగ్జరీ కార్లలో ప్రయాణిస్తాడని అంట ఎన్నారు.తాజా దాడికి రెండు నెలల క్రితం సైఫుల్లా ఖలీద్ పాకిస్థాన్ లోని పంజాబ్ లో గల కంగన్ పూర్ కు చేరుకున్నట్లు చెబుతున్నారు. అక్కడ పాక్ సైన్యానికి సంబంధించి పెద్ద బెటాలియన్ ఉంది. ఈ సమయంలో.. పాకిస్థాన్ ఆర్మీ కల్నల్ జాహిద్ జరీన్ ఖట్టక్... జీహాదీ ప్రసంగం చేయడానికి ఖలీద్ ను ఆహ్వానించాడని అంటున్నారు.ఆ సమయంలో అక్కడకు చేరుకున్న ఖలీద్ పై పాక్ కల్నల్ స్వయంగా పూలవర్షం కురిపించినట్లు చెబుతున్నారు. ఈ సమయంలో.. అతడి ప్రసంగం పాక్ సైన్యాన్ని, ఉగ్రవాదులను ఉసిగొల్పేలా.. భారత సైన్యాన్ని రెచ్చగొట్టేలా సాగిందని చెబుతున్నారు.అదేవిధంగా... పాకిస్థాన్ లోని ఖైబర్ పంఖ్తుఖ్వా లో జరిగిన సమావేశంలో నూ ప్రసంగించిన ఖలీద్... "ఈ రోజు ఫిబ్రవరి 2 - 2025న నేను వాగ్దానం చేస్తున్నాను.. 2026 ఫిబ్రవరి 2 నాటికి కశ్మీర్ విముక్తి పొందుతుంది" అని చెప్పినట్లు కథనాలొస్తున్నాయి. ఈ సమావేశాన్ని పాక్ సైన్యం, ఐ.ఎస్.ఐ. సంయుక్తంగా నిర్వహించాయని సమాచారం!ఈ నేపథ్యంలోనే తాజా దాడికి పక్కాగా ప్లాన్ చేశారని.. ఈ ఉగ్రదాడిలో 5 - 6 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లు చెబుతున్నారు. ఈ దాడుల వెనుక మాస్టర్ మైండ్ ఖలీద్ కాగా... దాడి సమయంలో టీమ్ కు అసిఫ్ ఫౌజీ నాయకత్వం వహించాడని అంటున్నారు. ఇతడు గతంలో పాక్ ఆర్మీలో పనిచేశాడని.. అందుకే పేరు చివర 'ఫౌజీ' ఉందని కూడా చర్చ జరుగుతోంది.

# దేశీయ ఈ-కామర్స్ పై అగ్రరాజ్యం కన్ను



**అమెరికా:**ప్రపంచానికి పెద్దన్న అమెరికాకు ఏ దేశం మీద ప్రత్యేకంగా అభిమానం.. ప్రేమ ఉండదు. ఆ దేశం ఏం చేసినా అదంతా కూడా తన ప్రయోజనాలకు అనుగుణంగానే స్పందిస్తుంది తప్పించి.. భావోద్వేగాలు.. పాత స్నేహం.. అనుబంధం లాంటి సెంటిమెంట్లు ఏవీ ఉండవు. పక్కా వ్యాపారిగా వ్యవహరిస్తూ తనకు మేలు చేకూరే అంశాల్ని సాధించుకోవటం కోసం ఏ మంత్రాన్ని అయినా పఠించేందుకు సిద్ధమవుతారు. తాము అనుకున్నది సాధించేందుకు అవసరమైన అస్త్రాల్ని అమ్ముల పొదిలో సిద్ధంగా ఉంచుకుంటారు. అవసరానికి తగ్గట్లు వాటిని బయటకు తీస్తారు.అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భారత్ పర్యటనలో భాగంగా.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో భేటీ కావటం తెలిసిందే. ఈ భేటీ సందర్భంగా తన రహస్య ఎజెండాను తెర మీదకు తీసుకొచ్చినట్లుగా తెలుస్తోంది. భారీగా దూసుకెళుతున్న దేశీయ ఈ-కామర్స్ మీద అగ్రరాజ్యం కన్ను పడినట్లుగా తెలుస్తోంది. దీనికి కారణం లేకపోలేదు. ఎందుకుంటే.. దేశీయ ఈ-కామర్స్ రంగం విలువ రూ.10.65 లక్షల కోట్లు. ఇప్పటికే జోరుగా ఉన్న ఈ వ్యాపారంపై పట్టు సాధించేందుకు.. తమ దేశానికి చెందిన దిగ్గజ సంస్థలైన అమెజాన్.. వాల్ మార్ట్ లకు మేలు కలిగించేలా చేయటమే అమెరికా ఉద్దేశంగా చెబుతున్నారు. ఈ-కామర్స్ మార్కెట్ తలుపులు బార్లా తీయాలన్న ఒత్తిడిని ప్రధాని మోడీ మీద పెట్టినట్లుగా తెలుస్తోంది. అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించటంతో పాటు.. వివక్షాపూరితమైన ఆంక్షల తొలగింపుపైనా ఒత్తిడి తెస్తున్నట్లుగా చెబుతున్నారు. దేశంలో ఈ-కామర్స్ మార్కెట్ శరవేగంగా విస్తరించటం.. క్విక్ కామర్స్ కంపెనీలైతే దేశంలోని దాదాపు వంద ప్రధాన నగరాల్లో చొచ్చుకు వెళ్లటం తెలిసిందే. ఈ మార్కెట్ లో ప్రస్తుతం అమెరికా రిటైల్ దిగ్గజం వాల్ మార్ట్.. భారత అనుబంధ సంస్థ ఫ్లిప్ కార్ట్ దే. అమెరికాకు చెందిన మరో దిగ్గజ సంస్థ అమెజాన్ కూడా ఈ రంగంలో నువ్వా నేనా అన్నట్లుగా పోటీ ఇవ్వటం తెలిసిందే.ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం విదేశీ ఈ-కామర్స్ సంస్థలు ఇతర సంస్థల వస్తు.. సేవలకు మార్కెట్ వేదికలుగా మాత్రమే ఉండాల్సి ఉంటుంది. అంతే తప్పించి వస్తువుల్ని తయారు చేసి.. స్టోర్ చేసి తమ ప్లాట్ ఫామ్స్ మీద అమ్మేందుకు వీల్లేదు. ఈ ఆంక్షను ఎత్తి వేయాలన్న ఎజెండాను తీసుకొచ్చి ప్రధాని మోడీ మీద ఒత్తిడి పెడుతున్నట్లు చెబుతున్నారు. ఈ విసయంలో అమెరికా ఒత్తిడికి మోడీ సర్కారు లొంగితే దేశంలోని కిరాణా దుకాణాలకు అదో ఉరితాడుగా మారుతుందని చెబుతున్నారు.ఈ-కామర్స్ సంస్థలు అడ్డగోలు ధరలు.. డిస్కౌంట్లనను తట్టుకోలేక ఇప్పటికే దేశంలోని 10 లక్షల కిరాణా దుకాణాలు మూతపడిన అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. అమెరికా ఒత్తిళ్లకు ఓకే చెబితే దేశీయంగా దిగ్గజ సంస్థలైన హెచ్చరిక కూడా వినిపిస్తోంది.

# లిక్కర్ స్కాంతో ఫిలింనగర్ కి లింకు షాక్ లో టాలీవుడ్ వర్గాలు



**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాంలో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి అరెస్టుతో టాలీవుడ్ పరిశ్రమ వర్గాలు షాక్ తిన్నాయని ప్రచారం జరుగుతోంది. వైసీపీ ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా వ్యవహరించిన రాజ్ కేసిరెడ్డి అలియాస్ కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మద్యం వ్యాపారంతోపాటు సినీ నిర్మాణ రంగంలోనూ పెట్టుబడులు పెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రెండు సినిమాలు నిర్మించి విడుదల చేసిన కేసిరెడ్డి.. మరికొన్ని చిత్రాలకు అడ్వాన్సులు ఇచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పుడు కేసిరెడ్డి అరెస్టుతో ఆ ప్రాజెక్టులు అన్నీ కోల్డ్ స్టోరేజ్ కి చేరినట్లే అన్న టాక్ వినిపిస్తోంది.ఏపీ లిక్కర్ స్కాంపై పొలిటికల్ సర్కిల్స్ లో విపరీతమైన చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో రాజకీయాలతో పూర్తిస్థాయిలో మమేకమైన తెలుగు చిత్ర పరిశ్రమ కూడా షేక్ అవుతోంది. ఇప్పటికే పలు వివాదాలకు కేంద్రంగా టాలీవుడ్ మారిందని అంటున్నారు. పరిశ్రమలోని కీలక వ్యక్తులు వెనక ముందు చూడకుండా తీసుకుంటున్న నిర్ణయాలతో చిక్కుల్లో పడుతున్నారని అంటున్నారు. ఇటీవల బెట్టింగు యాప్స్ ప్రయోషన్లు చేశారని పలువురు నటీనటులకు తెలంగాణ ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై చర్చ జరుగుతుండగానే ప్రముఖ హీరో మహేశ్ బాబుకు ఈడీ నోటీసులు జారీ చేయడం కలకలం రేపింది. ఇదే సమయంలో కేసిరెడ్డి అరెస్టు టాలీవుడ్లో విస్తృత చర్చకు దారితీస్తోంది.వైసీపీ నేతగా అందరికీ తెలిసిన రాజ్ కసిరెడ్డి.. గత ప్రభుత్వంలో లిక్కర్ వ్యాపారం పర్యవేక్షించావరని ప్రత్యేక దర్యాప్తు అధికారులు ఆరోపిస్తున్నారు. దీనిపై నమోదైన కేసులో అరెస్టు అయిన ఆయన గతంలో రెండు సినిమాలు తీశారని చెబుతున్నారు. తొలుత హీరో సుమంత్ తో రెడ్ అనే సినిమాను కేసిరెడ్డి నిర్మించారని చెబుతున్నారు. ఆ తర్వాత ఈడీ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానరును ప్రారంభించి నిఖిల్ సిద్ధార్థ్ తో స్పై చిత్రాన్ని నిర్మించారని అంటున్నారు. ఈ సినిమాకి కార్పొరేట్ ఇమేజ్ తీసుకురావటానికి ప్రత్యేకంగా ఉప్పలపాటి చరణ్ తేజ్ ను సీఈవోగా నియమించారని చెబుతున్నారు. అయితే ఆ తర్వాత హీరో నిఖిల్ తో వివాదాలు రావడంతో స్పై సినిమా పెద్దగా ప్రచారం లేకుండానే విడుదలైంది.ఇలా తీసిన రెండు చిత్రాలు బాక్సాఫీసు వద్ద బోల్తా కొట్టడంతో నష్టాలు పూడ్చుకునేందుకు కేసిరెడ్డి మరిన్ని సినిమాలు తీయాలని నిర్ణయించినట్టు ప్రచారం జరుగుతోంది. పోయిన చోటే వెతుక్కోవాలని భావించిన కేసిరెడ్డి.. ఓ బ్యాడ్మింటన్ క్రీడాకారుడి బయోగ్రఫీని స్టోరీగా చేసుకుని సినిమా తీయాలని నిర్ణయించారని అంటున్నారు. అదేవిధంగా మెగా కాంపౌండ్ తోనూ కొన్ని చర్చలు జరిపారని చెబుతున్నారు. అయితే అవేవీ ఫలించలేదని తెలుస్తోంది. ఇదే సమయంలో ఆయన కొన్ని సినిమాల కోసం అడ్వాన్సులు చెల్లించారని ఈ వివరాలు అన్నీ మున్ముందు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయంటున్నారు. లిక్కర్ స్కాంలో అవినీతి మొత్తాన్ని రికవరీ చేయాలని ప్రభుత్వం భావిస్తే, తమకు అడ్వాన్సుగా ఇచ్చిన డబ్బును మళ్లీ వెనక్కి ఇవ్వాల్సివస్తుందా?వర్గాల్లో కనిపిస్తోందంటున్నారు

# వేల పోస్టులకు 25లక్షల అప్లికేషన్లు ప్యూన్ పోస్ట్ కోసం




**రాజస్థాన్:**ఎన్నికల ప్రచార సమయంలో రాష్ట్రంలోని పార్టీలు లక్షల్లో, కేంద్రంలోని పార్టీలు కోట్లలో ఉద్యోగ కల్పనపై అభూతకల్పన హామీలు ఇస్తారనే సంగతి తెలిసిందే! ఆ విషయంలో.. ఎన్నికలకు ముందు ఇచ్చే హామీలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పే మాటలకు ఏమాత్రం పొంతన ఉండదు.. ఫలితంగా రోజు రోజుకీ దేశంలో నిరుద్యోగం పీక్స్ కి చేరుతోందని అంటున్నారు!ఏ ప్రభుత్వం అయినా ఎన్నికల ప్రచార సమయంలో చెప్పే హామీల్లో సగం హామీని నెరవేర్చినా.. దేశంలో నిరుద్యోగుల సంఖ్య చాలా వరకూ తగ్గిపోతుందని అంటారు. అయితే.. ఆ హామీ ప్రతీసారి రాజకీయ పార్టీలకు ఆయుష్షును పెంచుతూ.. నిరుద్యోగుల ఉసురు తీస్తోంది! ఈ సమయంలో తాజాగా వేల ప్యూన్ పోస్టుల కోసం లక్షల్లో దరఖాస్తులు వచ్చిన విషయం తెరపైకి వచ్చింది.అవును... దేశంలో నిరుద్యోగం ఏ స్థాయిలో పెరిగిపోయిందో చెప్పే ఓ షాకింగ్ ఘటన తాజాగా తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. తాజాగా రాజస్థాన్ లో 53 వేల పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. అయితే... ఈ 53 వేల పోస్టులకు చాలా మంది ఊహించని స్థాయిలో అన్నట్లుగా సుమారు పాతిక లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు.పైగా... ఇలా దరఖాస్తు చేసుకున్నవారిలో అత్యధికంగా ఉన్నత విద్యావంతులు ఉండటం గమనార్హం! ఇందులో భాగంగా... ఈ ప్యూన్ పోస్ట్ కోసం దరఖాస్తు చేసిన వారిలో పీ.హెచ్.డీ. చేసినవారు.. ఎంబీయే, ఎంసీఏ చేసినవారు.. గ్రూప్ 1, గ్రూప్ 2 సర్వీస్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నవారితో పాటూ ఇతరాత్ర డిగ్రీలు ఉన్నవారు ఉన్నారని అంటున్నారు.కాగా... ప్రతీ ఏటా ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు పెరుగుతున్న మాట వాస్తవమే! అయినప్పటికీ.. ఏటా కళాశాలల నుంచి విద్యార్థులుగా సమాజంలోకి ఎంటరవుతున్న తాజా నిరుద్యోగులతో పోలిస్తే ఆ సంఖ్య చాలా తక్కువని అంటున్నారు. దానికి తోడు ప్రైవేటు రంగంలో ఎంత పెద్ద ఉద్యోగానికైనా భద్రత తక్కువగా ఉంటుంది!దీంతో... చిన్నదో పెద్దదో జీవితానికి భరోసాగా ఉంటూ, ఉద్యోగ భద్రత పుష్కలంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగం ఎంత చిన్నదైనా అదే బెటర్ అనే క్లారిటీకి చాలా మంది వస్తున్నారని అంటున్నారు.

# ఏమిటీ టీఆర్ఎఫ్ ఎవరు దీన్ని క్రియేట్ చేసింది



**హిమాలయ:**హిమాలయ మంచు శిఖరాల అందాల్ని ఆస్వాదించేందుకు కశ్మీర్ కు వెళ్లిన విదేశీ.. స్వదేశీ యాత్రికులపై కాల్పులు జరిపి.. 27 మంది ప్రాణాల్ని తీసిన 'పహల్గాం' దారుణ ఘటనకు కారణం తామేనని ప్రకటించుకుంది 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) ఉగ్ర సంస్థ. జమ్ముకశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని తొలగిస్తూ ఆర్టికల్ 370 రద్దు చేసిన నేపథ్యంలో ఏర్పాటు చేశారీ సంస్థను. తాజాగా పలువురు అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఈ ఉగ్రసంస్థకు సంబంధించిన వివరాలు ఇప్పుడు వెలుగు చూస్తున్నాయి.కశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని తీసేస్తూ చేపట్టిన చర్యకు వ్యతిరేకంగా ఈ ఉగ్రసంస్థను ఏర్పాటు చేశారు. తొలుత ఆన్ లైన్ లో కార్యకలాపాలు నిర్వహించినా.. ఆ తర్వాత అది లష్కరే తోయిబా లాంటి పలు ఉగ్రసంస్థల సభ్యులను తీసుకొని భౌతిక గ్రూపుగా ఏర్పాటైంది.దీని వెనుక పాకిస్థాన్ ఉంది. దాయాదికి చెందిన గూఢాచార సంస్థ ఐఎస్ఐనే టీఆర్ఎఫ్ ను క్రియేట్ చేసినట్లుగా చెబుతారు.నిఘా వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. లష్కరే తోయిబా నుంచి ప్రపంచం చూపును మళ్లించేందుకు ఈ సంస్థను ఏర్పాటు చేయించినట్లుగా చెబుతారు. లష్కరే తోయిబా ఉగ్ర కార్యకలాపాల నేపథ్యంలో 2018లో ఆ సంస్థ నిషేధిత దేశాల జాబితాలో పాకిస్థాన్ ను ఆర్థిక చర్యల టాస్క్ ఫోర్స్ చేర్చింది. దీంతో పాక్ దిద్దుబాటు చర్యల్ని చేపట్టింది. ఈ క్రమంలోనే టీఆర్ఎస్ ను ఏర్పాటు చేశారని చెబుతారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన ఏడాదిలోనే ఈ సంస్థను ఏర్పాటు చేశారు.ఈ ఉగ్ర సంస్థను ఏర్పాటు చేసింది షేక్ సజ్జాద్ గుల్ అలియాస్ షేక్ సజ్జాద్. అతడో కశ్మీరీ మిలిటెంట్. ఈ సంస్థ తొలిసారి శ్రీనగర్ లోని ప్రముఖ జర్నలిస్టు అయిన షుజాత్ బుఖారీ..అతడి భద్రతా సిబ్బంది ఇద్దరిని హతమార్చటానికి కుట్ర పన్నాడు. ఉగ్ర కార్యక్ర మాలతోఉపా చట్టం కింద సజ్జాద్ ను ఉగ్రవాదిగా కేంద్రం ప్రకటించింది. ఇతడు గతంలో లష్కరే తోయిబా కమాండర్ గా పని చేసిన అనుభవం ఉంది. ఇతడితో పాటు.. లష్కరేలో పని చేసిన పలువురు ఇందులో చేరారు.ఈ సంస్థ టార్గెట్ మొత్తం మతాల వారీగానే ఉంటుంది. కొన్ని మతాల్ని లక్ష్యంగా చేస ుకున్న ఈ సంస్థ దాడి చేసి హతమార్చిన వారిలో ఎక్కువగా కశ్మీరీ పండిట్లు.. హిందువులు.. సిక్కులు ఉన్నారు. అంతే కాదు.. ముస్లింలు కూడా ఉండటం గమనార్హం. 2020 ఏప్రిల్ ఒకటో తేదీన నియంత్రణ రేఖ వెంట.. కుప్వారాలోని కేరన్ సెక్టార్ లో నాలుగు రోజులు ఎదురు కాల్పులు జరిగినప్పుడు తొలిసారిగా టీఆర్ఎఫ్ పేరు బయటకు వచ్చింది. ఇప్పటికే పలు దాడులకు పాల్పడి.. పలువురు ప్రాణాలు తీశారు. చివరగా వీరి ఉగ్ర కార్యకలాపాల్ని చూస్తే.. 2024 అక్టోబరు 20న గండేర్ బల్ లోని సోన్ మార్గ్ లో ఒక డాక్టర్.. ఆరుగురు వలస కార్మికులను హతమార్చారు.ఈ సంస్థ తాము చేసే దారుణాలకు రిక్రూట్ మెంట్ వాడతారని చెబుతున్నారు.

## ఫేస్ బుక్ లో పరిచయం పెళ్లికి నో చెప్పిందని కత్తిపోట్లు



**కర్ణాటక** :సామాజిక మాధ్యమంలో పరిచయమైన అమ్మాయితో పెళ్లి అంటూ వెంటపడిన నంద్యాలకు చెందిన ఒక కుర్రాడు..ఆమె అందుకు నో చెప్పటంతో కత్తిపోట్లకు గురి చేసిన ఉదంతం కర్ణాటకలో చోటు చేసుకుంది. పట్టపగలు.. దారి కాచి నడిరోడ్డు మీద దాడికి పాల్పడిన వైనం సంచనలంగా మారింది. నంద్యాలకు చెందిన 27 ఏళ్ల విజయభాస్కర్ కు ఫేస్ బుక్ లో కర్ణాటకలోని హొసపేటకు చెందిన భారతితో పరిచయమైంది.ఆమె పట్టణంలోని ఒక మొబైల్ ఫోన్ కేర్ సెంటర్ లో పని చేస్తోంది. అయితే.. వీరి రెండు కుటుంబాల మధ్య దూరపు చుట్టరికం ఉన్న విషయాన్ని గుర్తించారు. ఈ ఇద్దరి మధ్య మంచి స్నేహం ఉండేది. ఇదిలా ఉండగా.. కొంతకాలం గడిచిన తర్వాత నుంచి భారతిని తాను ప్రేమిస్తున్నానని.. పెళ్లి చేసుకుంటానని వెంటపడ్డారు. అందుకు భారతి నో చెప్పింది. ఈ నేపథ్యంలో హొసపేటలోని ఆమె ఇంటికి వెళ్లిన విజయభాస్కర్.. ఆమె తల్లిదండ్రుల్ని ఒప్పించే ప్రయత్నం చేశారు.అయితే.. వారు కూడా విజయభాస్కర్ ప్రపోజల్ ను ఒప్పుకోలేదు. దీంతో కోపానికి గురైన అతడు మంగళవారం హొసపేటకు వచ్చాడు. ఇంటి నుంచి జాబ్ కోసం స్కూటీ మీద వెళుతున్న భారతిని అడ్డుకున్నాడు. తనతో పెళ్లి చేసుకోవాలని మళ్లీ ఒత్తిడి చేయటం ప్రారంభించాడు. దీంతో ఆమె చీదరించుకోవటంతో తనతో తెచ్చుకున్న కత్తితో ఆమె కడుపులో పొడిచి.. ఎడమ చేతి మీద పోట్లు పొడిచాడు. ఊహించని పరిణామానికి బాధితురాలు తీవ్ర షాక్ కు గురైంది.నడిరోడ్డు మీద జరిగిన ఈ ఉదంతంలో విజయభాస్కర్..దాడి అనంతరం ఘటనాస్థలం నుంచి పారిపోయాడు. బాధితురాలిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రాథమిక చికిత్సను అందించిన అనంతరం భారతిని మెరుగైన వైద్యం కోసం బళ్లారికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉంది. మరోవైపు దాడికి పాల్పడిన నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## తెలంగాణలో ఆరుగురు విద్యార్థులు ఆత్మహత్య




**భువనగిరి** :తెలంగాణలో ఇంటర్ ఫలితాలు మరోసారి విషాదాన్ని నింపుతున్నాయి. ఏప్రిల్ 22వ తేదీ నాడు.. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలు విడుదలయ్యాయి. అయితే పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని లేదా ఫెయిల్ అయ్యామన్న ఆవేదనతో విద్యార్థులు ఆత్మహ త్యకు పాల్పడుతున్న ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి.మొత్తంగా ఇప్పటివరకు క్షణికావేశంతో ఆరుగురు విద్యార్థులు బలవ న్మరణం చెందడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మంచిర్యాల జిల్లాలో ఒకరు, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒకరు, హైదరాబాద్ లో ముగ్గురు, మేడ్చల్ పరిధిలో ఒకరు మృతి చెందారు.మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో అశ్విత అనే ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని తక్కువ మార్కులు రావడంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.యాదాద్రి భువనగిరి జిల్లా బస్వాపురానికి చెందిన ఓ విద్యార్థి, ఫెయిలైనందుకు మనస్తాపానికి గురై బలవన్మరణం చెందాడు.హైదరాబాద్ మోతీనగర్ సమీపంలోని అవంతినగర్‌కు చెందిన ఓ యువకుడు, బల్కంపేటలోని ప్రైవేట్ కాలేజీలో ఎంపీసీ చదువుతున్నాడు. ఫెయిలవడంతో తీవ్ర దిగులుతో ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఉరి వేసుకున్నాడు.నాగోలు తట్టిఅన్నారం వైఎస్ఆర్ కాలనీకి చెందిన ఓ విద్యార్థిని, ఒక సబ్జెక్ట్‌లో ఉత్తీర్ణత సాధించలేకపోవడంతో మనస్తాపానికి గురై ప్రాణం తీసుకుంది.బంజారాహిల్స్ ఇందిరానగర్‌కు చెందిన నిష్ఠ అనే విద్యార్థిని కెమిస్ట్రీలో ఫెయిల్ కావడంతో ఆత్మహత్య చేసుకుంది.మేడ్చల్ మండలం గుండ్లపోచంపల్లి ప్రాంతానికి చెందిన మరో విద్యార్థిని, ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో ఆశించిన మార్కులు రాకపోవడంతో బలవన్మరణానికి పాల్పడింది.విద్యార్థులకు సూచనలు..పరీక్షలు ఫలితాలు మన భవిష్యత్తుకు మంచి మార్గం చూపేవి మాత్రమే. అంతే కానీ ఫెయిల్యూర్, ఓటమి అనేది ముగింపు కాదు. అవి ఒక గొప్ప ప్రారంభానికి ఆరంభం లాంటివి. ఒక్క ఫెయిల్యూర్‌తో జీవితం ఆగిపోదు. మీ విలువను మార్కులు నిర్ణయించలేవు. విద్యార్థులు ధైర్యంగా ముందుకు సాగాలి.. పరీక్షలు మళ్లీ రాసుకునే అవకాశం ఉంటుంది కానీ జీవితాన్ని మాత్రం తిరిగి తెచ్చుకోలేం. క్షణికావేశంలో ంఈ మీద మిగుల్చకండి.

## ఏపీ టెన్త్ క్లాస్ పరీక్ష ఫలితాల్లో అరుదైన రికార్డు




**కాకినాడ** :ఆంధ్రప్రదేశ్ లో పదవ తరగతి ఫలితాల్లో ఓ విద్యార్థిని అరుదైన ఘనత సాధించింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 600కి 600 మార్కులు పొందింది.దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కాకినాడకు చెందిన నేహాంజని అనే బాలికకు స్థానికంగా ఉన్న భాష్యం పాఠశాలలో బాలిక చదువుతోంది. 600/600 మార్కులు సాధించింది. దీంతో ఆ విద్యార్థినిపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.మరోవైపు ఎలమంచిలి లోని చైతన్య స్కూల్‌లో చదువుతున్న ఎండ అనిత అనే విద్యార్థిని 599 మార్కులు సాధించింది. అదే విధంగా పల్నాడు జిల్లా ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న పావని చంద్రికకు 598 మార్కులు వచ్చాయి. దీంతో ఆమెను కూడా హెచ్ఎం విజయ లలిత, తోటి ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.ఈ ఫలితాల్లో 81.14 శాతం ఉత్తీర్ణత నమోదైంది. వీరిలో అబ్బాయిలు 78.31 శాతం, అమ్మాయిలు 84.09 శాతం ఉత్తీర్ణులయ్యారు. అలాగే 1,680 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. 19 స్కూళ్లలో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదు కాగా... పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యధికంగా 93.90 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సప్లిమెంటరీ పరీక్షలు మే 19వ తేదీ నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. అలానే ఏపీలోని 1,680 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవ్వగా.. 19 స్కూళ్లలో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైంది.

## శ్రీవారి భక్తులకు గోల్డెన్ ఛాన్స్ ఈ ఏడాది ఒక్కసారే



**తిరుమల:**తిరుమలలో రద్దీ కొనసాగుతోంది. దర్శనానికి కేటాయించిన సమయానికి క్యూ లైన్ల లోకి రావాలని భక్తులను టీడీపీ కోరుతోంది. ఇదే సమయంలో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇక.. దర్శనాలు.. సేవల్లోనూ సాంకేతికత తీసుకొచ్చేలా కసరత్తు కొన సాగుతోంది. ఇక, తిరుమలలో విశేష పర్వదినాల వేళ స్వామి వారి ప్రత్యేక దర్శనాల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. ఈ ఏడాది తిరుమలలో నిర్వహించే అతి పెద్ద పండుగకు ముహూర్తం ఖరారైంది. ఈ ప్రత్యేక సందర్భంలో తిరుమలకు వచ్చేందుకు భక్తులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.ఈ ఏడాది ఒక్కసారేతిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఒక ప్రత్యేకత ఉంది. యావత్ శ్రీవారి భక్తులు బ్రహ్మోత్సవా ల వేళ.. తిరుమల వైపే చూస్తారు. బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం తిలికిచేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమల తరలి వస్తారు.

## ప్రభుత్వాన్ని రెచ్చగొట్టి కష్టాలు తెచ్చుకున్న ఐపీఎస్



**హైదరాబాద్:**సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సాఆర్ ఆంజనేయులు అరెస్టు ఎపిసోడ్ ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. ఎలాంటి హెచ్చరికలు లేకుండా.. కనీసం విచారించేందుకు పిలవ కుండా సీనియర్ ఐపీఎస్ ను అరెస్టు చేయడానికి ప్రభుత్వం సాహసించిందంటే.. ఆయన విషయంలో చాలా సీరియస్ గా ఉందని అర్థం చేసుకోవాల్సివుంటుందని అంటున్నారు. ఎప్పుడో దాదాపు 8 నెలల క్రితం నమోదైన కేసులో ఆకస్మికంగా.. ఉరుములేని పిడుగులా పీఎస్సాఆర్ ను పోలీసులు అరెస్టు చేశారు. తన అరెస్టు సమాచారం ముందే తెలుసని, అందుకే ముందస్తు బెయిల్ కు దరఖాస్తు చేయలేదని సీనియర్ ఐపీఎస్ చెప్పడం కూడా మేకపోతు గాంభీర్యమేనంటున్నారు. వాస్తవానికి తన అరెస్టుపై ఎలాంటి సమాచారం లేకపోవడంతోనే ఆయన జైలుకు వెళ్లాల్సివచ్చిందని అంటున్నారు.సీనియర్ ఐపీఎస్ పీఎస్సాఆర్ ఆంజనేయులు అరెస్టు రాష్ట్ర పోలీసు యంత్రాంగంలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. సినీ నటి కాదంబరి జెత్వాని, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు వినిపించింది.

## టీచర్‌ని చెప్పుతో కొట్టిన విద్యార్థిని



**విజయనగరం:**విజయనగరంలోని ఓ కళాశాలలో చోటు చేసుకున్న సంఘటన సమాజంలో పెను కలకలం రేపింది. ఒక విద్యార్థిని తన లెక్చర ర్‌ను అందరూ చూస్తుం డగా చెప్పుతో కొట్టడం సభ్య సమాజం తలది ంచుకునేలా చేసింది. ఫోన్ తీసుకు న్నందుకు ఆగ్రహించిన ఆ విద్యార్థిని, మాటలతో మొదలుపెట్టి, చివరికి చేయి చేసుకునే స్థాయికి దిగజారింది. ఈ దృశ్యం అక్కడున్న ఇతర విద్యార్థులు, అధ్యాపకులను షాక్‌కు గురిచేసింది.విద్యార్థిని తన ఫోన్ విలువ ?12,000 అని వాదిస్తూ టీచర్‌ను దూషించింది. ఆపై తన చెప్పు తీసి టీచర్‌ను కొట్టడానికి ప్రయత్నించింది. టీచర్ ప్రతిఘటించడంతో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది.ఇతర విద్యార్థులు మరియు సిబ్బంది జోక్యం చేసుకుని వారిని విడదీశారు.గురువును దైవంతో సమానంగా భావించే మన సంస్కృతిలో ఇలాంటి ఘటనలు అత్యంత బాధాకరం. విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుల పట్ల కనీస గౌరవం చూపకపోవడం నేటి విద్యావ్యవస్థపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది. విద్యార్థుల్లో పెరుగుతున్న మొండితనం, సహనం లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. తల్లిదండ్రులు తమ పిల్లలకు కేవలం చదువు మాత్రమే కాకుండా, మంచి ప్రవర్తన, పెద్దల పట్ల గౌరవం వంటి విలువలను కూడా నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ ఘటనపై కళాశాల యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి. ఇలాంటి ప్రవర్తనను ఏ మాత్రం సహించకూడదని వారు గట్టిగా సందేశం ఇవ్వాలి. విద్యార్థుల్లో క్రమశిక్షణ, గురువుల పట్ల భక్తి భావం పెంపొం దించేందుకు విద్యా సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. సమాజంలోని పెద్దలు కూడా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాల్సిన బాధ్యత ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఈ సంఘటన కేవలం ఒక ఉపాధ్యాయురాలికి జరిగిన అవమానం కాదు, ఇది మన విద్యా వ్యవస్థకు, మన సంస్కృతికి జరిగిన అవమానం.

## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు అనూహ్య స్పందన



**హైదరాబాద్, ఏప్రిల్ 23:** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈరోజు ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 112 మంది ఉన్నారు.వీరిలో 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు వేసేందుకు భవన నిర్వహణ విభాగం గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా.. 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో ఓటు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 25న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగనుంది. గత 22 ఏళ్లుగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తోంది. అయితే 22ఏళ్ల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీలు పోటీ చేస్తున్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగారు.


ఎన్నిక నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మీటర్ల నుంచే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయం చుట్టూ బారికేడ్లను ఏర్పాట్లు చేశారు. దాదాపు 500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 22 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఎన్నికకు కోసం ఎన్నికల అధికారులు కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈరోజు జీహెచ్ఎంసీ కార్యాలయానికి సెలవు ప్రకటించారు. ఈనెల 25న ఉదయం 10 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభంకానుంది.

## తెలంగాణలో పూర్తి స్థాయిలో టీపీసీసీ ప్రక్షాళన



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని కార్యవర్గాల కూర్పు ఉంటుందని చెప్పారు. గాంధీభవన్‌లో ఇవాళ(బుధవారం) తెలంగాణ రాష్ట్ర పరిశీలకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. పార్టీ ప్రక్షాళనకు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ దిశానిర్దేశం చేశారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.పరిశీలకులకు మూడు దశల్లో టాస్క్ నిర్దేశించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు.

## కమలం నేతలు.. కొన్ని వివాదాలు



**అమరావతి:**రాష్ట్రంలో కమల నాథుల మధ్య వివాదాలు రచ్చ రేపుతున్నాయి. పార్టీలో సుదీర్ఘకాలంగా ఉన్న వారితో కొత్తగా వచ్చిన నాయకులు కలివిడి లేకుండా ముందుకు సాగుతున్నతీరు.. పార్టీలో ఐక్యత బదులు.. వివా దాలకు కేంద్రంగా మారుతోంది. ముందు నుంచి కూడా.. పార్టీని నడిపించిన వారిలో ఆర్ ఎస్ ఎస్ భావ జాలం ఉన్న వారు ఎక్కువగా ఉన్నారు. గతంలో రాజకీయాలను.. వారే శాసించారు. అంతేకాదు.. వారు చెప్పినట్టే.. బీజేపీ కూడా నడిచేది.అయితే.. కాలం మారింది. ప్రజల నాడినిపట్టుకునే క్రమంలో ఇతర నాయకులను, ఇతర పార్టీలకు చెంది న వారికి కూడా కమల నాథులు రెడ్ కార్పెట్ పరిచారు. ఈ క్రమంలోనే వారికి ఎంపీ సీట్లు, ఎమ్మెల్యే స్థానా లు కూడా ఇచ్చారు. ఇచ్చినప్పుడు కూడా.. కొందరు ఆర్ ఎస్ ఎస్ భావజాలం ఉన్న నాయకులు వ్యతిరే కించారు. కానీ, పార్టీ జోక్యంతో కొంత సర్దుకున్నారు. అయితే.. ఎంపీలుగా గెలిచిన వారు.. ఎమ్మెల్యేలుగా గెలిచిన వారితో ఇతర నాయకులకు సర్దుబాటు రాజకీయాలు సాగడం లేదు.

## శ్రీనగర్ విమానాశ్రయానికి పోటెత్తిన పర్యాటకులు



**జమ్మూ కాశ్మీర్ :**జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో మంగళవారం పర్యాటకులపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడి, లోయలో భయాందోళనలను సృష్టిం చింది. పర్యాటకులు ప్రాణభయంతో వణికిపో తున్నారు. దీంతో వీలైనంత త్వరగా కాశ్మీర్ ను విడిచి వెళ్ళేందుకు ప్రయత్నిస్తున్నారు. ఊహించని ఈ ఉగ్రదాడితో భయపడిపోయిన వేలాది మంది తమ స్వస్థలాలకు తిరుగు ప్రయాణమయ్యారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. కేవలం ఆరు గంటల వ్యవధిలోనే 3,300 మంది పర్యాటకులు శ్రీనగర్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరారు.కేంద్ర మంత్రి తన అధికారిక సోషల్ మీడియా ఖాతా ద్వారా ఈ విషయాన్ని వెల్లడిస్తూ.. "పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి పర్యాటకుల సురక్షితమైన ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. ఎయిర్ పోర్టులో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాం. ప్రయాణికులకు ఆహారం, నీరు అందించాం. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీనగర్ ఎయిర్ బయలుదేరాయి.

# నాడు నేడు పురుషులపైనే ఉగ్రదాడి వెనుక




**జమ్ముకశ్మీర్ :**అనునిత్యం భారత్ నాశనం కోరుకోవడమే పాక్ ఉద్దేశ్యం అనే సంగతి తెలిసిందే! కోరిక కశ్మీర్ అని పైకి చెబుతున్నా.. ఆ విషయంలో భారత్ ను అంతర్జాతీయ సమాజం ముందు దోషిగా నిలబెట్టాలనో.. లేక, కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ సమాజం ముందు ప్రపంచ సమస్యగా చెప్పాలనో తెలియదు కానీ.. విదేశీ అతిథులు భారత్ లో పర్యటిస్తున్నప్పుడే ఉగ్రదాడులు జరుగు తుంటాయి.అవును... ఓ పక్క భారత ప్రధాని నరేంద్ర మోడీ సౌదీ అరేబియా పర్యటనలో ఉన్నారు.. మరోపక్క అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ లో పర్యటన కొనసాగిస్తున్నారు. ఈ సమయంలోనే జమ్ముకశ్మీర్ లోని పహల్గాం దాడి చోటు చేసుకోవడం గమనార్హం. దీంతో... జమ్మూకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయడానికి ఇలాంటివే సువర్ణావకాశాలని పాక్ భావిస్తోందని అంటున్నారు!అనంత్ నాగ్ జిల్లాలో ఛత్తిసింగ్ పొరలో 2000 మార్చి 20న ఉగ్రవాదులు రెచ్చిపోయారు. సిక్కువర్గంలోని వారిని లక్ష్యంగా చేసుకుని విరుచుకుపడ్డారు. ఈ ఉగ్రదాడిలో 36 మంది ప్రాణాలను పొట్టనపెట్టుకున్నారు. అయితే.. సరిగ్గా ఆ సమయంలోనే అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ న్యూఢిల్లీలో ఉన్నారు.నాడు జమ్మూకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయాలనే లక్ష్యంతోనే అమెరికా అధ్యక్షుడు భారత్ లో పర్యటిస్తోన్న సమయంలో పాక్ ఈ దాడికి పాల్పడినట్లు భావించారు.ఇక తాజాగా ఏప్రిల్ 22 మంగళవారం పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి కూడా అమెరికా అతిథులు భారత్ లో పర్యటిస్తున్న సమయంలోనే జరగడం గమనార్హం. ప్రస్తుతం అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ సతీసమేతంగా భారత్ లో పర్యటి స్తున్నారు. సరిగ్గా ఈ సమయంలో ఉగ్రవాదులు పర్యట కులపై రెచ్చిపోయారు. 28 మంది పురుషులను పొట్టన పెట్టు కున్నారు! అయితే... ఈ రెండు సందర్భాల్లోనూ ఉగ్రమూ కలు పురుషులనే లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం గమ నార్హం. నాడు బిల్ క్లింటన్ పర్యటన సందర్భంగా...

ఛత్తీస్ పొర గ్రామం లోకి వచ్చిన ఉగ్రమూకలు.. సైనిక సిబ్బంది తనిఖీల నిమిత్తం పురు షులు బయటకు రావాలని ఆదేశించారు. ఆ తర్వా త వారం దరినీ కాల్చి చంపారు.ఇక తాజా ఘటనలోనూ మహి ళలను, చిన్న పిల్లలను వదిలేసి కేవలం పురుషులపైనే ఉగ్రమూ కలు దాడి చేశాయి.

# బయలుదేరిన పాక్ విమానాలు బోర్డర్ నుంచి కీలక పోస్టులు



**జమ్ముకశ్మీర్ :**జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటన ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ స్పందించింది. ఈ ఘటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని పాతపాటే పాడింది! మరోపక్క ఆ దేశ మిలటరీ అప్రమత్తమవ్వడంతో సరిహద్దుల్లో కీలక పరిణామలు చోటు చేసుకుంటు న్నాయి!అవును... జమ్ముకశ్మీర్ లోని పహల్గాం లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని చెప్పిన పాక్.. ఆ దాడి అనంతరం తమ మిలటరీని అప్రమత్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటన తర్వాత పాక్ యుద్ధ విమానాలు కరాచీ నుంచి ఉత్తరాన ఉన్న వైమానిక స్థావరాలకు బయల్దేరినట్లు వార్తలొస్తున్నాయి.ఈ మేరకు ఎక్స్ లో విమానాల ట్రాకింగ్ స్క్రీన్ షాట్లు షేర్ అవుతున్నాయి. వీటి ప్రకారం.. పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ విమానాలు.. కరాచీలోని సౌత్ ఎయిర్ కమాండ్ నుంచి నార్త్ వైపుగా లాహోర్, రావల్పిండి సమీపంలోని స్థావరాల వైపుగా బయలుదేరు తున్నాయి. వాస్తవానికి ఇండియన్ బోర్డర్ సమీపంలో పాక్ కు అత్యంత కీలకమైన నూర్ ఖాన్ బేస్ ఉంది.ఈ సమయంలో రెండు విమానాలు అటు వైపు బయలుదేరినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా... ఒక రవాణా విమానంతో పాటు నిఘా కార్యకలాపాలు, వీఐపీలను తరలించేందుకు వాడే మరో విమానం ఆ పోస్టుల్లో కనిపిస్తున్నాయి!గతానుభవాలతో అప్రమత్తం!:వాస్తవానికి ఇటీవల కాలంలో ఉగ్రదాడులు అనగానే పుల్వామా ఘట్న గుర్తుకురాకమానదనే సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... 2019లో జరిగిన ఈ ఉగ్రదాడిలో ఏకంగా 40 మంది సైనికులు అమరులయ్యారు. అయితే.. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. బాల్ కోట్ లోని జైషే మహ్మద్ గ్రూప్ ట్రైనింగ్ సెంటర్స్ పై వైమానిక దాడులు నిర్వ హించింది.దీంతో.. ఉగ్రమూకలకు అది తేరుకోలేని దెబ్బగా చెబుతారు! ఇలాంటి గతానుభవాలను దృష్టిలో ఉంచుకున్న పాక్ తాజా ఉగ్రదాడి ఘటన అనంతరం అప్రమత్తమైనట్లు తెలు స్తోంది. ఇందులో భాగంగానే బోర్డర్ వైపు కదులుతున్నట్లు తెలు స్తోంది. అయితే.. ఈ పరిణామాలపై ధృవీకరణ లేదు!


# సోషల్ మీడియా రోడ్లపై కొట్లాట బెజవాడ బ్రదర్స్ యుద్ధం



**బెజవాడ:**బెజవాడ బ్రదర్స్ మధ్య రాజకీయ యుద్ధం పరాకాష్టకు చేరుకుంటోంది. సోషల్ మీడియా వేదికగా ఒకరిపై ఒకరు నిప్పులు చెరుగుతున్నారు. పేరు పెట్టకుండానే విమర్శలు గుప్పించుకుంటున్నారు. అన్నదమ్ములు బంధానికి ఏ మాత్రం విలువనివ్వకుండా ఇద్దరూ రాజకీయ ఆధిపత్యం కోసం విమర్శల కత్తులు దూసుకుంటుండటంతో వారి మధ్య పోరు రక్తికట్టిస్తోంది. నీ కార్యాలయానికి చార్లెస్ శోభరాజ్ పేరు పెట్టాలంటూ ఒకరు.. సోషల్ మీడియా రోడ్లపై సైకో తిరుగుతోందంటూ మరొకరు దెప్పి పొడుచుకుంటుండటం చర్చనీయాంశమవుతోంది.

గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరిన విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని రెండు రోజులుగా సోషల్ మీడియాలో తన సోదరుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై యుద్ధాన్ని ప్రకటించారు. గత ఎన్నికల్లో ఇద్దరూ ప్రత్యర్థులుగా తలపడిన విషయం తెలిసిందే. తమ్ముడు చేతిలో ఘోరంగా ఓడిపోయిన నాని ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పొలిటికల్ రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే ఇటీవల కాలంలో మళ్లీ రీ ఎంట్రీకి ఆయన ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా తనకు అన్నిరకాలుగా కంఫర్టుగా ఉండే టీడీపీతో టచ్ లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. అయితే కేశినేని నాని విషయంలో ఎంపీ కేశినేని చిన్ని డెసిషన్ ఫైనల్ అన్నట్లు పార్టీ పెద్దలు తేల్చిచెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తన అన్న రావడానికి తనకు ఏ మాత్రం అభ్యంతరం లేదని, అయితే గతంలో చంద్రబాబు, లోకేశ్ పై తీవ్ర విమర్శలు చేసిన నాని చేరికకు కూటమి పార్టీలు అన్నీ ఓకే చెప్పాలని ఎంపీ చిన్ని పుల్లలు వేస్తున్నారని అంటున్నారు. దీంతో తన రాజకీయ పునరాగమనానికి అడ్డుపడుతున్న ఎంపీ చిన్నిపై మాజీ ఎంపీ నాని రెండు రోజులుగా ఫేస్ బుక్ పోస్టింగులతో యుద్ధం ప్రకటించారు.రెండు రోజుల క్రితం ఎంపీ చిన్ని సన్నిహితుల కోసం విశాఖలో 60 ఎకరాల భూమిని కట్టబెట్టడాన్న ప్రశ్నించిన మాజీ ఎంపీ నాని.. బుధవారం మరో పోస్టు పెట్టారు. విజయవాడలో ఎంపీ కార్యాలయానికి ఎన్టీఆర్ పేరు పెట్టడాన్ని ఆక్షేపిస్తూ తన ఫేస్ బుక్ పేజీలో ఓ పోస్టు పెట్టారు మాజీ ఎంపీ కేశినేని నాని. ఇది విజయవాడ ప్రజలు చరిత్రలో లేని విధంగా భారీ మెజారిటీతో తనను గెలిపించుకున్నారు అని గర్వంగా చెప్పుకునే ప్రజాప్రతినిధిగారి కార్యాలయం పేరు .కానీ, ఇక్కడ కూర్చుని ఆయన చేసేది ఇసుక వ్యాపారం, ఫ్లై ఆష్ తోలకం, గ్రావెల్ అమ్మకం, భూ దందాలు, బ్రోకరేజీలు, పేకాట గృహాలు, రేషన్ బియ్యం మాఫియా దగ్గర వసూళ్లు వగైరా వగైరా.. అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు మాజీ ఎంపీ నాని.. "ఎన్టీఆర్ అంటే తెలుగు ప్రజల ఆరాధ్య దైవం. నీతికి నిజాయతీకి మారుపేరు ప్రజా సేవ అంటే చాలా పవిత్ర కార్యక్రమం అని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడు. కాబట్టి నీ కార్యాలయానికి ఎన్టీ ఆర్ పేరు మార్చి చార్లెస్ శోభరాజ్ భవన్" అంటూ పేరు మార్చు కోవాలని సలహా ఇచ్చారు. ఇది భారీ మెజార్టీతో గెలిపించిన విజయవాడ ప్రజల కోరిక అంటూ ముగించారు.ఇక తన సోదరుడు మాజీ ఎంపీ నాని ఫేస్ బుక్ పోస్టులో తనను టార్గెట్ చేయడంతో ఎంపీ నాని కూడా విమర్శల కత్తి దూశారు. "ఎన్టీఆర్ జిల్లా ప్రజలకు ముఖ్య గమనిక.సోషల్ మీడియా రోడ్ల మీద మతి భ్రమించి తిరుగుతున్న సైకో.చిప్పు దొబ్బి సోషల్ వా ల్స్ పై కసి,పగ, ద్వేషంతో రగిలిపోతూ చేశారు.

# ముగ్గురు ఉగ్రవాదుల చిత్రాలు విడుదల



**జమ్ముకశ్మీర్:**జమ్ముకశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడి ఒక్కసారిగా తీవ్ర విషాదం నెలకొల్పిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో మృతుల సంఖ్య పెరుగుతోందని అంటున్నారు! మరోపక్క పదుల సంఖ్యలో క్షతగాౖ తులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సమయంలో ఈ దారుణ మారణకాండకు పాల్పడిన ముగ్గురు ముష్కరుల ఊహాచిత్రాలు విడుదలయ్యాయి.అవును... పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరుల ఊహాచిత్రాలను ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీస్ విడుదల చేశాయి. వీరిని ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబు తాలాగా గుర్తించారు. వీరికి... మూసా, యూనిస్, ఆసిఫ్ అనే కోడ్ నేమ్ లు ఉన్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే ప్రకటించినట్లుగానే వీరంతా "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" (టీ.ఆర్.ఎఫ్.) లో సభ్యులే!మరోపక్క వీరిలో కనీసం ఇద్దరు విదేశీయులని భావిస్తున్నట్లు ఏజెన్సీలు చెబుతున్నాయి! ఈ విషాదాన్ని తట్టుకోవడానికి దేశం కష్టపడుతోన్న తరుణంలో.. ఉగ్రవాదులను పట్టుకోవడంతో పాటు ఈ దాడి వెనుక ఉన్న అజ్ఞాత శక్తులను, క్రూరమైన ప్రణాళికలను వెలికితీసేందుకు భద్రతా సంస్థలు ఇప్పటికే పని మొదలుపెట్టాయి! స్థానిక అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి!బైసరోన్ లోయనే ఎందుకు..?మంగళవారం సాయంత్రం 3 గంటల సమయంలో ప్రయాణికులు సందడిగా ఉన్న సమయంలో ఉగ్రదాడి మొదలైంది. ఆ సమయంలో ముష్కరులు తొలుత బాధితులు అందరినీ ఒకచోటుకు చేర్చి వారి గుర్తింపులను చెక్ చేశారని అంటున్నారు. ఇక దాడి సమయంలో ముష్కరులు హెల్మట్లను ధరించి.. బాడీ కెమెరాలతో దాడిని చిత్రీకరించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని తెలుస్తోంది.ఆ సంగతి అలా ఉంటే... ఉగ్రవాదులు బైసరన్ లోయనే ఎందుకు ఎంచుకున్నారనే విషయం తెరపైకి వచ్చింది. అయితే... ఈ ఎంపిక వెనుక వ్యూహాత్మక ఎత్తుగడే ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా.. ఈ ప్రాంతంలో ఎక్కువ భద్రతా ఏర్పాట్లు ఉండవనే కారణంతోనే వారు ఈ ప్రాంతాన్ని దాడికి ఎన్నుకున్నట్లు చెబుతున్నారు.ఇదే సమయంలో పహల్గాం నుంచి ఇక్కడకు 6.5 కి.మీ. దూరం ఉండగా.. అక్కడకు కాలినడకన, లేదా.. గుర్రాలపైనే సాధ్యమవుతుందని.. దాడి గురించి తెలిసినప్పటికీ భద్రతా బలగాలు ఇక్కడకు రావడానికి సమయం పడుతుందని భావించారని అంటున్నారు. పైగా ఈ లోయ చుట్టూ అటవీ ప్రాంతం ఉండటంతో తప్పించుకోవడం తేలిక అని వారు ప్లాన్ చేశారని అంటున్నారు.

## యూపీఎస్సీ సివిల్స్ లో 11వ ర్యాంకు సాధించిన సాయి శివాని విజయ రహస్యం



**వరంగల్:**క్రమశిక్షణ, పట్టుదల, ప్రణాళిక ఇవి ఉంటే ఎటువంటి పనినైనా ఈజీగా చేయవచ్చు, ఎంతటి గొప్ప విజయాలను అయినా ఈజీగా సాధించవచ్చు. సామాన్య కుటుంబంలో పుట్టి గొప్ప గొప్ప విజయాలను సాధించిన స్ఫూర్తి ప్రదాతలు ఉన్నారు. ఇక ఆ కోవకు చెందిన యువతి వరంగల్ జిల్లాకు చెందిన ఇట్టబోయిన సాయి శివాని. సివిల్స్ లో 11వర్యాంకు సాధించి విజయం సాధించిన సాయి శివాని ప్రయాణంపై వన్ ఇండియా ప్రత్యేక కథనం.ఆల్ ఇండియా 11వ ర్యాంకు సాధించిన సాయి శివానిఇట్టబోయిన సాయి శివాని, చిన్ననాటి నుండి కలెక్టర్ కావాలన్న కోరికతో, ఆ కోరికను నెరవేర్చుకోవడం కోసం అవిశ్రాంతంగా శ్రమ చేసి ఫైనల్ గా అనుకున్నది సాధించింది. సివిల్స్ ఫలితాలలో వరంగల్ కు చెందిన ఇట్టబోయిన సాయి శివాని ఆల్ ఇండియా 11వ ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభను చాటింది. తెలుగు రాష్ట్రాల టాపర్ గా నిలిచింది. ఎలాంటి కోచింగ్ లేకుండా, ఇంట్లోనే తనకు తాను ప్లాన్ చేసుకుని ప్రణాళికబద్ధంగా చదివింది.సివిల్స్ లో ర్యాంక్ సాధించాలని ఐదేళ్లు తపన పడిన సాయి శివాని, తాను అనుకున్నది సాధించింది. వరంగల్ నగరంలోని శివనగర్ వాసవి కాలనీలో నివాసముండే సాయి శివాని కుటుంబం ఒక మధ్యతరగతి కుటుంబం. తండ్రి ఇట్టబోయిన రాజు మెడికల్ రిప్రజెంటేటివ్, తల్లి రజిత గృహిణి. సాయి శివానికి చెల్లెలు సూర్య సఖి, తమ్ముడు సాయి శివ ఆదిత్య ఉన్నారు. సాయి శివాని చిన్ననాటి నుండి చదువులో ఎప్పుడు ముందుండేది.పట్టు వదలకుండా సివిల్స్ కు ప్రిపేర్‌చిన్నప్పటి నుంచి కలెక్టర్ కావాలన్న కోరిక ఆమె మనసులో బీజంగా ఉండేది. అది కాస్త బీటెక్ పూర్తి చేసిన తర్వాత సివిల్స్ ప్రిపరేషన్ వైపు ఆమెను నడిపించింది. సివిల్స్ తొలి ప్రయత్నం ఆమెను నిరాశకు గురిచేసింది. ప్రిలిమ్స్ లోని ఫలితం ఆశించిన విధంగా రాకపోవడంతో సాయి శివానితో పాటు ఆమె కుటుంబ సభ్యులు కూడా నిరాశపడ్డారు. అయినప్పటికీ మళ్లీ పట్టు వదలకుండా సాయి శివాని సివిల్స్ కు ప్రిపేర్ అయింది.ఇంటి వద్దనే చదువుకుంటూ ఆన్లైన్లో తనకు అవసరమైన అంశాలను తెలుసుకుంటూ ఒక పద్ధతి ప్రకారం ప్రిపేర్ అయింది. మొత్తం మూడు సంవత్సరాల కాలంలో సివిల్స్ లో జాతీయ స్థాయిలో 11వ ర్యాంకు సాధించి అందరితో శభాష్ అనిపించుకుంది. బయట ప్రపంచానికి దూరంగా, సరదాలను, సంతోషాలను పక్కనపెట్టి, సోషల్ మీడియా ప్రసక్తే లేకుండా తదేకదీక్షతో ఒక గదికే పరిమితమై సాయి శివాని చదువుకుంది.గది గోడల నిండా స్ఫూర్తినిచ్చే రాతలుపదో తరగతి పిల్లవాడు సైతం మొబైల్ ఫోన్ మెయింటైన్ చేస్తున్న నేటిరోజుల్లో ఇప్పటివరకు మొబైల్ ఫోన్ కూడా లేకుండా సాయి శివాని తన చదువును సాగించింది. ఒకే గదిలో ఉంటూ తన ఆహారం, నిద్ర అన్నీ చదువుగానే మార్చుకుంది.

# మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

### జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిరసన





**మేడ్చల్ మల్కాజ్గిరి:**మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేనందున చెట్టు కింద కూర్చుని ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.గ్రేటర్ హైదరాబాదులోని మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వద్ద మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చెట్టు కింద టేబుల్ కుర్చీ వేసుకొని ప్రజలు ఇచ్చే అర్జీలను ప్రజా సమస్యలను తెలుసుకుంటూ,సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు .ప్రజలు అనేక సమస్యలతో సతమత అవుతున్న తరుణంలో వారి అర్జీలను తెలుసుకుంటూ ఇందులో ముఖ్యంగా ప్రజా పాలనలో ప్రభుత్వం ఇచ్చిన హామీ గ్యాస్ సబ్సిడీ , 200 యూనిట్లలోపు కరెంటు బిల్లు సబ్సిడీ , నెరవేరకపోవడం,వికలాంగులకు సదరం సర్టిఫికెట్ అందించడంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్కీముల ద్వారా వికలాంగులు ఇబ్బందులు ఎదుర్కోవడం, అర్హులైన పేదలకు పెన్షన్లు అందకపోవడం, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు రావడంలేదని,ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడు వస్తాయని, రాజీవ్ యువ వికాస్ పథకాలు ఎప్పుడు అందుతాయని . ప్రజలు అడుగుతున్నారని ఈ విషయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్తే దాటవేత ధోరణిలో సమాధానాలు చెబుతున్నారని మరి ముఖ్యంగా కెసిఆర్ గారి ప్రభుత్వంలో దాదాపు అన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యే గారి క్యాంప్ ఆఫీస్ నిర్మించి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించేందుకు ఎమ్మెల్యే గారిని కలిసి విన్నవించుకునేందుకు ఏర్పాటు చేశారు కానీ మల్కాజిగిరి నియోజకవర్గంలో ఇంతవరకు క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తే జిహెచ్ఎంసి కమిషనర్ గారికి అక్కడి నుండి అడిషనల్ కమిషనర్ (ఎస్టేట్స్) జోనల్ కమిషనర్ నుండి డిప్యూటీ కమిషనర్ గారికి తెలియజేయాలని ఈ విధంగా తిప్పుతున్నారు తప్ప పనులు మాత్రం చేయడం లేదు.అదేవిధంగా ఎమ్మెల్యే గారికి ప్రభుత్వ వ్యక్తిగత సహాయకున్ని పిఏ కేటాయించాలని అసెంబ్లీ సెక్రటరీ, జి ఏ డి, అధికారులకు తెలియజేసిన స్పందన లేకపోవడం అందుకే మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు చెట్టు కింద కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్నాము . మల్కాజ్గిరి నియోజకవర్గం ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే ఆ సర్కిల్ కార్యాలయంలో అవసరమైతే కలెక్టర్ గారి కార్యాలయం సమీపంలో కూర్చొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్ , మురుగేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి ,జెఎసి వెంకన్న ,జీకే హనుమంతరావు, అమినుద్దీన్ , రాము యాదవ్, చిన్న యాదవ్, శివకుమార్ ,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్య ఉంటే తన దృష్టికి తీసుకరండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ జిల్లా** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి శాఖ పరమైన, వ్యక్తిగత సమస్య వుంటే తన దృష్టికి తీసుక రావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు.అర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు.ఆర్మడ్ రిజర్వ్‌తో పాటు హెూంగార్డ్స్ పాల్గొన్న ఈ సమావేశం లో పోలీస్ కమిషనర్ ముందుగా సిబ్బంది శాఖ పరమైన సమస్యలను అడిగి తెలుసు కోవడంతో పాటు, సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం తీసు కోవాల్సిన చర్యలు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పరిపాలన విభాగం అధికారులు అడిగి తెలుసుకోవడంతో పాటు త్వరిత గతిన సమస్యలు పరిష్కరించాలని సీపీ అధికారులను అదేశించారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది చాలా కీలకమని, మీరందరు కీలకమైన విధులు నిర్వహిస్తున్నారని, కావున వ్యక్తిగత శ్రద్దతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, మీరు నిర్వహించే విధులపై ఫిర్యాదులు రావద్దని, మీకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని మీకు ఏదైనా సమస్య వుంటే ముందుగా మీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుక వెళ్లాలని, వీలైనంత వరకు సదరు అధికారులు సమస్యలు పరిష్కరించ బడతాయని మీ సమస్యలు పరిష్కరించేందుకు సిబ్బందికి అందు బాటులో ఉంటానని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ సమావేశంలో డీసీపీ లు రవి, సురేష్ కుమార్, ఏ ఎస్పీ మనన్ భట్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, అనంతయ్య, సురేంద్రతో పాటు ఆర్ ఐ పాల్గొన్నారు.



# తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ వార్షిక దినోత్సవ“అభినందన్” వేడుకలు

**వరంగల్ జిల్లా :**హనుమకొండ జిల్లా తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ హసన్ పర్తి విద్యార్థుల ప్రయోజనం కోసం అభినందన్ అనే శీర్షికతో వార్షిక దినోత్సవాన్ని జరుపుకుంది. ఇది ఉత్సాహం, గొప్ప సంతోషంతో ఒత్తిడిని నిర్మూలించింది. ఈ కార్యక్రమం విద్యార్థుల స్వాభావిక ప్రతిభ, సృజనాత్మకత మరియు ఏడాది పొడవునా సాధించిన విజయాలను ప్రదర్శించిందని ప్రిన్సిపాల్ కె. అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా గత కొన్ని సంవత్సరాలుగా విద్యా నైపుణ్యం, క్రీడా విజయాలు మరియు పాఠ్యేతర కార్య కలాపాలలో రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు 100 కంటే ఎక్కువ అవార్డులను పంపిణీ చేశారని ప్రిన్సిపాల్ సగర్వంగా తెలిపారు.ఈ కార్యక్రమం ఏ టి పి వి. లీల స్వాగత ప్రసంగంతో మరియు ప్రిన్సిపాల్ కె. అశోక రెడ్డి విద్యా నైపుణ్యం గురించి సంక్షిప్త గమనికతో ప్రారంభమైంది, తరువాత నృత్యం, సంగీతంతో సహా వరుస ప్రదర్శనలు జరిగాయి. విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ నైపుణ్యాలను మరియు ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, కిట్స్ వరంగల్ లోని కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు జెవివి తెలంగాణ ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ డి. ప్రభాకరాచారి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆత్మ గౌరవాన్ని సాధించడానికి వ్యక్తిత్వం, ఆత్మ విశ్వాసం మరియు వైఖరిని పెంపొందించు కోవాలని సూచించారు. బాలిక దేశానికి గర్వ కారణం కాబట్టి వారు పాఠశాల విద్య ప్రారంభం నుండి క్రమబద్ధంగా జీవితాన్ని గడపాలి. ఆరోగ్యం, జ్ఞానం మరియు నైపుణ్యం ప్రస్తుత డిజిటల్ విద్యా వ్యవస్థకు ముఖ్యమైన పారామితులు అని సగర్వంగా తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులు (రిటైర్డ్) యం ఈ ఓ రామకృష్ణ రాజు, అజయ్ (స్మైల్ ఫౌండేషన్), శ్రీపతి గౌడ్ (మాజీ ఎస్ యం సి) ప్రసంగించారు. యువ మనస్సులను పెంపొందించడంలో మరియు విద్యార్థులు రాణించేలా ప్రోత్సహించడంలో పాఠశాల చేస్తున్న కృషిని కొనియాడారు. అధ్యాపక మరియు బోధనేతర సోదరులు రాజకుమారి, కె.ఎన్.తులసి, డి.విజయలక్ష్మి, డి.సుచరిత, పి.సుధారాణి, జి.అరుణ కుమారి, ఎం.శ్వేత, ఎం.శ్రీలత, వి.ప్రసూన, కె.ఎన్.వి.రాజగోపాల్, చాంద్ సుల్తానా, డి. జయ సీతారామ్, డి. జయ సీతారామ్, ముబీనా, ఎన్. వినయ్ అవార్డు గ్రహీతలను మరియు పాల్గొన్న విద్యార్థులను హృదయ పూర్వకంగా అభినందించారు.పాల్గొన్న వారందరికీ, నిర్వాహకులకు మరియు అతిథులకు కృతజ్ఞతలు తెలుపుతూ, వార్షిక దినోత్సవ వేడుక కృతజ్ఞతా ప్రసంగంతో ముగిసింది. ఈ కార్యక్రమం గొప్ప విజయాన్ని సాధించింది. ఇది పాఠశాల సమగ్ర విద్య పట్ల నిబద్ధతను ప్రతిబింబించింది.



# ప్రభుత్వం చేపట్టిన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా స్లాట్ బుకింగ్ విధానం రద్దు చేయాలి



### చేర్యాల డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్



**జనగామ నియోజకవర్గం:** చేర్యాల పట్టణ కేంద్రంలో ఈరోజు డాక్యుమెంట్ రైటర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు వంటావార్పు కార్యక్రమం మరియు అర్ధ నగ్న ప్రదర్శన చేశారు ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ కి వినతి పత్రం అందజేశారు, డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్‌కి మద్దతుగా చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య పంతులు మద్దతు తెలిపారు,తదనంతరం మీడియా సమావేశం నిర్వహించారు, మీడియా సమావేశంలో డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంకెన అంజిరెడ్డి , ఉపాధ్యక్షులు తాడెం వెంకటస్వామి, కార్యదర్శి నవీన్, లు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని లేకుంటే ప్రజలు, ప్రభుత్వం, తీవ్రంగా నష్టపోతారని దీనివలన ఒకరోజులో అయిపోయే రిజిస్ట్రేషన్ రెండు మూడు రోజులు పడుతుందని రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ఒకరోజు ముందుగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని దీనివలన ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడతారని అన్నారు ఈ సిస్టం వలన ప్రభుత్వ ఖజానా కు నష్టం వాటిల్లుతుందని దీనిని ప్రభుత్వం రద్దుచేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు, ప్రభుత్వం చెప్పిన విధంగా 15 నిమిషాల్లో రిజిస్ట్రేషన్లు కావని స్లాట్ బుకింగ్ విధానం వల్ల రెండు మూడు రోజులు టైం పడుతుందని అన్నారు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా స్లాట్ బుకింగ్ విధానం వలన ఒకవేళ సర్వర్లు మొరాయిస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అంతరాయం ఏర్పడుతుందని దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు అందుకే స్లాట్ విధానం రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు దీనివలన ఎక్కువ మొత్తంలో రిజిస్ట్రేషన్లు అవుతాయని ప్రభుత్వ ఖజానాకు ఆదాయం పెరుగుతుందని అన్నారు ప్రభుత్వం మా డాక్యుమెంట్ రైటర్ల పొట్ట కొట్టే కార్యక్రమం చేస్తుందని ఈ విధానాన్ని రద్దు చేయకుంటే రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్ ఆఫీసుల ముందు భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు నిరాహార దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఇంకా ఈ కార్యక్రమంలో అంబాల శ్రీనివాస్, తాడెం కృష్ణమూర్తి, తాడెం శ్రీనివాస్, పచ్చిమడ్ల శ్రీధర్,తుమ్మ కృష్ణ,గుర్రం కిరణ్,పాల్గొన్నారు

# పహల్గం ఉగ్ర దాడిపై మాజీ ఎమ్మెల్యే ఖండన



. **శ్రీ కాళహస్తి నియోజకవర్గం:**జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని అన్నారు.పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా అభివర్ణించారు.రాజకీయాలకు అతీతంగా,ఈ దాడులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు. బాధితులకు తగిన న్యాయం జరిగే విదంగా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు మాజీ శాసనసభ్యులు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# 3 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి



**మేడ్చల్ కాప్రా:**తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుం డా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.బుధవారం స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి గారితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. 3 కోట్ల రూపాయల నిధులతో శ్రీనివాస్ నగర్ భవాని నగర్ మరియు మార్కండేయ నగర్ మరియు కమల నగర్ లో రోడ్డు బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి కుమార స్వామి లక్ష్మి నారాయణ పటేల్ ,మనేమ్మ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇది పెండ్లి ఆహ్వాన పత్రిక కాదు మన ఇంటి పార్టీ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆహ్వాన పత్రిక

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి





**మేడ్చల్ కాప్రా:**డిఆర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జమ్మిగడ్డ లో ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ, 25 ఏళ్ల గులాబీ పండుగ మన ఇంటి పార్టీ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఆహ్వాన పత్రిక పంచిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కావాలని ఇంటిటికి తిరుగుతూ బొట్టు పెడుతూ, ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తప్పకుండ రావాలని ఇంటిటికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 27 న 25 ఏళ్ల గులాబీ పండుగకు ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చెయ్యాలని, తెలంగాణ ప్రజల కోసం పాటుపడేది బిఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్ వస్తేనే మళ్ళీ తెలంగాణ బాగుపడ్తుంది అని కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాలు అందుతాయని, కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, మళ్ళి తెలంగాణలో కేసీఆర్ పాలనే రావాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు,ప్రతి ఇంటికి తిరుగుతూ బొట్టు పెడుతూ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ జెండా అవనతం



. **శ్రీకాళహస్తి నియోజకవర్గం:**పెహల్గాం ఉగ్రదాడి మృతులకు నివాళులు అర్పించిన శ్రీకాళహస్తి జనసేన ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా పార్టీ నేతలు.జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం ఈరోజు ఉదయం శ్రీకాళహస్తి పట్టణంలోని నియోజకవర్గ జనసేన కేంద్ర కార్యాలయంలో ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా జనసేన పతాకాన్ని అవనతం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కావలి శివకుమార్, పేట చంద్ర శేఖర్, తోట గణేష్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, నితీష్, రాజ్య లక్ష్మి, జ్యోతీ రామ్, సురేష్, డుమ్ము రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# చలి ఉత్సవాలు పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా కాంగ్రెస్ నాయకుడు పాచి పెంట చిన్న స్వామి

**అరకులోయ:** ఈఏడాది జనవరి నెల చివరిలో ఆంధ్రా ఊటీ అరకులోయలో నిర్వహించిన చలి ఉత్సవాల వలన కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా అయిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిన్నస్వామి అన్నారు.అరకులోయ పట్టణ కేంద్రంలోని బి కాలనీ,సి కాలనీ ప్రాంతాలలో బుధవారం కాంగ్రెస్ బృందంతో పర్యటించిన ఆయన విలేఖరులతో మాట్లాడారు. అల్లూరి జిల్లా కలెక్టర్, జిల్లా ఐఏఎస్ అధికారులు ఈఏడాది జనవరి 28 నుండి ఫిబ్రవరి 2 వరకు నిర్వహించిన కోట్లాది రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆయన ఆరోపించారు. అరకులోయ చలి ఉత్సవాలు ఎవరి ఆనందం కోసం జరిపేరని, దీనివలన గిరిజనులకు చేకూరిన ప్రయోజనం ఏమిటని ఆయన ప్రశ్నించారు.చలి ఉత్సవాలకు



వ్యయం చేసే కోట్లాది రూపాయలు నిధులు అరకులోయ పట్టణంలో త్రాగునీటి సమస్యకు,డ్రైనేజీల పరిశుభ్రతకు,ఇతర అభివృద్ధికి ఖర్చు చేసి ఉంటే పట్టణ ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరేదని ఆయన అన్నారు.అరకులోయ పట్టణంలోని బి కాలనీ,సి.కాలనీ,సరభగూడ,కంటబౌసగ్గూడ,నిస్సానిగూడ ప్రాంతాలలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. పలు ప్రాంతాల్లో సి సి రోడ్లు లేవని, కాలువల నిర్మాణం శూన్యమని, పట్టణ మంతా దుర్గంధమేనని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ఐ టి డి ఎ అధికారులు స్పందించి తక్షణమే పై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు కూడా సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు కన్నోరి ప్రవీణ్, కిల్లో రాజు, బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం స్ఫూర్తిదాయకం....

### అనారోగ్యంతో బాధపడు తున్న బాధిత కుటుంబానికి రూ 10 వేలు సహకారం అందించిన ఎమ్మెల్యే అంజిబాబు....

**భీమవరం:**ఆపదలో ఉన్నవారికి తోటి వారికి సహాయం చేయడం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం తోలేరు గ్రామానికి చెందిన జన సైనికులు గన్నాబత్తుల అమ్మిరాజు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై స్పందించిన



భీమవరం జాతీయ కాపు సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు యర్రంశెట్టి శివకృష్ణ గారి ఆధ్వర్యంలో రూ 10 వేలు సహకారాన్ని ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ అమ్మిరాజు కుటుంబానికి అండగా ఉంటా మని అన్నారు. కార్యక్రమంలో జడ్డు శ్రీనివాసరావు, కొప్పినిడి భాస్కరరావు, పాపోలు ఆంజనేయులు, యర్రంశెట్టి శ్రీనివాస్ రావు, పిసిని సంతోష్ కుమార్, సర్పంచ్ యర్రంశెట్టి నాగసాయి, తిరుమల బలరామకృష్ణ, జీవిఐటి అప్పారావు, పిసిని రమణమ్మ, యర్రంశెట్టి బ్రహ్మాజీ, కొట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం కొనుగోలులో ప్రభుత్వంతో మిల్లర్లు భాగస్వామ్యం కావాలి

**ఏలూరు:-**రైతాంగం కోసం పెద్దమనస్సుతో మన స్ఫూర్తిగా రైస్ మిల్లర్లు పనిచేయాలి కనీస మద్దతు ధరకు కట్టుబ డి వుండాలి.. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకూడదు. వివిధ జిల్లాల రైస్ మిల్లర్ల సమావేశంలో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్..రబీ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రైస్ మిల్లర్లు మానవతా ధృక్పధంతో వ్యవహరిం చాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.మంగళవారం ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో రాష్ట్రంలోని పలు జిల్లాల రైస్ మిల్లర్ల ప్రతినిధులు, ఎగుమతి దారులతో రబీ ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఉత్పత్తులకు గిట్టుబాటు ధరకు మించి రావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి విషయంలో రైతులకు మంచిచేసేందుకు నిజాయితీగా పనిచేస్తు న్నామన్నారు .ఈ సమయంలో రబీ ధాన్యం కొనుగోలులో బాధ్యతగా పని చేస్తున్న ప్రభుత్వంతో రైస్ మిల్లర్లు కూడా భాగస్వా ములు కావా లని స్పష్టం చేశారు.అంతిమంగా రైతాంగం కోసం పెద్దమన






స్సుతో మనస్ఫూర్తిగా రైస్ మిల్లర్లు పనిచేయాలని కోరారు. ఈ విషయంలో ఎటువంటి సహకారం అవసరమైనా అందిస్తామ న్నారు క్షేత్రస్థాయి, జిల్లాలో ఉన్న ఇబ్బందులను తెలుసుకొని రైతులకు మేలు జరిగేలా చురుకుగా కనీస మద్దతు ధరకు ధాన్యం సేకరించాలని కోరారు. రానున్న వాతావరణ పరిస్థితు లు దృష్టిలో ఉంచుకొని రైతులనుంచి ధాన్యం కొనుగోలు ను ముమ్మరం చేయాలన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోను చేయ నివిధంగా ఆంధ్రప్రదేశ్ లో ధాన్యం కొనుగోలు చేశా మన్నారు. అదే విధంగా రబీ ధాన్యం కొనుగోలు విషయంలో కూడా ప్రణాళి క బద్దంగా వెళ్లాలన్నారు. గోనె సంచుల విషయం లో ఏమైనా ఇబ్బందులు ఉంటే చర్యలు తీసుకుంటామని, అవ సరమైతే ప్రత్యమ్నాయచర్యలు తీసుకుంటామన్నారు.ధాన్యం కొనుగోలు టార్గెట్ విషయంలో ఎటువంటి అపోహలకు తావివ్వరాదన్నారు. ధాన్యం కొనుగోలులో కనీస మద్దతు ధరకు కట్టుబడి వుండాలని,ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ డా. మనజీర్ జీలానీ సమూన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ గౌర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, పౌర సరఫరాల సంస్థ డిఎం శివరామమూర్తి, డిఎస్ఓ వై. ప్రతాప్ రెడ్డి, వివిధ జిల్లాలకు చెందిన రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాలలో పర్యావరణ అనుకూలమైన పరిశ్రమలు ఏర్పాటుచేస్తాం


**బుట్టాయిగూడెం:-**పరిశ్రమల ఏర్పాటుద్వారా గిరిజన ప్రాంతాలు అభివృద్ధితోపాటు గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ పులిరాముడుగూడెంలో ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించిన మంత్రి

గిరిజన ప్రాంతాలలో పర్యావరణ అనుకూలమైన పరిశ్రమలు ఏర్పాటుచేసి గిరిజనుల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. బుట్టాయిగూడెం మండలం పులిరాముడుగూడెంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ గిరిజనుల ఆర్థికభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గిరిజన ప్రాంతాలను సాధారణ ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. అందమైన అటవీ ప్రాంతంలో ఎన్నో సహజ వనరులుంటాయని, వాటిని ఉపయోగించే గిరిజన ప్రాంతంలో పర్యావరణానికి ఎటువంటి హాని కలగని రీతిలో పరిశ్రమలు ఏర్పాటుచేసి, అందు లో గిరిజనులను భాగస్వాములను చేసి వారి ఆర్థికాభి వృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుతో ఆయా ప్రాంతాలకు అభివృద్ధి చెందడంతోపాటు గిరిజన యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కలుగుతా యన్నారు. పోలవరం నియోజకవర్గంలో ఏడాదిలోగా రోడ్లు, డ్రైనేజ్, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామ



న్నారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి కూటమిప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేస్తున్నాయని, వాటితో పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతు న్నామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 27 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో 20 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజిలు నిర్మాణం చేస్తామన్నారు. పోలవరం నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ మహిళకు ఉచిత గ్యాస్ సిలండర్లు అందిస్తామని, గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కపిస్తున్నామ న్నారు.ఈ సందర్భంగా పులిరాముడుగూడెంలో త్రాగునీటి సమస్యను తెలియజేయగా గురువారం నుండి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని ఐటిడిఏ పి ఓ ను మంత్రి ఆదేశించారు. గ్రామాన్ని బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా, మే,1వ తేదీ నుండి బస్సు సర్వీస్ ను ప్రారంభిస్తామని, ప్రజలందరూ బస్సు సర్వీస్ ను వినియోగించుకోవాలన్నారు. రోడ్ల సమస్య ను మంత్రి దృష్టికి తీసుకురాగా ఏడాదిలోగా పోలవరం నియోజకవర్గంలో రోడ్లు నిర్మిస్తామన్నారు.వైద్య సౌకర్యాలపై మంత్రికి విన్నవించగా, ప్రతీ రోజు 12 గంటలకల్లా ఓ.పి . ని పూర్తిచేయాలని, గిరిజనులను మెరుగైన వైద్య సేవలందించాలని వైద్య సిబ్బందిని మంత్రి ఆదేశించారు. మలేరియా, టైఫాయిడ్ వంటి వైరల్ జ్వరాలకు సంబంధించి టెస్టింగ్ కిట్లు, మందులు పూర్తిస్థాయిలో పి .హెచ్.సి. లో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉచిత గ్యాస్ సిలండర్లను మహిళలు కోరగా, ఇంకా నమోదు కానీ మహిళల పేర్లను పరిశీలించి , సమస్యను పరిష్కరించి వెంటనే వారికి కూడా ఉచి గ్యాస్ సిలండర్లు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి అంత్యోదయ అన్న యోజన కార్డులు జారీ చేయాలనీ, గ్రామంలో లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, స్థానిక నాయకులూ కుటికలపూడి గోవిందరావు, జి. సువర్ణరాజు, ప్రభృతులు పాల్గొన్నారు.


# రాజవొమ్మంగి మండలంలో SSC ఫలితాల్లో అగ్రగామిగా నిలిచిన ఏపీ టీ డబ్ల్యూ ఆర్ స్కూల్




**రాజవొమ్మంగి:**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజ వొమ్మంగి మండలంలో రాజ వొమ్మంగి స్థానిక ఏపీ టీ డబ్ల్యూ ఆర్ పాఠశాలలో 2025 బి 26 సంవత్స రముగాను 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు పాఠశాల లో 80 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 80 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు వారిలో 77 మంది







ప్రథమ స్థానంలోనూ ఇద్దరూ ద్వితీయ స్థానంలోనూ ఒకరు తృతీయ స్థానంలోనూ ఉత్తీర్ణత సాధించినట్లుగా పాఠశాల ప్రిన్సిపాల్ వి సుబ్రహ్మణ్యం తెలిపారు వీరిలో600 మార్కులకు గాను 550 మార్కులు సాధించిన కుడుముల సబిత మండలంలో అగ్రస్థానంలో నిలిచిందని 545 మార్కులు సాధించిన చింతల రాజేశ్వరి పాఠశాలకు ద్వితీయ స్థానంలోనూ, 530 మార్కులు సాధించిన సోముల సత్యవాణి తృతీయ స్థానంలోనూ ఉన్నారు వీరికి పాఠశాల ప్రిన్సిపాల్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు


# నేర నియంత్రణలో సీసీ కెమెరాలే కీలకం- సీ.ఐ నాయక్



**దేవరపల్లి:** దేవరపల్లి: ఇటీవల దేవరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక సీసీ కెమెరాల పనితీరును సీఐ నాయక్ గోపాలపురం ఎస్ఐ సతీష్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం సీఐ నాయక్ మాట్లాడు తూ నేరాల నియంత్రణలోను ,శాంతి భద్రతల పరిరక్షణలోను ఈ కెమెరా లు కీలకపాత్ర పోషించనున్నా యని తెలిపారు. దేవరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ముఖ్యమైన కూడళ్లలోను,రద్దీగా ఉండే ప్రదేశాల్లోను ,నేరాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్న ప్రదేశాల్లోను ఈ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని,ఈ కెమెరాలు 24 గంటలు పనిచేస్తూ ప్రతి కదలికను తమలో నిక్షిప్తం చేసుకుంటాయని,అత్యధిక రిజల్యూషన్ కలిగి ఉండటంవల్ల, చిన్న పాటి వివరాలను కూడా స్పష్టంగా చూడవచ్చని తెలియజేశారు.తదుపరి ఎస్ఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ,ఈ సీసీ కెమెరాల ద్వారా మేము నిరంతరం ఆయా ప్రాంతా లను పర్యవేక్షిస్తూ ఉంటామని, ఎక్కడైనా అనుమానాస్పదంగా వ్యక్తులు సంచరిస్తున్నా లేదా ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినా తక్షణమే తగిన చర్యలు తీసుకోవ డం జరుగు తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.

# గరుడ వాహనంపై శ్రీవారి గ్రామోత్సవం.....

**భీమవరం:**శ్రీవెంకటేశ్వర స్వామి వారి 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్స వాల్లో భాగంగా బుధవారం రాత్రి గరుడోత్సవం నిర్వహించారు. భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో



ఆలయ అధ్య క్షులు కంతేటి వెంకటరాజు పర్యవేక్షణలో శ్రీవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గరుడ వాహనంలో హౌసింగ్ బోర్డు కాలనీలో ఉత్స వంగా ఊరేగించారు. వంద లాది మంది మహిళలు స్వామి వారికి హారతులు ఇచ్చారు. పారాయణ బృందం కోలాటం నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో మందిర కార్యదర్శి కుక్కల బాల, సరిపడకల రామారావు, జానపాటి మధు, పెన్నడ శ్రీను, కడలి వెంకటేశ్వరరావు, అల్లు రామారావు, కడలి ఫణి కుమార్, అల్లం రమేష్, నళిని మోహన్, ఏడిద త్రిమూర్తులు, పద్మావతి మహిళా పారాయణం బృందం పాల్గొన్నారు.

# ఎంపీపీ పాఠశాల నందు వార్షికోత్సవం..

### ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**అనంతగిరి:**అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ శివలింగపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు ప్రధానోపాధ్యాయురాలు ఫుడెల తిరుమల ఆధ్వర్యంలో వార్షికోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ రూడి శ్రీకాంత్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి కొన్ని విషయాలు వివరించారు అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటలు నిర్వహించి తర్వాత మాట్లాడుతూ బహుమతుల అందజేసారు అలాగే ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ యొక్క పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాఠశాల సహోపాధ్యాయులు ప్రధాని మహాదేవ్ పి.ఎం.సి సభ్యులు శివాజీ,సునీత,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ద

# మండలంలో పదవ తరగతి టాపర్లు వీరే...

**అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో 2025 సంవత్సర పదవ తరగతి ఫలితాలలో గుమ్మకోట బాలుర గురుకుల పాఠశాలకు చెందిన టి.భరత్ అనే విద్యార్థికు 471 మార్కులు వచ్చినట్టు ప్రిన్సిపాల్ నరసింహమూర్తి తెలిపారు. అదేవిధంగా బాలికల లో మొదటి స్థానం జీనబాడు పంచాయతీకి చెందిన పాఠశాల విద్యార్థి ని సిరగం, లలితశ్రీ కు 467 మార్కులు వచ్చినట్టు పాఠశాల హెచ్ఎం మల్లేశ్వరి తెలిపారు.ఈ ఫలితా లతో విద్యార్థి విద్యార్థినీ లకు ఏటిడబ్ల్యు వెంకట రమణ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు

# మండలంలో వైసీపీ నాయకులు ఆగడాలు

**కొయ్యూరు:** అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం చిడి పాలెం పంచాయితీ కాకర పాడు గ్రామకాపురస్తులు బీసీ కులానికి చెందిన ఆవగడ్డ ముసలి నాయుడు టిడిపి సానుభూతి పరుడు ఇతను 40 సంవత్సరాలుగా కాకరపాడు గ్రామములో నివాసం ఉంటున్నాడు మొన్న జరిగిన పీస కమిటీ ఎన్నికలకు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్నాడని ఛీడిపాలెం పంచా యతీ వైసీపీ సర్పంచ్ ఎంపీటీసీ ఇద్దరూ?. తనకు అండగా ఉన్నారని ధైర్యంతో, కొలికెల కన్న య్య కత్తి పట్టుకుని ఆవు గడ్డ ముసలినాయుడు ఉన్న తాటకు ఇల్లుని ధ్వంసం చేసి దౌర్జన్యం గా కత్తి పట్టుకొని ఇంటి పైకెక్కి కట్టి ఉన్న తాటాకులన్నీ పీకేసి నీ దిక్కున చోట చెప్పుకోమని ?.వారం రోజులలో ఇల్లు వదిలి వెళ్లిపొమ్మని లేదంటే వైయస్సార్సీపీకి అనుకూలంగా ఉండమని లేదంటే ఈ ఇంటి స్థలంలో తాటాకు ఇల్లు కట్టుకుని నివసించుటకు నీకు హక్కు లేదని హెచ్చరించారు?. నేను కూలి పని చేసుకొని జీవించే వాడినని నేను మొదటి నుంచి టీడీపీ లో కార్యకర్తగా ఉన్నానని తెలుగుదేశం పార్టీ పెద్దలు న్యాయం చేయాలనీ కోరుకుంటూన్నామన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని పూజిత

**చింతలపూడి:-**ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితలో పూజిత సాధించిన 585 మార్కులు చరిత్రలో నిలిచి పోతుందనీ చింతలపూడి విద్యాశాఖ అధికారులు రామారావు, కిరణ్ తెలిపారు.చింతలపూడిలో సుబ్బరాజు ప్రభుత్వ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 585 మార్కులు సాధించిన పూజితని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ చింతలపూడి మండలం లో ప్రభుత్వం పాఠశాలలో రికార్డు సాధించిందనీ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులు, ఉత్తమ బోధన వల్లన ఇది సాధ్యమైనట్లు తెలిపారు.ఇదే పాఠశాలలో 8 మంది కి 500 పైగా మార్కులు రావటం ఆనందగా ఉందని తెలిపారు.చింతలపూడి ప్రభుత పాఠశాల లో గత సంవత్సరం 58శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ సంవత్సరం 70 ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. దీనికి సహకరించిన చింతలపూడి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యా యులను అభినందించారు. అనంతరం సుబ్బరాజ హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు మురళి కృష్ణని ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం పూజితలను ఘనంగా సత్కరించారు.

# శంషాబాద్ లో మెగా జాబ్ మేళా



**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**యువతకు తాను ఇచ్చేది జాబు కాదు ఒక భరోసా - సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి**



**శంషాబాద్ ఏప్రిల్ 23,** రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సాతంరాయ్ రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ వేదికగా బుధవారం నాడు మెగా జాబ్ మేళా కందకట్ల సిద్ది రెడ్డి నిర్వహించారు ఈ కార్యక్రమంలో కందకట్ల సిద్దు రెడ్డి మాట్లాడుతూ... యువకులు ప్రతి ఒక్కరు ఖాళీ ఉండకుండా జాబు చేసుకోవడం ఎంతో మంచిదని, సమయాన్ని వృధా చేసుకోకుండా జాబులో చేరి ఉపాధి చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో 100 పైగా కంపెనీలకు సంబంధించిన వివిధ రకాల జాబులు ఇంటర్వ్యూల ద్వారా జాబ్ మేళా నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా 4000 నుంచి 5000 వరకు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అన్నారు. సామాజిక సేవ చేయడం నాకు ఎంతో ఇష్టమని కనుక నేను నా సొంత నిధులతో వివిధ రకాల కంపెనీలతో మాట్లాడి యువతకు ప్రోత్సహించడం నా యొక్క గమ్యమని అన్నారు యువకులకు తాను ఇచ్చేది జాబు కాదు వారి కుటుంబానికి ఒక భరోసా అని ఆయన అన్నారు రాబోయే రోజులలో సామాజిక సేవ కోసం ముందడుగులో ఉంటానని సూచించారు శంషాబాద్ కు చెందిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిద్దు రెడ్డి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, స్థానిక నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గీతంలో సిబ్బంది శ్రేయస్సు కోసం క్రీడా పోటీలు

**మూడు రోజుల పాటు అలరించనున్న బ్యాడ్మింటన్, క్యారమ్ టోర్నమెంట్లు**

**పటాన్ చెరు** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని అధ్యాపకులు, సిబ్బంది మధ్య స్నేహం, వారి శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న మూడు రోజుల బ్యాడ్మింటన్, క్యారమ్ టోర్నమెంట్ బుధవారం ప్రారంభమైంది. డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ తో కలిసి గీతం హైదరాబాద్ మహిళా సెల్ నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలలో బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్, మహిళల డబుల్స్, మిక్స్ డ్ డబుల్స్, అలాగే క్యారమ్ పురుషుల, మహిళల డబుల్స్ విభాగాలలో పోటీలున్నాయి. ఏప్రిల్ 23న ప్రారంభమైన, 25వ తేదీ (శుక్రవారం) వరకు కొనసాగే ఈ పోటీలలో వివిధ విభాగాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొంటూ, క్రీడా-జట్టు స్ఫూర్తిలను ప్రదర్శిస్తున్నారు. విజేతలను వారి ప్రతిభ, అంకితభావాన్ని గుర్తించేలా ముగింపు వేడుకలో ప్రశంసా పత్రాలను ఇచ్చి



సత్కరించనున్నారు. ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బందితో సహా పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ సహకారం, మద్దతుతో సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్



ఈ టోర్నమెంటును సమన్వయం చేస్తున్నారు. ఈ చొరవ, అధ్యాపకులు, సిబ్బంది వృత్తిపరంగా, వ్యక్తిగతంగా నిరంతరం అభివృద్ధి చెందేలా, సమ్మిళిత, శ్రేయస్సు ఆధారిత ప్రాంగణ సంస్కృతిని పెంపొందించడానికి గీతం హైదరాబాద్ నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తోంది.

# శ్రీశైల క్షేత్ర చారిత్రక సంపద పరిరక్షణకు

## చర్యలు తీసుకోండి.. ఆలయ ఈవో ఆదేశాలు

**శ్రీశైలం :** క్షేత్ర చారిత్రక సంపద పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఈవో ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు. ముఖ్యంగా క్షేత్రంలోని పలు ప్రాచీన శాసనాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పరిపాలన అంశాల పరిశీలనలో భాగంగా పలు పురాతన కట్టడాలను తెలుగు విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ఆర్.చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ఈవో పరిశీలించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ.. దివ్యక్షేత్రంగా, పవిత్ర తీర్థంగా, ఆధ్యాత్మిక కేంద్రంగా, సాంస్కృతిక, విద్య, వైద్య నిలయంగా శ్రీశైల క్షేత్రం వెలుగొందిందని చెప్పేందుకు క్షేత్ర చారిత్రకసంపద ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అందుకే క్షేత్రంలోని చారిత్రక సంపద పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ఇటీవల పునరుద్ధరించిన పంచ మఠాలను భక్తులు ఒకేసారి దర్శించేందుకు వీలుగా అన్ని మఠాలను కలుపుతూ ఏకదారిని నిర్మించే పనులను ప్రారంభించేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. విభూతి మఠం ముందు భాగంలో గల ప్రాచీన మెట్ల మార్గానికి మరమ్మతులు చేసి, ఆ మార్గాన్ని పునరుద్ధరించేందుకు కూడా చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ప్రాచీన రాతి విగ్రహాలను తగువిధంగా పరిరక్షించాలని సూచించారు. పంచ మఠాల ప్రాశస్త్యం తెలిసే విధంగా క్షేత్ర పరిధిలో అక్కడక్కడ సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్, శ్రీశైలప్రభ విభాగాన్ని ఆదేశించారు. శ్రీశైల క్షేత్ర చారిత్రక సంపద పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను



ఈవో ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు. ముఖ్యంగా క్షేత్రంలోని పలు ప్రాచీన శాసనాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పరిపాలన అంశాల పరిశీలనలో భాగంగా పలు పురాతన కట్టడాలను తెలుగు విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ఆర్.చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ఈవో పరిశీలించారు. రుద్రాక్ష మఠం, విభూతి మఠ సమీపంలో పురాతన చిత్ర లిపి ఉన్నట్లుగా చరిత్రకారులు గుర్తించారని ఈవో తెలిపారు. ఈ మఠాల సమీపంలో బండపరుపుపై ( షీట్స్) ఈ చిత్ర లిపిని గుర్తించారని పేర్కొన్నారు. ఈ లిపి ప్రస్తుత వ్యవహార ఆంగ్ల శకానికి చాలా పూర్వకాలం నాటివని పలువురు చరిత్రకారులు భావిస్తున్నారని చెప్పారు. చరిత్ర నిపుణుల సహకారంతో ఈ చిత్ర లిపి విశ్లేషణకు చర్యలు చేపడతామని అన్నారు. ఇందుకుగాను చరిత్ర, శాసన పరిశోధకుల సలహాలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దేవస్థానానికి సంబంధించిన అన్ని ఉద్యానవనాలలో కూడా మరింతగా బిల్వం, కదంబం, ఉసిరి మొదలైన దేవతా వృక్షాలను నాటాలని సూచించారు. సందర్శకులలో అవగాహన కలిగేందుకు ఆయా ఉద్యానవనాల్లో చెట్ల వద్ద వాటి సాధారణ నామం, శాస్త్రీయ నామం తెలిసే విధంగా నామ ఫలకాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# పహల్గాం మృతులకు కొవ్వొత్తుల నివాళి



**ఏలూరు జిల్లా ఏప్రిల్ 23.:**
కుక్కునూ రు మండలకేంద్రంలోపహాల్గంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన 27 మంది ప్రయాణికుల ఆత్మకు శాంతి కలగాలని కూటమి నాయకులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. టిడిపి, జనసేన మండల అధ్య క్షులు నాగేశ్వరరావు,యుగంధర్, ఉపసర్పంచ్ పిచ్చుకరాజు, బిజెపి మండల కోశాధికారి లక్ష్మణాచార్యులు మాట్లాడుతూ ఉగ్రవాదుల దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నాయకులు మంత్రి గోపాలకృష్ణ,నరేంద్ర రాజు,నరేశ్, హరిబాబు, రాము, సీతారామయ్య,రమణరాజు తదితరులు ఉన్నారు

# భవన నిర్మాణ సంఘం రాష్ట్ర కమిటీకి బాధ్యతలు ఎన్నికైన



**నర్ర గిరి, అన్నెపు ప్రభు**



**రాజ్యపాలన శంషాబాద్ ఏప్రిల్ 23, :** భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీకి ఎన్నికైన శంషాబాద్ సీపీఐ కార్యదర్శి నర్రగిరి, అన్నెపు ప్రభులను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. శంషాబాద్ లో రెండు రోజులుగా జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల లో శంషాబాద్ కు చెందిన నర్రాగిరి అన్నపు ప్రభులను రాష్ట్ర కమిటీ సభ్యులుగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసిందని ఆసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు విలేకరుల సమావేశంలో తెలిపారు. వారిద్దరిని రాష్ట్ర నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ... సీపీఐ సీఐటీయూ అగ్ర నాయకత్వం నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతను శాయశక్తుల సద్వినియోగం చేస్తానని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని ఆయన అన్నారు కార్మిక సంఘానికి కార్మికులు కలిసికట్టుగా పనిచేసి సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కేటాయింపులో

## ప్రభుత్వం విఫలం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, ఏప్రిల్ 23 :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేటాయింపులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేనందున మర్రి రాజశేఖర్ రెడ్డి చెట్టు కింద కూర్చుని ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో మల్కాజ్‌గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వద్ద చెట్టు కింద టేబుల్ కుర్చీ వేసుకొని ప్రజలు ఇచ్చే అర్జీలను ప్రజా సమస్యలను తెలుసుకున్నానని అన్నారు. సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేటాయింపులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేనందున మర్రి రాజశేఖర్ రెడ్డి చెట్టు కింద కూర్చుని ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో వారి అర్జీలను తెలుసుకుంటూ



ఇందులో ముఖ్యంగా ప్రజా పాలనలో ప్రభుత్వం ఇచ్చిన హామీ గ్యాస్ సబ్సిడీ , 200 యూనిట్లలోపు కరెంటు బిల్లు సబ్సిడీ నెరవేరకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. వికలాంగులకు సదరం సర్టిఫికెట్ అందించడం, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్కీముల ద్వారా వికలాంగులు ఇబ్బందులు ఎదుర్కోవడం, అర్హులైన పేదలకు పెన్షన్లు అందకపోవడం, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు రావడంలేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడు వస్తాయని, రాజీవ్ యువ వికాస్ పథకాలు ఎప్పుడు అందుతాయని ప్రజలు అడుగుతున్నారని మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అధికారుల దృష్టికి తీసుకెళ్తే దాటవేత ధోరణిలో సమాధానాలు చెబుతున్నారని, ముఖ్యంగా కేసీఆర్ ప్రభుత్వంలో దాదాపు అన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నిర్మించి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించేందుకు ఎమ్మెల్యేని కలిసి విన్నవించుకునేందుకు ఏర్పాటు చేశారని అన్నారు. కానీ మల్కాజిగిరి నియోజకవర్గంలో ఇంత వరకు క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో కలెక్టర్ దృష్టికి, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు, అక్కడి అడిషనల్ కమిషనర్ (ఎస్టేట్స్), జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌కు తెలియజేయాలని తిప్పుతున్నారు తప్ప పనులు మాత్రం చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకి ప్రభుత్వ వ్యక్తిగత సహాయకున్ని కేటాయించాలని అసెంబ్లీ సెక్రటరీ, జీఏడీ, అధికారులకు తెలియజేసిన స్పందన లేకపోవడంతో మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు చెట్టు కింద కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే ఆ సర్కిల్ కార్యాలయంలో అవసరమైతే కలెక్టర్ కార్యాలయం సమీపంలో కూర్చొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

# ధాన్యం తూకంలో మోసం.. రైతుల ఆందోళన



**కట్టంగూర్, ఏప్రిల్ 23 :** నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని ఈదులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో తేడా వచ్చిందని బుధవారం రైతులు ఆందోళన నిర్వహించారు. కొనుగోలు కేంద్రంలో మూడు కంప్యూటర్ కాంటాలు ఉండగా అందులోని ఒక కాంటాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం బస్తా 40 కేజీల 700 గ్రాముల ఉండాల్సి ఉండగా అదే బస్తాను గ్రామంలోని మరో కంప్యూటర్ కాంటాలో తూకం వేయగా 41 కేజీల 500 గ్రాములుగా చూపించింది. దాంతో రైతులు కొనుగోలు కేంద్రంలో ఆందోళన చేపట్టారు. క్వింటాలుకు రెండున్నర కేజీల వరకు అదనంగా తూకం వేయడంతో తీవ్రంగా నష్టపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తూకంలో జరిగిన మోసంపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న సీసీ శంకర్ కొనుగోలు కేంద్రానికి వచ్చి కాంటా వెయిట్ సరి చేస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. నిరసన కార్యక్రమంలో గుడుగుంట్ల వెంకన్న, తవిటి నాగార్జున, బీసం లింగయ్య, నార్ల సత్యనారాయణ, నిమ్మనగోటి వెంకన్న, బెల్లి శేఖర్ పాల్గొన్నారు.

# డాక్టర్ సంగీతకు విలియం షేక్స్పియర్ అవార్డు 2025 ప్రధానం

**అబిడ్స్, ఏప్రిల్ 23:** విలియం షేక్స్పియర్ రచనలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా చదువుతారని, విశ్లేషిస్తారని ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ మాజీ అధిపతి ప్రొఫెసర్ ఏ కరుణాకర్ అన్నారు. బుధవారం ప్రపంచ ఆంగ్ల భాష దినోత్సవం, విలియం షేక్స్పియర్ జయంతిని పురస్కరించుకొని కింగ్ కోఠిలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కళాశాల ఆడిటోరియంలో వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విలియం షేక్స్పియర్ రచనలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా చదువుతారని, విశ్లేషిస్తారని ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ మాజీ అధిపతి ప్రొఫెసర్ ఏ కరుణాకర్ అన్నారు. బుధవారం ప్రపంచ ఆంగ్ల భాష దినోత్సవం, విలియం షేక్స్పియర్ జయంతిని పురస్కరించుకొని కింగ్ కోఠిలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కళాశాల ఆడిటోరియంలో వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. షేక్స్పియర్ ఒక ఆంగ్ల నాటక రచయిత, కవి , నటుడు అతను ఆంగ్ల భాషలో గొప్ప రచయితగా, ప్రపంచంలోని




ప్రముఖ నాటక రచయితగా విస్తృతంగా పరి గణించబడ్డాడని ఏ.కరుణాకర్ అన్నారు. వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కె రామ్ గోపాల్ రెడ్డి గత 25 సంవత్సరాలుగా ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం ఉచిత సేవలందిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త, ఆంగ్లభాషాధిపతి, సాహితివేత్తగా సేవ లందిస్తున్న డాక్టర్ ఎం సంగీతను ఈ ఏడాది విలియం షేక్స్పియర్ ఎక్సలెన్సీ అవార్డు 2025 ను ముఖ్య అతిథి శాలువా, జ్ఞాపిక, పూలమాల, ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించి అవార్డును ప్రదానం చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు వివాహ వార్షికోత్సవం సందర్భంగా

### లక్ష్మీదేవి పల్లి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 23.** కెసిఆర్ దంపతులను భగవంతుడు నిండు నూరేళ్లు ఆయుష్షు కల్పిస్తూ భగవంతుని దివ్య ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ గౌ శ్రీ వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో లక్ష్మీదేవిపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది..ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఉర్దుఘర్ ఛైర్మెన్ అన్వర్ పాషా, ఆత్మ కమిటి డైరెక్టర్ శేషాద్రి వినోద్, సర్పంచ్ తాడూరి రజాక్, మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, బిఆర్ఎస్ నాయకులు కనకరాజు, కోళ్ల మోహన్, టీ ట్రైప్స్ మునీర్ బాయ్, రాజవరపు మురళి, బద్రు, బాలు, రాధాకృష్ణ, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శీను, చిర్ర వెంకన్న, శ్రీకాంత్ నాయక్, పెంచాల సంపత్, బాలకృష్ణ, సురేష్, లావుడియా వెంకటేష్, తరాల దాము, కొంపల్లి వెంకన్న, పూర్ణాచారి, లావుడ్య ప్రసాద్, హెూలీతండ రాజు, ఎదురుగడ్డ సురేష్, మెరుపు రమేష్, మెకానిక్ గోనె సురేష్, శ్రీను మెకానిక్, పొగాకు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ రాగా స్కూల్ లో వార్షిక పరీక్షల ఫలితాల సందడి





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 23.** స్థానిక కొత్తగూడెం మేదర బస్తి మున్సిపాలిటీ లోని శ్రీ రాగా స్కూల్లో 2024- 25 సంవత్సరము నకు గాను వార్షిక పరీక్షల ఫలితాలు ప్రకటించారు.ఈ ఫలితాలు నర్సరీ నుండి 9వ తరగతి వరకు ప్రకటించారు. ఈ విద్యా సంవత్సరం స్కూల్లో నిర్వహించిన యాక్టివిటీస్ స్కిల్స్ లో అనగా 1.స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2.కల్చరల్ ఈవెంట్స్ 3.ఇంగ్లీష్ లో స్పోకెన్ స్కిల్స్ 4.వేదిక్ మాథ్స్ 5. సైన్ అండ్ టెక్నాలజీ 6. ఐఐటి గ్రాండ్ టెస్ట్ 7.జి కే గ్రాండ్ టెస్ట్8. ఫుడ్ పేస్ట్ 9. బెస్ట్ టీచర్ అవార్డ్ ఇలా వివిధ రకాల యాక్టివిటీస్ లో విద్యార్థులు సామర్థ్యాన్ని అభివృద్ధి చేసి ఆక్టివిటీస్ లో గెలుపొందిన విద్యార్థులకు ఈరోజు మెమొంటోలు గోల్డ్ మెడల్స్ ఐఐటి మెరిట్ సర్టిఫికెట్ అతిథుల చేతుల మీదుగా అందించడం జరిగింది. విద్యార్థులు తల్లి దండ్రులు మరియు ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా ఈ ఫలితాల సంబరాన్ని ఆస్వాదించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ మల్లారపు వరప్రసాద్ మరియు డైరెక్టర్ మల్లారపు కవిత లు హాజరైనారు వరప్రసాద్ మాట్లాడుతూ అలుపెరుగని 20 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో మండలం జిల్లా రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ఎన్నెన్నో విజయాలతో విజయం వైపు దూసుకెళ్తూ ఎంతోమంది విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేస్తుంది మా శ్రీ రాగ స్కూల్ అని అన్నారు డైరెక్టర్ కవిత మాట్లాడుతూ శ్రీరాగా లో చదువుకున్న విద్యార్థులే భవిష్యత్తులో మంచి పొజిషన్ తో ఏదో ఒక సందర్భంలో శ్రీ రాగా కు ముఖ్యఅతిథిగా రావాలన్నదే మా కోరిక అని అన్నార.వచ్చేవిధ్యా సంవత్సరం(2025-26) కు కూడా అత్యధిక సంఖ్యలో విద్యార్థులు శ్రీ రాగా స్కూల్లో జాయిన్ అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సర్వే సర్వేశ్వర రావు రాంసింగ్, కౌసర్, నాగమణి, గాయత్రి, అనూష, శోభ రాణి, అయినవి అన్నపూర్ణ హైందవి మహేశ్వరి కవిత జ్యోతిక, హారిక మరియు పేరెంట్స్ హాజరైనారు.

# తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ గని మేనేజర్ బెజ్జంకి రాజేశ్వర్ రావు గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది.

### టి బి జి కే ఎస్ దశల వారి పోరాటం లో భాగంగా ఈరోజు 23వ తారీఖున





**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 23.** గని మేనేజర్లకు డిపార్ట్మెంట్ హెడ్ లకు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసానా వీరభద్రం, కొత్తగూడ%శీ% ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య టీబీజీకేఎస్ యూనియన్ కార్మిక నాయకులు 1)సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన భోగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరచడం2)సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు 3)సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దు 4)సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయుట గురించి 5)రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలి, వంటి డిమాండ్లతో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ యూనియన్ సెంట్రల్ సభ్యులు బూర్గుల రవికుమార్ ఫిట్ సెక్రటరీలు జిఎస్ శ్రీనివాస్, పిచ్చయ్య ఆంజనేయులు, , బ్రాంచ్ సెక్రటరీలు ఈశ్వర్, అశోక్, తిరుపతయ్య, రామకృష్ణ, అనిల్, ఉపేందర్, రమేష్ కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన వేములవాడ శాత్రాజుపల్లి గురుకుల మహిళా డిగ్రీ కళాశాల




**రాజన్న సిరిసిల్ల ( ఏప్రిల్ 23)** వేములవాడ మండలం శాత్రాజుపల్లిలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. కె. లావణ్య గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఆమె మాట్లాడుతూ,పుస్తకం అనేది మానవ జీవితంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పుస్తకాలు మనకు విజ్ఞానాన్ని అందిస్తాయి. మనం చూడలేని ప్రపంచాలను పరిచయం చేస్తాయి. ఒక మంచి పుస్తకం మన ఆలోచనలను, మన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దగలదు. అందుకే ప్రతి రోజు కొంత సమయాన్ని పుస్తకాల కోసం కేటాయించాలి. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ చదవాలని అలవాటు చేసుకోవాలి. ఎందుకంటే ఒక మంచి పుస్తకం మనకు మంచి మిత్రుడిలా ఉంటుందని అందుకే కళాశాల లో రీడింగ్ క్లబ్ ఏర్పాటు చేయడంలో ముఖ్య ఉద్దేశ్యం ఇదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పుస్తక పఠన ప్రాధాన్యాన్ని పాటలు, కవితలు, ఉపన్యాసాల రూపంలో అందరికీ తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి. సుమలత, లైబ్రేరియన్ డా. జి. శ్రీలత, అకాడమిక్ కో ఆర్డినేటర్ సి.హెచ్. నిర్మల హృదయ, స్టాఫ్ సెక్రటరీ జి. రజిని,అధ్యాపక బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.


# చింతల పల్లెలో ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం.



### ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 24** తంగళ్ళపల్లి మండలం చింతలపల్లి గ్రామంలో పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ నేతలు. తంగళ్ళపల్లి మండలం చింతలపల్లె గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య కన్నుల పండుగగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం గ్రామస్తులు ఘనంగా నిర్వహిం చారు. పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావ్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, మాజీ సర్పంచ్ వలకొండ వేణుగోపాలరావు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సిద్దన్న,సాయి రావు,ప్రశాంత్ యాదవ్, లచ్చయ్య, గ్రామస్తులు తదితరులున్నారు.

# స్నేహితుల ప్రోద్బలంతో ఈతకు వెళ్లొద్దు : ఎస్సై రఘుపతి



**రాయపోల్, ఏప్రిల్ 23 :** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటి ంచిన విషయం తెలిసిందే. ఈ సందర్భ ంగా విద్యార్థులు చల్లదనం కోసం చుట్టుప క్కల ఉండే కుంటలు, చెరువుల వద్దకు వెళ్లొద్దని రాయపోల్ ఎస్సై రఘుపతి సూచి ంచారు. స్నేహితుల ప్రోద్బలంతో ఈతకు వెళ్లడం లాంటివి చేసి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని ఎస్సై రఘుపతి పేర్కొ న్నారు.ఈ విషయమై ఆయన మాట్లాడు తూ.. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. చెరువులు, కుంటల వద్దకు ఎటువంటి రక్షణ సదుపాయాలు లేకుండా వెళ్లనీయొద్దని తల్లిదండ్రులకు నిర్దేశించారు. విద్యార్థులు చల్లదనం కోసం చుట్టుపక్కల ఉండే కుంటలు, చెరువుల వద్దకు వెళ్లొద్దని రాయపోల్ ఎస్సై రఘుపతి సూచించారు.స్నేహితుల ప్రోద్బలంతో ఈతకు వెళ్లడం లాంటివి చేసి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు.సరైన ఈత రాకుంటే నీళ్లలో మునిగిపోయి చనిపోయే ప్రమాదం ఉందని.. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై రఘుపతి సూచించారు.

# గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు జరపాలి


### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 23.** కొత్తగూడెం చుంచుపల్లి ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే ఉత్సవాలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన చుంచుపల్లి సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, పేద ప్రజల పక్షాన నిల్చున్నది ఎర్రజెండానేనని, వారికి అనేక హక్కులు, సౌకర్యాలు సాదించి పెట్టింది ఎర్రజెండానేనని అన్నారు. కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక ఏఐటీయూసీ, సిపిఐ పోరాటం ఉందని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం సాధించి పెట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశామని, భవిషత్తులో మరింత అభి వృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలని, హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతోందని దీని గ్రామీణ కార్మికులు, ప్రజలు వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల్లో కలసిరావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో, కార్మిక క్షేత్రాల్లో జెండావిష్కరణలు జరపాలని, సదస్సులు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దీటి లక్ష్మీపతి, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, కంటెం శ్రీనివాసరావు, మాడే రాంప్రసాద్, కంటెం సత్యనారాయణ, దారా శ్రీనివాస్, కోడి లింగయ్య, మాధవరావు, రమణయ్య, లక్ష్మయ్య, రాధాకృష్ణ, దేవరగట్ల రాంబాబు, సాగర్, సత్తిబాబు, రాజు, మిర్యాల రాము పాల్గొన్నారు.

# పెహల్గాం ఉగ్రదాడిని కండిస్తున్నాం

### ఉగ్రమూలాలను అంతం చేస్తేనే దేశానికి, పౌరులకు రక్షణ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 23.** కొత్తగూడెం పెహల్గాం లో పౌరసమాజంపై ఉగ్రవాదుల దాడి అమానుశమని, ఈ దాడిని, హత్యాకాండను కండిస్తున్నామని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సబీర్ పాషా అన్నారు. పెహెల్గం ఉగ్రదాడిపై వారు స్పందిస్తూ ఈ విధమైన దాడులు హత్యాకాండ, హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవటం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, ఉగ్రవాదాన్ని తుద ముట్టించి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఉగ్రము మూలాలను అంతం చేస్తేనే దేశానికి దేశ పౌరులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. దేశ ప్రజల ప్రాణబద్రతకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. అమాయక ప్రజలను చంపడం ద్వారా ఉగ్రవాదులు సాధించేది ఏంటని ప్రశ్నించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి వారు సంతాపం ప్రకటించారు, గాయపడినవారుత్వరగాకోలుకోవాలనిఆకాంక్షించారు

# జిల్లా పోలీస్ కార్యాలయం మరియు పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే సిబ్బంది కి హెల్మెట్ లు అందించిన : ఎస్ పి

### పోలీస్ అధికారుల,సిబ్బంది సంక్షేమనికి అధికప్రాధాన్యత.స్వీయ రక్షణ కోసం ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి.



**రాజన్న సిరిసిల్ల** బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే సిబ్బంది కి హెల్మెట్ అందజేషిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్,ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ నిత్యం విధులలో బిజీగా ఉండే పోలీస్ అధికారుల,సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని,విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని,అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని డ్యూటీలు నిర్వహించే సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.స్వీయ రక్షణ కోసం ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు.ఎస్పీ గారి వెంట సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, గ్రిహుమ్ హౌసింగ్ ఫైనాన్స్ యాజమాన్యం , సిబ్బంది ఉన్నారు.

# పాల్వంచలో ప్రభుత్వ ఆసుపత్రిలో మొదలైన నూతన వైద్య సదుపాయాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 23.** పాల్వంచ ప్రభుత్వ ఆసు పత్రిలో నూతనంగా మంజూరైన అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. కొత్తగా చెవి, ముక్కు, గొంతు, దంత, కంటి మరియు ఎముకలు కీళ్ళ విభాగాలలో ఓపిడి మరియు సర్జరీ కి సంబంధించిన పరికరాలు ఇటీవలే స్థానిక ఎం.ఎల్.ఏ గారి చేతుల మీదుగా ప్రారంభించబడి అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స కానీ మరే ఇతర విరిగిన ఎముకలు మరియు కీళ్ళ కు సంబంధించిన శస్త్రచికిత్స చేయబడును. అలాగే కంటికి సంబంధించిన పూర్తి స్థాయి ఓపీ చూడబడును మరియు అన్ని రకాల వైద్య పరీక్షలు ,చెవి, ముక్కు, గొంతు సంబంధించిన ఓపీ మరియు గొంతు, ముక్కు సంబంధించిన ఆపరేషన్లు దంత విభాగానికి సంబంధించిన అన్ని రకాల ఆపరేషన్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రియాంక క్షేమం.. ఇంటికి పయనం



**తంగళ్ళపల్లి ఏప్రిల్ 23** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి మంత్రి ప్రియాంక క్షేమంగా ఉన్నారు. కడప జిల్లాలో ఆమెను గుర్తించిన కుటుంబ సభ్యులు ఆమెను తీసుకొని స్వగ్రామానికి బయలుదేరారు. ఈరోజు రాత్రి లేదా రేపు ఉదయం జిల్లాకు చేరుకోనున్నారు.

# సన్‌రైజర్స్‌కు లాస్ట్ చాన్స్.. దుమ్మురేపుతారా దొరికిపోతారా



సన్‌రైజర్స్: అభిషేక్ శర్మ మళ్లీ టచ్‌లోకి వచ్చాడు. క్లాసెన్, హెడ్ కూడా ఫర్వాలేదనిపిస్తున్నారు. వీళ్లు పూర్తి ఫామ్‌ను అందుకుంటే టీమ్‌కు తిరుగుండదు. బౌలింగ్‌లో కెప్టెన్ కమిన్స్ కాక మీదున్నాడు. లాస్ట్ మ్యాచ్‌లో అతడు 3 వికెట్లు పడగొట్టాడు. ఎషాన్ మలింగ, హర్షల్ పటేల్ కూడా అవసరమైనప్పుడు బ్రేక్‌త్రూలు అందిస్తున్నారు.ముంబై: బ్యాటింగ్ యూనిట్ ఫుల్ స్ట్రాంగ్‌గా ఉంది. రికల్టన్, రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, నమన్ ధీర్, హార్దిక్ పాండ్యా.. ఇలా అంతా మంచి ఫామ్‌లో ఉన్నారు. బౌలింగ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా ఎప్పటిలాగే అదరగొడుతున్నాడు. మిచెల్ శాంట్నర్, దీపక్ చాహర్ కూడా అడపాదడపా రాణిస్తున్నారు. కెప్టెన్ పాండ్యా పర్ఫెక్ట్ స్ట్రాటజీతో టీమ్‌ను సక్సెస్‌ఫుల్‌గా నడిపిస్తున్నాడు.బలహీనతలుజిసన్‌రైజర్స్: ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి వైఫల్యం ఆరెంజ్ ఆర్మీని తెగ ఇబ్బంది పెడుతోంది. హెడ్, క్లాసెన్ ఆశించినంత వేగంగా పరుగులు చేయడం లేదు. బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌పై ఎస్‌ఆర్‌హెచ్ బ్యాటర్లు బోల్తా పడుతున్నారు. బౌలింగ్‌లో మహ్మద్ షమి, జీషన్ అన్సారీ వికెట్లు తీయలేక, పరుగులు లీక్ చేస్తూ టీమ్‌కు భారంగా మారారు.ముంబై: రికల్టన్ మంచి స్టార్ట్ అందిస్తున్నా వాటిని భారీ స్కోర్లుగా మలచలేకపోతున్నాడు. ఫామ్‌లోకి వచ్చిన రోహిత్.. దాన్ని ఎంతవరకు కంటిన్యూ చేస్తాడో చూడాలి. విల్ జాక్స్ బంతితో రాణిస్తున్నా బ్యాట్‌తో మెరవాల్సిన అవసరం ఉంది. బౌలింగ్‌లో అశ్వనీ కుమార్ భారీగా పరుగులు సమర్పించుకుంటున్నాడు.గత రికార్డులుఈ రెండు టీమ్స్ ఇప్పటివరకు 24 మ్యాచుల్లో తలపడ్డాయి. ఇందులో 10 మ్యాచుల్లో సన్‌రైజర్స్, 14 మ్యాచుల్లో ముంబై విజయం సాధించాయి.విన్నింగ్ ప్రిడిక్షన్‌బ్యాటర్ల ఫామ్, బౌలింగ్ పవర్, గత రికార్డులు, టీమ్ బ్యాలెన్స్.. ఇలా అన్నింటా సన్‌రైజర్స్ కంటే ముంబై పటిష్టంగా ఉంది. కాబట్టి ఇవాళ్టి పోరులో హార్దిక్ సేన విజయం ఖాయం.

# పహల్గామ్ ఉగ్రదాడి.. నా గుండె ముక్కలైంది..

## రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ



జమ్ముకాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడితో యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైంది. ఈ దాడిలో 28 మందికి పైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. భారత్ లోని అన్ని రాజకీయ పార్టీలు, అంతర్జాతీయ సమాజం ఏకమై ఈ ఉగ్రదాడికి వ్యతిరేకంగా గళం విప్పాయి. ఈ ఘటనపై పలువురు భారత క్రికెటర్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ దాడి చేసిన వారికి తగిన బుద్ధి చెప్పాలంటూ డిమాండ్ చేశారు.పహల్గామ్ దాడిని ఖండిస్తూ, మృతులకు సంతాపం తెలిపేందుకు యావత్ క్రికెట్ ప్రపంచం ఏకతాటిపైకి వచ్చింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకం కావాలని క్రికెటర్లు సందేశం ఇచ్చారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్ మన్ గిల్, గౌతమ్ గంభీర్, పార్థివ్ పటేల్, ఆకాశ్ చోప్రా, మనోజ్ తివారీ, యువరాజ్ సింగ్, ఇషాంత్ శర్మ, ఇర్ఫాన్ పఠాన్, సురేశ్ రైనా సహా పలువురు క్రికెటర్లు దాడిని ఖండించారు.పహల్గామ్ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని విరాట్ కోహ్లీ అన్నాడు. అమాయకులపై దాడులు చేశారని పేర్కొంటూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. "మృతుల కుటుంబాలకు శాంతి, మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. ఈ క్రూరమైన చర్యకు తగిన న్యాయం జరగాలని" కోహ్లీ అన్నాడు. ఉగ్రదాడి వెనుక ఉన్న వారికి భారత్ ధీటైన సమాధానం ఇస్తుందని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అన్నారు. ఉగ్రవాదానికి ధీటుగా బదులివ్వాలని హర్భజన్ సింగ్ డిమాండ్ చేశారు. భారత్ లో ఉగ్రవాదానికి తావులేదని శుభ్ మన్ గిల్ అన్నాడు. "పహల్గామ్ లో జరిగిన దాడి గురించి విని గుండె తరుక్కుపోయింది. బాధితులు, వారి కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నాను" అంటూ గిల్ సోషల్ మీడియాలో వేదికగా స్పందించారు. పహల్గామ్ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, ఇలాంటి హింసకు వ్యతిరేకంగా మనం ఏకం కావాలని ఇషాంత్ శర్మ అన్నాడు. పహల్గామ్ లో జరిగిన ఘటన భరించలేనిది, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని మనోజ్ తివారీ అన్నారు. పహల్గామ్ లో దోషులకు కచ్చితంగా శిక్ష పడుతుందనీ, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని పార్థివ్ పటేల్ అన్నారు. పర్యాటకులపై జరిగిన దాడి తనను తీవ్రంగా కలచివేసిందని, ఈ కష్ట సమయాన్ని అధిగమించే శక్తి బాధిత కుటుంబాలకు కలగాలని ప్రార్థిస్తున్నట్లు యువరాజ్ సింగ్ తెలిపాడు. అదే సమయంలో పహల్గామ్ లో జరిగిన ఘటన చాలా భయానకంగా, బాధాకరంగా ఉందని ఆకాశ్ చోప్రా అన్నారు. మృతులకు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధ్యులను, వారి మద్దతుదారులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడిలో సురేశ్ రైనా పాకిస్థాన్ గురించి నేరుగా ప్రస్తావించాడు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఈ పిరికిపంద దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని, ఉగ్రవాదంపై పోరులో భారత సైన్యం, జమ్ముకశ్మీర్ పోలీసులు, పారామిలటరీ దళాలతో కలిసి పనిచేస్తున్నానని రైనా తెలిపారు. తప్పకుండా న్యాయం జరుగుతుందని అన్నారు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ స్పందిస్తూ తన గుండె పగిలిపోయిందని సందేశాన్ని ఇస్తూ పగిలిన హార్ట్ ఎమోజీని షేర్ చేశారు. కాగా, కాశ్మీర్ ఉగ్రదాడి ఘటనపై భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఉగ్రవాదుల కోసం వేటను మొదలుపెట్టింది.

# నల్ల బ్యాండ్‌లు ధరించనున్న ప్లేయర్లు..



కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడిలో 28 మందికి పైగ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. డజన్ల మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్రమంలోనే బాధితులకు నివాళిగా సన్‌రైజర్స్ హైదరాబాద్ – ముంబై ఇండియన్స్ మధ్య జరిగే ఐపీఎల్ 2025 మ్యాచ్‌లో ఎలాంటి సంబరాలు చేయకూడదని భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ) నిర్ణయం తీసుకుంది.దీనిలో భాగంగా బుధవారం (ఏప్రిల్ 23న) ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్ బాధితులకు గౌరవ సూచకంగా, సానుభూతిని తెలుపుతూ ఎటువంటి బాణసంచా కాల్చరు. అలాగే, చీర్లీడర్లు లేకుండా మ్యాచ్ జరగనుంది.మంగళవారం మధ్యాహ్నం ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన కాశ్మీర్ లోని పహల్గామ్‌లోని బైసరన్ పచ్చిక బయళ్ల సమీపంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఆకస్మిక దాడిలో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారని రిపోర్టులు పేర్కొంటున్నాయి. 2019 పుల్వామా సంఘటన తర్వాత కాశ్మీర్‌లో జరిగిన అత్యంత ఘోరమైన దాడి ఇది.కాశ్మీర్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థం ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీల ఆటగాళ్లతో పాటు మ్యాచ్ అధికారులు, అంపైర్లు ఆట సమయంలో చేతికి నల్లటి బ్యాండ్‌లు ధరిస్తారు.అంతేకాకుండా, మ్యాచ్ ప్రారంభమయ్యే ముందు ఒక నిమిషం పాటు మౌనం పాటించి, ఈ విషాదాన్ని గుర్తుచేసుకుని, మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తూ నివాళులు అర్పిస్తారు..భారత క్రికెట్ ప్రపంచానికి చెందిన పలువురు ప్రముఖులు సోషల్ మీడియాలో తమ బాధను, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలిపారు.భారత మాజీ పేసర్ ఆర్పీ సింగ్ ఎక్స్ వేదికగా "పహల్గామ్ ఉగ్రవాద దాడి తీవ్ర దుఃఖాన్ని కలిగించింది. బాధితుల కుటుంబాలకు సానుభూతి. ఈ అర్థరహిత హింసాత్మక చర్యను ఖండిస్తున్నాను. ఈ క్లిష్ట సమయాల్లో ఐక్యత, మద్దతుతో మనం బలంగా నిలబడాలి అని పేర్కొన్నారు.విరాట్ కోహ్లీ దీనిపై స్పందిస్తూ విచారం వ్యక్తం చేస్తూ బాధితులకు న్యాయం చేయాలన్నారు. "పహల్గామ్‌లో అమాయక ప్రజలపై జరిగిన దారుణమైన దాడి తీవ్ర విచారం కలిగించింది. బాధితుల కుటుంబాలకు అండగా నిలబడాలి. ప్రాణాలు కోల్పోయిన వారందరి కుటుంబాలకు శాంతి, బలం చేకూర్చాలనీ, ఈ క్రూరమైన చర్యకు న్యాయం జరగాలని ప్రార్థిస్తున్నాను" అని కోహ్లీ పేర్కొన్నాడు. అలాగే, టీమిండియా మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి కూడా స్పందించారు. ఇది పిరికి చర్యగా అభివర్ణించారు. ప్రస్తుతం ఐపీఎల్ లో 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్న కృనాల్ పాండ్యా దాడితో తన గుండె ముక్కలైందని పేర్కొన్నాడు. బాధితులకు అండగా నిలబడతామని చెప్పాడు.

# ఐపీఎల్ 18వ సీజన్ లో ఏప్రిల్ 22న ఢిల్లీ క్యాపిటల్స్



లక్నో ఘోర పరాజయం చవిచూసింది. ఈ ఓటమికి కారణం ఎవరు? పంత్ ఆలస్యంగా బ్యాటింగ్ కి రావడమా? లేక %బూ+% వ్యూహంలో లోపమా కెప్టెన్, మెంటార్ మధ్య వాగ్వాదం ఎందుకొచ్చింది? ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ ముందుగా బ్యాటింగ్ చేసింది. 12వ ఓవర్లో నికోలస్ పూరన్ ఔటయ్యాక, స్కోరు 2 వికెట్లకు 99 పరుగులు. అందరూ పంత్ బ్యాటింగ్ కి వస్తాడని భావించారు. కానీ అబ్దుల్ సమద్, ఆ తర్వాత డేవిడ్ మిల్లర్, ఆయూష్ బడోనీలు వచ్చి త్వరగా ఔటయ్యారు.రిషబ్ పంత్ 7వ స్థానంలో బ్యాటింగ్ కు వచ్చాడు. కేవలం 2 బంతులు మిగిలి ఉండగా బ్యాటింగ్ కి వచ్చాడు. రివర్స్ ల్యాప్ ఆడబోయి ఔటయ్యాడు. దీంతో 20 ఓవర్లలో 6 వికెట్లకు 159 పరుగులు మాత్రమే చేసింది. ఔటయ్యాక పంత్ కోపంగా పెవిలియన్ కి వెళ్ళాడు. డగౌట్ లో జహీర్ ఖాన్ తో మాట్లాడుతూ కనిపించాడు. పంత్ బ్యాటింగ్ గురించే చర్చ జరిగిందని, తనని ముందుగా బ్యాటింగ్ కి పంపమని చెప్పానని పంత్ అంటున్నాడని సురేష్ రైనా కామెంట్రీలో అన్నాడు. సోషల్ మీడియాలో కూడా లక్నో టీమ్ లో ఏం జరుగుతోందని కామెంట్స్ చేస్తున్నారు.రిషబ్ పంత్ పై విమర్శలు చేసేవారున్నారు. అలాగే, లక్నో టీమ్ పై కూడా విమర్శలు చేస్తున్నవారు ఉన్నారు. మొత్తంగా జహీర్, పంత్ లు మ్యాచ్ వ్యూహం గురించే వాగ్వాదం చేసుకున్నారని సమాచారం. పంత్ ను త్వరగా బ్యాటింగ్ కు పంపకుండా నిర్ణయం తీసుకోడం కూడా అతనికి కోసం తెప్పించి ఉంటుందని క్రికెట్ సర్కిల్ లో టాక్ నడుస్తోంది.ఈ మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ ఓపెనర్లు అద్భుతమైన ఆరంభం అందించారు. ఐడెన్ మార్క్రమ్ 52, మిచెల్ మార్ష్ 45 పరుగులు ఇన్నింగ్స్ లను ఆడారు. కానీ, ఆ తర్వాత వచ్చిన ప్లేయర్లు ఎవరూ పెద్దగా పరుగులు చేయలేదు. చివరలో ఆయూష్ బదోని 36 పరుగులు చేశారు.దీంతో రిషబ్ పంత్ కెప్టెన్సీలోని లక్నో సూపర్ జెయింట్స్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేసింది. స్వల్ప టార్గెట్ ను ఢిల్లీ క్యాపిటల్స్ ఈజీగానే అందుకుంది. ఢిల్లీ 17.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. అభిషేక్ పోరెల్ 51 పరుగులు, కేఎల్ రాహుల్ 57 పరుగులు, అక్షర్ పటేల్ 34 పరుగులతో ఢిల్లీకి విజయాన్ని అందించారు.

# కేఎల్ రాహుల్ సరికొత్త చరిత్ర ఐపీఎల్ ఆల్ టైమ్ రికార్డు బద్దలు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్‌లో భాగంగా 40వ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ సూపర్ విక్టరీ అందుకుంది. లక్నోలోని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు 8 వికెట్ల తేడాతో గెలిచింది. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ఢిల్లీ ఆధిపత్యం చూపింది. 160 పరుగుల లక్ష్యాన్ని కేవలం 17.5 ఓవర్లలోనే ఛేదించి, లక్నోను షాక్‌కు గురిచేసింది. ఈ మ్యాచ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కేఎల్ రాహుల్, తనను అవమానించిన మాజీ జట్టుపై అద్భుత ప్రదర్శనతో ప్రతీకారం తీర్చుకున్నాడు.తనను తక్కువగా చూసిన ఫ్రాంఛైజీకి, అదే గ్రౌండ్‌లో బ్యాట్‌తో సమాధానం చెప్పాడు. ఈ క్రమంలోనే కేఎల్ రాహుల్ ఐపీఎల్ లో మరో అద్భుతమైన రికార్డును సాధించాడు. లక్నో తో జరిగిన మ్యాచ్ లో కేఎల్ రాహుల్ తన 57 పరుగులు ఇన్నింగ్స్ తో ఐపీఎల్ లో 5000 పరుగుల మార్కును చేరుకున్నాడు. అత్యంత వేగంగా ఈ మైలురాయిని చేరుకున్న బ్యాట్స్‌మన్‌గా చరిత్ర సృష్టించాడు. కేఎల్ రాహుల్ కేవలం 130 ఇన్నింగ్స్‌లలో ఈ మైలురాయిని చేరుకున్నాడు, ఆస్ట్రేలియన్ స్టార్ డేవిడ్ వార్నర్ రికార్డును బద్దలు కొట్టాడు. వార్నర్ 135 ఇన్నింగ్స్‌లలో 5000 పరుగుల మార్కును చేరుకున్నాడు. కేఎల్ రాహుల్ ఐపీఎల్ 2025 సీజన్‌లో తన మూడవ అర్ధ సెంచరీని సాధించాడు. కేఎల్ రాహుల్ ఐపీఎల్ కెరీర్ గమనిస్తే 139 మ్యాచ్ లలో 130 ఇన్నింగ్స్ లను ఆడి 5006 పరుగులు చేశాడు. 46.35 సగటు, 135.71 స్ట్రైక్ రేటుతో అతని బ్యాటింగ్ కొనసాగింది. ఇందులో 4 సెంచరీలు, 40 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 425 ఫోర్లు, 203 సిక్సర్లు బాదాడు.ఐపీఎల్ లో కేఎల్ రాహుల్ అత్యధిక వ్యక్తిగత స్కోరు 132 పరుగులు. ఐపీఎల్ లో కేఎల్ రాహుల్ 2013లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్ తరఫున అరంగేట్రం చేశాడు. 2014లో సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్ లో చేరాడు. మళ్లీ 2016లో ఆర్సీబీలోకి వచ్చాడు. గాయం కారణంగా 2017 సీజన్ ను మిస్సయ్యాడు. 2018లో పంజాబ్ టీమ్ లోకి వెళ్లాడు. 2022లో లక్నో టీమ్ కెప్టెన్ గా వరుసగా రెండు సీజన్లలో జట్టును ప్లేఆఫ్స్ కు

# టాస్ గెలిచిన ముంబై మొదటి బ్యాటింగ్ ఎవరిదంటే



ఆరంభంలో పరాజయాలతో ఇబ్బంది పడిన ముంబై ఇండియన్స్ తరువాత పుంజుకుని విజయాల బాట పట్టింది. గత మూడు మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించింది. హార్దిక్ పాండ్యా సారథ్యంలోని ముంబై ఇండియన్స్ ఇప్పటివరకు 8 మ్యాచ్‌లు ఆడిన నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది.వరుస పరాజయాలతో సతమతమవుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఈ రోజు మరో కీలక మ్యాచ్‌కు రెడీ అయింది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో ముంబై ఇండియన్స్ టీమ్‌తో తలపడుతోందిప్యాట్ కమిన్స్ సారథ్యంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ మ్యాచ్‌లో కచ్చితంగా గెలిచి తీరాలి. లేకపోతే ఈ సీజన్ ప్లే ఆఫ్స్ అవకాశాలు దాదాపు కనుమరుగైనట్టే (%ఖూూ% 2025). మరోవైపు హ్యాట్రిక్ విజయాలతో జోరుమీదున్న ముంబై ఇండియన్స్ ఈ మ్యాచ్‌లో కూడా గెలిచి పాయింట్ల పట్టికలో పైకి వెళ్లాలని ఉవిళ్లూరుతోంది.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ బ్యాటింగ్‌కు సిద్ధమవుతోంది. ఈ సీజన్‌ను భారీ విజయంతో ఆరంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆ తర్వాత వరుస పరాజయాలతో డీలా పడింది. ఇప్పటివరకు ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో కేవలం రెండే విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉంది. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే కచ్చితంగా మిగిలిన మ్యాచ్‌లన్నింటిలోనూ విజయాలు సాధించాల్సిందే. దీంతో ఈ మ్యాచ్‌లో అమీ తుమీ తేల్చుకునేందుకు హైదరాబాద్ టీమ్ సిద్ధమవుతోంది.

# సంజీవ్ గోయెంకాను లైట్ తీసుకున్న రాహుల్



కేఎల్ రాహుల్ గతేడాది ఐపీఎల్‌లో చేదు అనుభవాలను ఎదుర్కొన్న కేఎల్ రాహల్ తాజా ఐపీఎల్‌లో మాత్రం సత్తా చాటుతుతన్నాడు. గతేడాది లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ సారథి అయిన రాహుల్ ఈ ఏడాది వేలంలో ఢిల్లీ జట్టుకు మారి తడఖా చూపిస్తున్నాడు. ఆ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. అలాగే తనను గతంలో అవమానించిన జట్లపై చెలరేగి ఆడుతూ పగ తీర్చుకుంటున్నాడు. నిజానికి ఈ సీజన్‌లో బెంగళూరు తరఫున ఆడాలని రాహుల్ ఎంతో ఆశపడ్డాడు. బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ టీమ్ తనను వేలంలో దక్కించుకుంటుందని అనుకున్నాడు.గతేడాది జరిగిన మెగా వేలంలో కేఎల్ రాహుల్‌ను తీసుకునేందుకు బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ టీమ్ ఆసక్తి చూపలేదు. దీంతో ఢిల్లీ టీమ్ అతడిని దక్కించుకుంది. ఇటీవల బెంగళూరులో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీని ఓడించిన అనంతరం మైదానంలో కేఎల్ రాహుల్ కాంతారా స్టైల్లో సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. అది బెంగళూరు టీమ్ మేనేజ్‌మెంట్‌పై రాహుల్ రివేంజ్ అని నెటిజన్లు మాట్లాడుకున్నారు. తాజాగా లఖ్‌నవూ టీమ్‌తో ఢిల్లీ తలపడింది ఈ మ్యాచ్‌లో కూడా రాహుల్ కీలక ఇన్నింగ్స్ ఆడి తన జట్టును గెలిపించాడు.మ్యాచ్ అనంతరం రాహుల్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చి అతడితో మాట్లాడేందుకు ఎల్‌ఎస్‌జీ ఓనర్ సంజీవ్ గోయెంకా ప్రయత్నించారు. అయితే అతడిని రాహుల్ పట్టించుకోలేదు. కేవలం షేక్ హ్యాండ్ మాత్రమే ఇచ్చి ముందుకు వెళ్లిపోయాడు. పక్కనే ఉన్న సంజీవ్ గోయెంకా కొడుకు శశ్వాంత్ కూడా రాహుల్‌ను ఆపి ప్రశంసించేందుకు ప్రయత్నించాడు. అయితే రాహుల్ అక్కడ ఆగకుండా హడావిడిగా అక్కణ్నుంచి వెళ్లిపోయాడు. గతేడాది ఓ మ్యాచ్‌లో లఖ్‌నవూ పరాజయం పాలవడంతో మైదానంలోనే కేఎల్ రాహుల్‌కు సంజీవ్ గోయెంకా క్లాస్ పీకిన సంగతి తెలిసిందే.


# పహల్గాం అటాక్.. గ్రౌండ్‌లో హార్దిక్ సీరియస్



దేశం మొత్తాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది పహల్గాం టెర్రర్ అటాక్. కశ్మీరు లోయలో మరోసారి పేట్రేగిపోయిన ఉగ్రవాదులు 28 మంది అమాయక పర్యాటకులను బలిగొన్నారు. ఈ దారుణ ఘటనపై సెలెబ్రిటీల నుంచి సామాన్యుల వరకు అంతా గొంతు విప్పుతున్నారు. తాజాగా ఈ ఘటనపై స్టార్ ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా రియాక్ట్ అయ్యాడు. టెర్రర్ అటాక్‌ను అతడు తీవ్రంగా ఖండించాడు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తాము అండగా ఉంటామని ధీమా ఇచ్చాడు పాండ్యా. అతడు ఇంకా ఏమన్నాడంటే..ఇదో పిరికిదాడి..ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్–ముంబై ఇండియన్స్ మ్యాచ్ షురూ అయింది. అయితే టాస్ టైమ్‌లో పహల్గాం ఘటనపై ఎంఐ కెప్టెన్ పాండ్యా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత ప్రజలపై జరిగిన ఈ పిరికిదాడిని తాము ఖండిస్తున్నామని పాండ్యా అన్నాడు. బాధిత కుటుంబాలకు బలం, ధైర్యం చేకూరాలని కోరాడు. ఒక టీమ్‌గా ఆ ఫ్యామిలీస్‌కు తాము సపోర్ట్‌గా ఉంటామని పాండ్యా భరోసా ఇచ్చాడు. ఈ ఘటన గురించి వినగానే తన హృదయం ముక్కలైందన్నాడు సన్‌రైజర్స్ సారథి కమిన్స్. ఆస్ట్రేలియా పౌరులుగా భారత ప్రజలకు తాము అండగా ఉంటామన్నాడు. భారత్ తమకు ఎప్పుడూ మిత్రదేశమని చెప్పుకొచ్చాడు.


కాగా, టాస్ తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లతో పాటు అంపైర్లు ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం మ్యాచ్ స్టార్ట్ అయింది. ఇక, ఈ మ్యాచ్‌లో టాస్ నెగ్గిన హార్దిక్ తొలుత బౌలింగ్ చేయాలని డిసైడ్ అయ్యాడు.

# సగం సీజన్‌కే 111 క్యాచులు మిస్..



క్రికెట్‌లోనే కాదు.. ఇతర వరల్డ్ స్పోర్ట్స్‌లోనూ అతిపెద్ద లీగ్స్‌లో ఒకటిగా పేరుగాంచినది ఐపీఎల్. బీసీసీఐకి బంగారు గుడ్లు పెట్టే ఈ క్యాష్ రిచ్ లీగ్ వల్ల ఆటగాళ్లు కూడా కోట్లకు కోట్లు వెనకేసుకుంటున్నారు. అటు యంగ్ ప్లేయర్స్ బెస్ట్ పెర్ఫార్మెన్స్‌లతో జాతీయ జట్టులోకి వచ్చేస్తున్నారు. ఇలా ఎంతో కీలకంగా మారిన ఐపీఎల్‌లో లోకల్ ప్లేయర్స్‌తో పాటు టీమిండియా స్టార్లు, ఇతర దేశాల బిగ్ ప్లేయర్స్ కూడా ఆడుతుండటంతో వరల్డ్ వైడ్‌గా ఫుల్ పాపులర్ అయిపోయింది. అయితే ఇంత పేరున్న లీగ్ ఇప్పుడు పరువు తీసుకుంటోంది. ఐపీఎల్ ప్రతిష్ట రోజురోజుకీ మసకబారుతోంది. దీనికి రీజన్ చెత్త ఫీల్డింగే.ఇంత దారుణమా..ఐపీఎల్–2025 చెత్త ఫీల్డింగ్‌కు అడ్డాగా మారింది.

# విజ్డెన్ లీడింగ్ క్రికెటర్స్ ఇన్ వరల్డ్ గా జస్ప్రీత్ బుమ్రా



ప్రపంచంలోని గొప్ప బౌలర్లలో ఒకరిగా మూడు ఫార్మాట్లలో సత్తా చాటుతున్న భారత స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా, టీమిండియా హహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధానలకు విజ్డెన్ లీడింగ్ క్రికెటర్ అవార్డులు లభించాయి. 2025 విస్‌డెన్ లీడింగ్ క్రికెటర్స్ అల్మనాక్ ప్రపంచంలోని ప్రముఖ ప్లేయర్లుగా వీరిని ప్రకటించింది.2024లో జస్ప్రీత్ బుమ్రా అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నాడు. టెస్టు క్రికెట్‌లో సగటు 20 కన్నా తక్కువగా 200 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా గుర్తింపు పొందాడు. మొత్తం 71 టెస్టు వికెట్లు తో పాటు మొత్తంగా 86 వికెట్లు తీసుకున్నాడు. జూన్‌లో కరేబియన్ దీవుల్లో జరిగిన టీ20 వరల్డ్ కప్‌ను భారత్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. విజ్డెన్ సంపాదకుడు లారెన్స్ బూత్ బుమ్రాను "ఈ ఏడాది నిజమైన స్టార్" అని అభివర్ణించారు. ఆస్ట్రేలియాలో బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో బుమ్రా 32 వికెట్లు తీసుకున్నాడు.భరత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన 2024లో 1659 పరుగులు చేసి ప్రపంచంలో ఒక ఏడాది అత్యధిక పరుగులు చేసిన రికార్డును సాధించింది. ఇందులో 4 వన్డే సెంచరీలు కూడా ఉన్నాయి. జూన్‌లో దక్షిణాఫ్రికా పై టెస్టులో 149 పరుగులతో భారత కు విజయాలు అందించింది. వెస్టిండీస్ స్టార్ ఆటగాడు నికొలాస్ పూరన్ ప్రపంచపు అత్యుత్తమ టీ20 క్రికెటర్‌గా ఎంపికయ్యాడు. 21 టీ20ల్లో అతను 464 పరుగులు సాధించాడు. భారత్ నుంచి బుమ్రా, మంధానలతో పాటు గతంలో ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని భారత విరాట్ కోహ్లీలు అందుకున్నారు.

# సమంత పెళ్లికి లైన్ క్లియర్ ఆ నెలలోనే ముహూర్తం

స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కెరీర్ తొలి రోజుల్లో మోడలింగ్ చేసిన ఈ బ్యూటీ 2010లో విడుదలైన ఏ మాయ చేశావే చిత్రంతో తెలుగు చిత్రసీమలోకి అడుగుపెట్టింది. తొలి చిత్రంతోనే అందర్నీ మాయ చేసింది. అలా నటించిన తొలి చిత్రంతోనే సూపర్ హిట్ కొట్టింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత ఎన్టీఆర్ బృందావనం, మహేశ్ బాబు దూకుడు చిత్రాలతో స్టార్ హీరోయిన్ హోదా దక్కించుకుంది. ఆ తర్వాత ఈగ, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, అత్తారింటికి దారేది చిత్రాలతో అగ్రశ్రేణి హీరోయిన్ జాబితాలోకి వెళ్లిపోయింది.అయితే 2010లో రిలీజైన ఏమాయ చేశావే చిత్రంలో యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్యతో పరిచయం ఏర్పడి ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. దీంతో వీరి వివాహం 2017 అక్టోబర్ 6, 7 తేదీల్లో గోవాలో జరిగింది. హిందు, క్రిస్టియన్ సంప్రదాయాల ప్రకారం వీరి పెళ్లి జరిగింది. అయితే వ్యక్తిగత కారణాల వల్ల వీళ్లిద్దరూ అక్టోబరు 2, 2021లో విడిపోయారు. ఈ విషయాన్ని నాగ చైతన్య ట్విట్టర్ ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఇక సమంత సైతం నాగచైతన్యతో



విడిపోతున్నట్లు తన అధికారిక ఇన్ స్టా ఖాతాలో పోస్ట్ చేసింది.సామ్ తో విడాకుల అనంతరం అక్కినేని నాగ చైతన్య ఇటీవల హీరోయిన్ శోభిత ధూళిపాళ్లతో రెండవ పెళ్లి చేసుకున్నాడు. అయితే సమంత కూడా రెండో పెళ్లి చేసుకొని సంతోషంగా ఉంటే చూడాలని సోషల్ మీడియాలో సామ్ ఫ్యాన్స్ రోజూ వందల పోస్టులు పెడుతున్నారు. ఈ క్రమంలో 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' వెబ్ సిరీస్ కు దర్శకత్వం వహించిన రాజ్ నిడుమోరుతో సమంత డేటింగ్ చేస్తున్న విషయం ఖరారు అవడంతో ఆమె ఫ్యాన్స్ ఖుషీ అయ్యారు.ఇటీవలే ఆమె తిరుమలకు రాజ్ నిడుమోరుతో కలిసి వచ్చిన నేపథ్యంలో ఇక ఆమె పెళ్లికి సంబంధించిన వార్తలు ఊపందుకున్నాయి. తాజాగా మరో సంచలన వార్త బయటకు వస్తోంది. ఆమె మరో రెండు నెలల్లో రాజ్ నిడుమోరుతో ఆమె పెళ్లి జరగనున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరి మ్యారేజ్ ఈపాటికే జరగాల్సి ఉండగా.. నాగచైతన్యతో విడాకుల అంశం కోర్టులో ఉండటంతో ఆగినట్లు తెలుస్తోంది. మరో రెండు నెలల్లో ఆ వ్యవహారం కొలిక్కి వస్తుందని ఆ తర్వాత ఘనంగా వీరి మ్యారేజ్ జరగనుందని సమాచారం.సమంత నాగచైత్య విడాకుల వ్యవహారం తుది తీర్పు వచ్చే వరకు వీళ్లిద్దరు చట్టప్రకారం పెళ్లి చేసుకోలేరట. దీంతో మరో రెండు నెలలు ఎదురు చూడాల్సిందేనని సమాచారం. మరోవైపు సమంత అనారోగ్యంగా ఉన్న సమయంలో రాజ్ నిడుమోరు ఆమెపై చూపించిన శ్రద్ధ, ప్రేమపై సమంత మనసు కరిగిపోయిందట. దీంతో ఆమెనే ముందుగా రాజ్ కు ప్రపోజ్ చేసినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఏదేమైనా మా సమంతకు ఓ తోడు దొరికిందని ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక సమంత నిర్మాతగా వ్యవహరించిన 'శుభమ్' కాబోతోంది.

# ఆ ఇద్దరిని పక్కన పెట్టిన శివకార్తికేయన్ మరో క్రేజీ డైరెక్టర్ తో మూవీ




శివకార్తికేయన్ తదుపరి సినిమా దర్శకుడు : తమిళ చిత్ర పరిశ్రమలో ప్రముఖ నటుడు శివకార్తికేయన్. ప్రస్తుతం ఆయన నటించిన 'పరాశక్తి', 'మద్రాసి' అనే రెండు సినిమాలు నిర్మాణంలో ఉన్నాయి. 'పరాశక్తి' చిత్రానికి సుధా కొంగర దర్శకత్వం వహిసు_ండగా, 'మద్రాసి' చిత్రానికి ఎ.ఆర్.మురుగదాన్ దర్శకత్వం వహిస్తున్నారు. 'పరాశక్తి' చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతికి, 'మద్రాసి' చిత్రం ఈ ఏడాది సెప్టెంబర్ 5న విడుదల కానుంది.శివకార్తికేయన్ చేతిలో ఉన్న సినిమాలు'మద్రాసి' చిత్రంలో శివకార్తికేయన్ సరసన రుక్మిణి వసంత నటిస్తుండగా, విద్యుత్ జమాల్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. 'పరాశక్తి'లో శ్రీలీల కథానాయిక. ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్ పతాకంపై ఆకాష్ పాస్కరన్ నిర్మిస్తున్నారు.ఎస్కే తదుపరి సినిమా దర్శకుడు ఎవరు? ఈ రెండు సినిమాల తర్వాత శివకార్తికేయన్ ఎవరితో కలిసి పని చేయబోతున్నారనేది ఇప్పటివరకు ఒక రహస్యంగానే ఉంది.కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో నటించనున్న శివకార్తికేయన్. రజనీకాంత్‌తో 'పేట', విక్రమ్‌తో 'మహాన్' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన కార్తీక్ సుబ్బరాజ్

# పహల్గాం దాడి ఎఫెక్ట్ ప్రభాస్ 'ఫౌజి' నుంచి ఆమెని తొలగించాలి, హీరోయిన్ ఇమాన్విపై ట్రోలింగ్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఫౌజి. హను రాఘవపూడి దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. బ్రిటిష్ టైం పీరియడ్ నేపథ్యంలో ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రాన్ని హను రాఘవపూడి తెరకెక్కిస్తున్నారు. తన చిత్రాల్లో హను రాఘవపూడి కొత్త హీరోయిన్లని పరిచయం చేయడానికి ఇష్టపడుతుంటారు. కృష్ణగాడి వీర ప్రేమ గాధ చిత్రంతో మెహ్రీన్ ని, అందాల రాక్షసి చిత్రంతో లావణ్య త్రిపాఠిని, సీతారామం చిత్రంతో మృణాల్ ఠాకూర్ ని పరిచయం చేసింది ఈ దర్శకుడే. ప్రభాస్ ఫౌజి చిత్రం కోసం ఇమాన్వి అనే సోషల్ మీడియా సెలెబ్రిటీని హను రాఘవపూడి హీరోయిన్ గా తీసుకువచ్చారు. ఫౌజిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇమాన్వి సోషల్ మీడియాలో డ్యాన్సర్ గా సూపర్ క్రేజ్ సొంతం చేసుకుంది. అలాంటి అమ్మాయి ప్రభాస్ కి హీరోయిన్ గా నటిస్తుంది అంటే అందరిలో ఆసక్తి ఉండడం సహజం. అయితే కశ్మీర్ లో పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఇమాన్విపై ట్రోలింగ్ జరుగుతుండడం ఆశ్చర్యంగా ఉంది. ఊహించని విధంగా ఆమెకి వ్యతిరేకంగా నెటిజన్లు



పోస్ట్ లు పెడుతున్నారు. ప్రభాస్ సినిమా నుంచి వెంటనే ఇమాన్విని తొలగించాలి అని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. అసలేం జరిగిందంటే.. పహల్గాంలో ఉగ్రవాదులు మారణ హోమం సృష్టించారు. దీనితో నెటిజన్లు పాకిస్తాన్ పై భగ్గుమంటున్నారు. ఇమాన్వి పాకిస్తాన్ కి చెందిన అమ్మాయి అని నెటిజన్లు కొందరు పేర్కొంటున్నారు.

అయితే ఇమాన్వి గురించి సరైన సమాచారం ఎక్కడా దొరకడం లేదు. ఆమె తండ్రి పాకిస్తాన్ లో మాజీ మిలిటరీ అధికారి అని నెటిజన్లు వాదిస్తున్నారు. పాకిస్తాన్ మూలాలు ఉన్న నటీనటుల్ని చిత్ర పరిశ్రమ నుంచి బహిష్కరించాలి అని పెద్ద ఎత్తున డిమాండ్ వినిపిస్తోంది. ఈ క్రమంలో ఇమాన్విని కూడా ప్రభాస్ మూవీ నుంచి వెంటనే తొలగించాలి అని పోస్ట్ లు పెడుతున్నారు. అయితే మరికొన్ని చోట్ల ఆమె బ్యాగ్రౌండ్ గురించి వేరుగా ఇన్ఫర్మేషన్ ఉంది. ఇమాన్వి ఇండియాకి చెందిన అమ్మాయే అని.. ఆమె ఢిల్లీలో పుట్టింది అని కొన్ని చోట్ల సమాచారం ఉంది. వాళ్ళ ఫ్యామిలీ కాలిఫోర్నియాలో స్థిరపడ్డారు అట. మొత్తంగా ఇమాన్వి బ్యాగ్రౌండ్ గురించి కన్ఫ్యూజన్ నెలకొంది. నెటిజన్లు ఏమో ఆమె పాకిస్తాన్ కి చెందిన అమ్మాయి అంటూ విరుచుకుపడుతున్నారు.

# టాలీవుడ్ సంచలన డైరెక్టర్‌తో అజిత్ 65వ సినిమా కోలీవుడ్ ని షేక్ చేస్తున్న వార్త వైరల్



కొత్త దర్శకులందరికీ అజిత్, విజయ్, కమల్, రజనీ లాంటి స్టార్ హీరోలతో సినిమా తీయాలనేది పెద్ద కల. విజయ్ రాజకీయాల్లోకి వెళ్ళిపోతున్నారు కాబట్టి సినిమాల్లో నటించరని ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది.స్టార్ దర్శకుల ఫస్ట్ ఛాయిస్ అజిత్: రజనీ, కమల్ ఇద్దరూ వయసుకు తగ్గ కథలు ఎంచుకుంటున్నారు. యాక్షన్ సినిమాలకు అజిత్ పర్ఫెక్ట్. తమ సినిమాలతో 500, 1000 కోట్లు వసూలు చేసిన దర్శకులు కూడా అజిత్ తో సినిమా తీయడానికి ఆసక్తి చూపిస్తున్నారు.అజిత్ తర్వాతి సినిమా ఎవరితో? 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమా విజయవంతంగా ఆడుతున్న తరుణంలో, అజిత్ తర్వాతి సినిమా ఎవరి దర్శకత్వంలో ఉంటుందనేది అందరికీ ఆసక్తికరంగా మారింది.అజిత్ 65వ సినిమా గురించి ఒక వార్త వైరల్ అవుతోంది.'పుష్ప' దర్శకుడు సుకుమార్: తాజాగా 'పుష్ప' దర్శకుడు సుకుమార్ అజిత్ 65వ సినిమాకి దర్శకత్వం వహించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.అజిత్ ప్రస్తుతం కారు రేసింగ్‌లో ఉన్నారు. ఆ పోటీలు అయినపోయిన తర్వాత నెక్ట్స్ సినిమాకి సంబంధించిన వార్తలు రానున్నాయి. ఫస్ట్ అజిత్ 64 మూవీ కూడా ఫైనల్ చేయాల్సి ఉంది.

# అర్జున్ సన్నాఫ్ వైజయంతిమూవీ 5 రోజుల కలెక్షన్లు.. విజయశాంతి, కళ్యాణ్ రామ్‌కిది అసలు పరీక్ష

కళ్యాణ్ రామ్, విజయశాంతి కలిసి నటించిన మూవీ అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ప్రదీప్ చిలుకూరు దర్శకత్వం వహించిన ఈ మూవీ గత శుక్రవారం విడుదలైన విజయం తెలిసిందే. కళ్యాణ్ రామ్, విజయశాంతిల మధ్య తల్లి కొడుకు ఎమోషన్స్ నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందించారు.యాక్షన్ ప్రధానంగా సాగే మూవీ ఇది. శుక్రవారం విడుదలైన ఈ మూవీ మిశ్రమ స్పందన రాబట్టుకుంది. సినిమా కలెక్షన్ల పరంగానూ స్పందన అలానే ఉంది. మొదటి వీకెండ్‌లో బాగానే ఉంది.కానీ సోమవారం నుంచి కాస్త స్ట్రగుల్ స్టార్ట్ అయ్యాయి. ఆడియెన్స్ థియేటర్ కి రావడానికి ఆసక్తి చూపించలేకపోవడం కూడా ఈ మూవీకి కొంత మైనస్‌గా మారింది. దీంతో ఆ బాక్సాఫీసు స్ట్రగుల్ మరింత పెరుగుతుంది.ఈ నేపథ్యంలో అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీ ఇప్పుడు ఐదు రోజుల్లో ఎంత కలెక్ట్ చేసిందనే లెక్కలు వినిపిస్తున్నాయి. మొన్నటి వరకు 12కోట్లు వసూలు చేసినట్టు టీమ్ ప్రకటించింది. మంగళవారం ఇంకాస్త డల్ అయినట్టు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు సుమారు 13 కోట్ల వరకు వసూలు చేసిందని సమాచారం.ఈ లెక్కన ఈ మూవీ ఇప్పటి వరకు దాదాపు రూ.



6.5కోట్ల షేర్ మాత్రమే సాధించింది. అయితే ఈ మూవీ థియేట్రికల్ బిజినెస్ 19 కోట్లు అని సమాచారం. అంటే ఈ సినిమా బ్రేక్ ఈవెన్ కావాలంటే ఇంకా 12కోట్ల వరకు షేర్ రావాలి. దాదాపు 24కోట్ల గ్రాస్ సాధించాలి. ఇప్పుడున్న స్పందన చూస్తుంటే అది సాధ్యమేనా అనే డౌట్ వస్తుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.విజయశాంతి చాలా సెలక్టీవ్‌గా మూవీస్ చేస్తుంది. రీఎంట్రీ తర్వాత ఆమె నటించిన రెండో చిత్రమిది. గతంలో మూవీలో నటించింది. అది పెద్ద హిట్ అయ్యింది.ఆ తర్వాత చాలా మంది మేకర్స్ ఆమెని అప్రోచ్ అయినా చేయలేదు. కేవలం కళ్యాణ్ రామ్ కోసం మాత్రమే చేసింది. అది కూడా ఇందులో తన పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండటం, తన గత చిత్రాన్ని తలపించేలా ఉండటంతోనే ఆమె చేసింది.సినిమా చేయడం మాత్రమే కాదు, ప్రమోషన్స్ లోనూ పాల్గొంది. తన భుజాలపై బాధ్యత వేసుకుని యాక్టివ్‌గా ప్రమోషన్స్ చేసింది. ఆమె కష్టం సినిమా జనాల్లోకి వెళ్లేందుకు, బాగా ప్రమోట్ అయ్యేందుకు హెల్ప్ అయ్యింది. కానీ ఆడియెన్స్ ని థియేటర్ కి తీసుకురావడంలో విఫలమవుతుంది.

ఇక ఇందులో కళ్యాణ్ రామ్‌కి జోడీగా సాయీ మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించింది. శ్రీకాంత్ ముఖ్య పాత్రలో అలరించారు. ఈ మూవీని అశోకా క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మించాయి. కళ్యాణ్ రామ్, అశోక్ వర్ధన్ ముప్ప, సునీల్ బలుసు నిర్మాతలు.

# ప్రభాస్ తో ఇలియానా, ఛార్మి, ఆర్తి అగర్వాల్ నటించిన ఫ్లాప్ మూవీస్ గురించి తెలుసా




2003లో విడుదలైన ఈ సినిమా 3 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమై 2 కోట్లు వసూలు చేసింది. ప్రభాస్ కి ఇది రెండవ చిత్రం.

2004లో విడుదలైన 'అడవి రాముడు' 10 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమై 5 కోట్లు వసూలు చేసింది. ఈ చిత్రంలో ఆర్తి అగర్వాల్ హీరోయిన్ గా నటించింది. 2007లో విడుదలైన 'మున్నా' 12 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమై 10 కోట్లు మాత్రమే వసూలు చేసింది. ఈ మూవీలో ఇలియానా హీరోయిన్ గా నటించింది. 2009లో విడుదలైన 'ఏక్ నిరంజన్' కూడా ఫ్లాప్ సినిమా. ఈ చిత్రంలో కంగనా రనౌత్ హీరోయిన్ గా నటించింది. కంగనాకి తెలుగులో ఇది డెబ్యూ మూవీ. 2010లో విడుదలైన 'చక్రం' 12 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమై 10 కోట్లు వసూలు చేసింది.ఈ మూవీలో ఛార్మి, ఆసిన్ ప్రభాస్ తో కలిసి నటించారు. 2012లో విడుదలైన 'రెబెల్' 50 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమై 47 కోట్లు వసూలు చేసింది. ప్రభాస్ తో ఈ మూవీలో తమన్నా నటించింది. 2022లో విడుదలైన 'రాధే శ్యామ్' 300 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమై 214 కోట్లు మాత్రమే వసూలు చేసింది. ఈ మూవీలో పూజ హెగ్డే నటించారు. 2023లో విడుదలైన 'ఆదిపురుష్' 650 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమై 350 చేసింది.

# స్టార్ నిర్మాతలతో పవన్ కల్యాణ్ అత్యవసర భేటీ..



ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం మూడు సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. మరోవైపు నియోజకవర్గం అభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి పనుల్లో పాలుపంచుకుంటూ ప్రభుత్వ నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తాను పూర్తి చేయాల్సిన సినిమాలు ఆలస్యం అవుతూ వస్తున్నాయి. దీంతో ఆయా చిత్రాల నిర్మాతలు పవన్ కల్యాణ్ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. పవన్ స్టార్ ఇమేజ్ ను నమ్ముకుని ఇప్పటికే షూటింగ్ కోసం భారీగా ఖర్చు పెట్టారు నిర్మాతలు. కానీ ఇలా అర్థాంతరంగా ఆయన సినిమాలు ఆగిపోవడంతో నిర్మాతలు తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు సమాచారం.ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు, ఉస్తాద్ భగత్ సింగ్, ఓజీ చిత్రాలు చేస్తున్నారు. ప్రస్తుతం మూడు సినిమాల షూటింగ్స్ కూడా పవన్ రాకకోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నాయి. కానీ పవన్ కు మాత్రం రాష్ట్ర విధుల్లో తీరిక లేకుండా ఉండటం వల్ల షూటింగ్స్ కు హాజరు కాలేని పరిస్థితి ఈ నేపథ్యంలోనే ఆయా నిర్మాతలతో పవన్ కల్యాణ్ అత్యవసర భేటీ నిర్వహించినట్లు సమాచారం అందుతోంది. ఈ మీటింగ్ లో హరిహర వీరమల్లు, ఉస్తాద్ భగత్ సింగ్, ఓజీ చిత్రాల నిర్మాతలు పాల్గొన్నట్లు ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.అయితే ముందుగా 'హరి హర వీరమల్లు' చిత్రాన్ని మే 10 లోపు పూర్తి చేయాలని మీటింగ్ లో పవన్ కల్యాణ్ చెప్పాడట. ఈ సినిమాకు కేవలం నాలుగు రోజుల డేట్స్ ఇస్తే చాలని నిర్మాత ఏఎం రత్నం కోరడంతో పవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత రానున్న మే నెలలోనే ఓజీ చిత్రాన్ని పూర్తి చేయడానికి పవన్ కల్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. అందుకు తగిన ఏర్పాట్లు చేయమని నిర్మాత %ణఎఎ% దానయ్యతో అన్నాడని టాక్. ఇక ఓజీ చిత్రాన్ని సెప్టెంబర్ 5న విడుదల చేయాలనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు సమాచారం. దీనిలో భాగంగా ముందుగా మొదటి లిరికల్ వీడియో సాంగ్ 'ఫైర్ స్ట్రోమ్'ను జూన్ లో విడుదల విషయం తెలిసిందే.

# పహల్గాం ఉగ్రదాడిపై సల్మాన్ ఖాన్ సంచలన ట్వీట్



జమ్మూకశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పెహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన మారణహోమంలో 28 మంది టూరిస్టులు మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటనను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇదో పిరికిపంద చర్యగా అభివర్ణించాయి. అటు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. త్వరలోనే ప్రపంచం ఆశ్చర్యపోయే విధంగా ఉగ్రమూకలకు బదులు చెప్తామని అన్నారు.అటు సినిమా ఇండస్ట్రీ నుంచి అనేకమంది సెలబ్రిటీలు.. బాలీవుడ్, టాలీవుడ్ అని తేడా లేకుండా ఉగ్రమూకల చర్యను తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబాలను ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. అయితే తాజాగా ఈ ఘటనపై బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ సంచలన ట్వీట్ చేశారు. ఇప్పటికే ఆయనకు అనేక వర్గాల నుంచి డెత్ త్రెట్స్ వస్తున్నాయి. చంపేస్తాం అంటూ బెదిరింపు కాల్స్ హల్ చల్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఆయన చేసిన ట్వీట్ సర్వత్రా ఆసక్తిని రేపుతోంది.బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ఈ ఘటనపై తన అధికారిక ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఉగ్రవాదుల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. భూతల స్వర్గమైన కశ్మీర్ నరకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని అన్నారు. బాధిత కుటుంబాల కోసం తన హృదయం పశ్చాత్తాపపడుతోందని తెలిపారు. ఒక్క అమాయకుడిని చంపినా అది మొత్తం విశ్వాన్నే చంపిన దానితో సమానమని ఎమోషనల్ అయ్యారు. ఈ మేరకు పహల్గాం ఉగ్రదాడిని తాను ఖండిస్తున్నానని సల్మాన్ ఖాన్ పేర్కొన్నారు. ఆయన ట్వీట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com